ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com   WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం   fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

13-3-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 42 పేజీలు: 10+4 వెల: 6.50

బాండ్ల వివరాల జాబితా సుప్రీంకు ఇచ్చిన ఎస్‌బిఐ 2లో

హర్యానా సిఎం ఖట్టర్ రాజీనామా
కొత్త సిఎంగా నాయిబ్ సింగ్ సైనీ 5లో

## 43 మందితో కాంగ్రెస్ రెండో జాబితా

### బరిలో ముగ్గురు మాజీ సిఎంల కుమారులు



**న్యూఢిల్లీ, మార్చి 12:** లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల రెండోజాబితాను కాంగ్రెస్ హైకమాండ్ విడుదలచేసింది. నాలుగురాష్ట్రాలకు సంబంధించి 43 మంది అభ్యర్థు లజాబితాను విడుదలచేసింది. అస్సాం, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్; ఉత్తరాఖండ్, డామన్‌దీప్ పరిధిలోని అభర్థుల జాబితాను మంగళవారం వెల్లడించింది. వీరిలోముగ్గురు మాజీ సీఎంల కుమారులున్నారు. వారిలోప్రముఖ భావితరం నాయకులు గౌరవ్ గగోయ్, వైభవ్ గెహ్లోత్, నకుల్‌నాథ్‌లున్నారు. వైభవ్ గెహ్లోత్ రాజస్థాన్‌లోని జాలోర్ స్థానంనుంచి పోటీచేస్తారు. గత ఎన్నికల్లో ఆయన జోధ్‌పూట్‌నుంచి పోటీచేసి కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌చేతిలో ఓటమి పాలయ్యారు. రాష్ట్ర మాజీ పోలీస్‌చీప్ హరిష్‌మీనా టోక్ సవాయి మదోపూర్‌ఖుంచి పోటీ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీప్రకటించింది. బిజెపి నుంచి ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన రాహుల్‌కస్వా చురు నియోజక్వర్గంనుంచి బ్రిజేంద్ర ఓలా ఝుంఝునునుంచి రాజస్థాన్‌లో పోటీచేయనున్నట్లు పార్టీ హైకమాండ్ రెండో జాబితాను ప్రకటించింది. లోక్‌సభలో డిప్యూటి నేతగా ఉన్న గౌరవ్ గగోయ్ జోర్హాట్ స్థానం నుంచి పోటీలో ఉన్నారు. గతంలో కాలిబార్ నియోజ కవర్గంనుంచి పోటీచేసిన ఆయన ఈసారి జోర్హాట్‌కు మారారు. కోలిబార్ నియోజకవర్గం కజిరంగాలో విలీనం అయింది. అందువల్లనే గగోయ్ జోర్హాట్‌కు బదలీ అయానయరని చెపుతున్నారు. ఆయన తండ్రి తరుణ్ గగోయ్ సొంత నియోజకవర్గం జోర్హాట్. అలాగే మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్‌నాథ్ కుమారుడు నకుల్‌నాథ్ చింద్వారా నుంచే పోట ీచేస్తున్నారు. తండ్రి కమల్‌నాథ్ మాత్రం తాను పోటీ చేయడంలేదని ప్రకటించారు. మధ్యప్రదేశ్‌లోని సిధి నియోజకవర్గం నుంచి కమలేశ్వర్‌పటేల్, మాండ్లా ఎస్టీ స్థానం నుంచి ఓంకార్‌సింగ్ మార్కమ్‌లు కూడా ఎంపికయ్యారు.

కాంగ్రెస్ పట్టుతో ఉన్న రాజస్థాన్ గత ఎన్నికల్లో బిజెపిచేతిలో ఓటమి పాలయింది. పార్టీపరంగా పదిమంది అభ్యర్థులను ప్రకటించారు. జలోర్ నుంచి వైభవ్ గహ్లోత్, మాజీ పోలీస్ చీఫ్ హరిష్ మీనా టోంక్ సవాయి మాధోపూర్, రాహుల్ కస్వా చురు, బ్రిజేంద్ర ఓలా ఝుంఝును నుంచి పోటీచేస్తారని ఎఐసిసి ప్రకటించింది.

# అడుగడుగునా అభివృద్ధి



మంగళవారం విజయవాడలో కృష్ణా కరకట్టను ప్రారంభించిన సిఎం జగన్

### విజయవాడలో రూ.369.89 కోట్లతో నిర్మించిన కృష్ణానది కరకట్టను ప్రారంభించిన సిఎం జగన్

### కృష్ణా జలవిహారం పార్కు కూడా ప్రారంభం

### పేదలకు చెందిన స్థలాల క్రమబద్ధీకరణ, శాశ్వత భూహక్కు పట్టాల పంపిణి

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత అయిదేళ్ళగా ప్రతి అడుగులో అభివృద్ధిని చూపిస్తూ ముందుకు సాగుతున్నామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఎన్నికల సమయంలో చేయగలిగిన వాగ్దానాలనే చేసాం,చిత్తశుద్ధితో వాటిని అమలు చేసామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ కృష్ణలంక వాసులకు కష్ణానది ముంపు కష్టాలకు శాశ్వత పరిష్కారంగా రూ.369.89 కోట్లతో ప్రభుత్వం రిటైనింగ్ వాల్‌ను నిర్మించింది.దీని వలన 80వేల మంది ప్రజలకు ముంపు నుంచి విముక్తి లభిస్తోంది. రిటై నింగ్ వాల్‌కు సమీపంలో రివర్‌ఫ్రంట్ పార్కును నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రూ.12,4 కోట్లతో నిర్మిస్తున్నారు.ఈ రివర్ వ్యూ పార్క్‌లో మోడ్రన్ ఎంట్రీ ప్లాజా,వాకింగ్ ట్రాక్,ఓపెన్ జిమ్, చిన్నారులకు ఆటస్థలం,గ్రీనరీతో సుందరంగా పార్కను తీర్చిది ద్దారు.రిటైనింగ్ వాల్‌ను,రివర్ ఫ్రంట్ పార్కు మొదటి దశను సీఎం జగన్ మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు.పార్కుకు జలవిహార్‌గా నామకరణం చేసారు.విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని పేదలకు ఇచ్చిన పట్టాలకు శాశ్వత హక్కులు కల్పించి లబ్దిదారులకు అందజేసారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కృష్ణమ్మ వరద ముంపుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నా, ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరుగుతున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మించాలన్న ఆలోచన గతంలో ఎవరు చేయలేదన్నారు. రూ.369 కోట్లతో 2.2 కిలో మీటర్లు మే వాల్ నిర్మాణం జరిగిందన్నారు. రూ.12లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా భయంలేదన్నారు. గోడ వెంబడి ఆహ్లాదకరమైన రివర్ ఫ్రాంట్ ఏర్పాటు చేసామన్నారు.కృష్ణలంక వాసుల ముంపు కష్టాలకు శాశ్వత పరిష్కారం ఇప్పుడు లభిస్తోందన్నారు.ప్రభుత్వం ఒక పనిచేస్తామని ప్రజలకు వాగ్దానం చేస్తే అమలు జరిగేంతవరకు విశ్రమించేది లేదన్నారు.కృష్ణలంక దిగువ ప్రాంత ప్రజలు వరదల సమయంలో ఎటువంటి ఇబ్బందులు పడ్డారో తాను స్వయంగా చూసాన న్నారు. ఈ రిటైనింగ్‌వాల్ నిర్మాణం ఎన్ని ఇబ్బందులున్న పూర్తి చేయాలనుకున్నాము,చేసామన్నారు.దేవుని చల్లని దీవేన, అన్న చెప్పిన పనిచేస్తాడన్న ప్రజల నమ్మకం వలన ఇది సాధ్యమైం దన్నారు.ఈ గోడ వెంబడిగా నిర్మించిన పార్కు ఎంతో ఆహ్లాదకరమైన వాతావ రణాన్ని ఇస్తోందన్నారు.ఈ అందమైన ఉద్యావనం భవిష్యత్తులో మంచి పర్యాటక ప్రాంతంగా మారుతుందన్నారు.ఈ రోజు విజయ వాడలో మంచి కార్యక్రమాలు జరిగిస్తూ, మీ అందరి చిక్కటి చిరున వ్వుల మధ్య ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి.ఈ రోజు మన నగరంలో 31,866 మందికి పట్టాలకుసంబంధించి రకరకాల కేట గిరిల్లో ఉన్న ఈ పట్టాలను క్రమబద్ధీకరించి, ప్రజలందరికి మంచి చేస్తూ వీటికి సంబంధించి రకరకాల కేటగిరిల్లో ఉన్న పట్టాలను >>2



మంగళవారం రాజస్థాన్‌లోని పోఖ్రాన్ వద్ద రక్షణ పరికరాలను తిలకిస్తున్న ప్రధాని మోడీ

## రక్షణ రంగంలో భారత్ నిరుపమానం

### మన సైనిక పాటవం ఆత్మనిర్భర్ భారత్‌కు నిదర్శనం: ప్రధాని మోడీ

### పోఖ్రాన్‌లో అత్యాధునిక రక్షణ సాధనాలను పరిశీలించిన ప్రధాని

**జైసల్మేర్,(రాజస్థాన్), మార్చి 12:** పోఖ్రాన్‌లో భారత్ నిర్వహించిన అణుపరీక్షలు ఆత్మనిర్భర్‌భారత్‌కు నిదర్శనమని ప్రధానిమోడీ పేర్కొన్నారు. గగనతలంలో యుద్ధవిమానాల గర్జనలు, భారత్ శక్తి విన్యాసాల్లో కనిపిస్తున్న వివిధ శకటాలు కూడా ఆత్మనిర్భర్‌భారత్, మేడ్ఇన్ ఇండియా కార్యాచరణలకు నిదర్శనంగా నిలుస్తాయని, రక్షణరంగపరంగా ప్రపంచంలోని ఏదేశం కూడా భారత్‌కు సాటిరాదని ప్రధాని అన్నారు. రక్షణరంగంలో కూడా భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోందన్నారు. సుమారు 50 >>2

17న చిలకలూరిపేట సభకు ప్రధాని 2లో

# విశ్వసనీయతే వైఎస్సార్సీకి ఊపిరి



### ప్రజల కలలను సాకారం చేసే దిశగా కృషి

### మన లక్ష్యాలు నేరవేరుతున్నాయి: పార్టీ 14వ వ్యవస్థాపక దినోత్సవంలో సిఎం జగన్

**విజయవాడ.మార్చి12,ప్రభాతవార్త:** నమ్మకం, విశ్వసనీయత,నైతిక విలువలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఊపిరి అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.దేవుని దయ,ప్రజల దీవెనతో మన కలలు సాకారమవుతున్నాయన్నారు.ప్రజలకు సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతుందన్నారు.ప్రజలు మనల్ని నము ్మతున్నారు, మనం వారికి మంచిని చేస్తున్నామన్నారు. విశ్వసనీయత,విలువల పునాదులపై వైఎస్సాఆర్ కాంగ్రెస్ పురుడు పోసుకుందని ఆయన పునరుదా ్ఘటించారు.ఎక్స్ (ట్విటరు)వేదికగానుపార్టీ కార్యాలయం నుం చి విడుదల చేసిన సమాచార ప్రకటనలో సీఎం జగన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంచుమించు అయిదేళ్ళ తమ ప్రభుత్వ పాలనలో ప్రజా సంకల్పయాత్రల్లో భాగంగా ఏ వాగ్దానాలనైతే ఇచ్చామో,వాటిని అమలు చేసామన్నారు. ప్రజల కలలను సాకారం చేసే దిశలో ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ప్రజాభ్యుదయం.అభ్యున్నతి కీలకంగా చేపట్టి ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు.రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి కోసం కొన్ని రంగాలపై దృష్టి సారించామన్నారు. మనల్ని మన ప్రజలు నమ్మడమే కాకుండా జాతీయ స్థాయిలో ఇతర రాష్ట్రాలు మన కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. సీఎం జగన్ వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ 14వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలు,ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అప్పుడే పార్టీ 13ఏళ్ళ మైలురాయికి విజయవంతంగా చేరకుందంటే సంతోషంగా ఉందన్నారు. ఈ 14 ఏళ్ళ ప్రయాణంలో కష్టసుఖాల్లో తన తోడుగా ఉన్నవారికి కృతజ్ఞతలు తెలిపారు. కోవిడ్‌ను సమర్ధవంతంగా ఎదుర్కొని కేంద్రం ప్రశంసలు పొందామన్నారు,కోవిడ్ విపత్కర పరిపివేళ నిత్యావసరాలు కిసాన్ రైలు ద్వారా రవాణా చేసామన్నారు.రైతుల సౌలభ్యం కోసం 10,641 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు,రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన అజెండాతో పనిచేస్తోందన్నారు. విద్యా, వైద్య, ఆరోగ్యం, వ్యవసాయరంగాలకు ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. పేద, బడుగు,బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.ఇదే సందర్భంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వ కృషి చేస్తోందన్నారు. పేదలకు ఇళ్ళపథకంలో భాగంగా రూ.28,084 కోట్లను ఇళ్ళ నిర్మాణం కోసం వెచ్చించామన్నారు. రూ.23,535 కోట్ల విలువైన భూమిని పేదలకు అందించామన్నారు.ఆ దిశలో చర్యలను ప్రభుత్వం దృష్టిపెట్టి ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు. ఇందులో భాగంగానే అత్యంత ఆధునీక.మౌలిక సదుపాయాలతో జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణం జరుగుతుందన్నారు.వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.94,877కోట్లను 7.93కోట్లు మందికి అందించామన్నారు.రైతు భరోసా కింద ఇప ్పటి వరకు రూ.13,101కోట్లు అందించినట్లు చెప్పారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉప్న అన్ని ప్రాజెక్టులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడిఉందన్నారు. 7.2లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీటిపా రుదల సౌకర్యం కల్పించడంతో పాటు మరో 23.5 లక్షల ఎకరాలు స్థిరీకరించేందుకు పోవల >>2

### వైఎస్సార్సీ రెబల్ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్‌పై అనర్హత వేటు




**విజయవాడ, మార్చి12, ప్రభాతవార్త:** విశాఖకు చెందిన వైకాంగ్రెస్ పార్టీ రెబల్ ఎమ్మెల్సీ చెన్ను బోయిన వంశీకృష్ణ యాదవ్‌పై శాసనమండలి చైర్మన్ కె మోషేన్ రాజు అనర్హత వేటు వేసారు. ఆ మండలి చైర్మన్ ఉత్తర్వులు జారీ చేసారు. ఉత్తర్వులను అనుసరించి వంశీకృష్ణ ఎంఎల్‌సీ స్థానం ఖాళీ అయినట్లు అయింది.పార్టీ ఫిరా యింపుల నిరోధక చట్టం నిబంధనల మేరకకు ఆయనపై అనర్హత వేటు వేసినట్లు మండలి చైర్మన్ నోటిఫికేషన్‌లో స్పష్టం చేసారు.విశాఖ నుంచి స్థానిక సంస్థల కోటాలో వైకాంగ్రెస్ పార్టీ ఎన్నికైన వంశీకృష్ణ కల్యాణ్ సమక్షంలో జనసేన చేరారు.దీనిపై వైకాంగ్రెస్ మండలి సభ్యులు చైర్మన్‌కు ఫిర్యాదు చేసారు.మరో ఎంఎల్‌సీ సి. రామచంద్రయ్యపైన మోషన్ రాజు నిర్ణయం ప్రకటించాల్సి ఉంది.

## డిఎస్సీ కొత్త షెడ్యూలు

## 30 నుంచి నెల రోజులు

### మంత్రి బొత్స సత్యనారాయణ



**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త:** రాష్ట్రంలో 6100 ఉపాధ్యాయుల నియామకం కోసం ప్రకటించిన డీఎస్సీ-2024 షెడ్యూల్‌లో మార్పులు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు.ఆయన మీడియాకు మంగళవారం విడుదలచేసిన ప్రకటనలో డిఎస్సీ-2024 పరీక్ష కోసం ఫిబ్రవరి25వ తేది వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించామన్నారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్‌ను అనుసరించి ఈ నెల15వ తేదిన డీఎస్సీ ప్రారంభం కావాల్సి ఉందన్నారు.పలు కారణాల వలన ఈ పరీక్షలను మార్చి 30వ తేది నుంచి ఏప్రిల్ 30వ తేది వరకు నిర్వహిస్తున్నామన్నారు.మొత్తం 14 రోజుల పాటు రెండు సెషన్స్‌ల పరీక్షలను నిర్వహించేలా టైంటెబుల్‌ను రూపొందిస్తున్నా మన్నారు. డీఎస్సీ పరీక్షకు సిద్ధమవుతున్న వారు షెడ్యూల్ మార్పును గమనించాలన్నారు.సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు(ఎస్జీటీ) అర్హతలను మార్చడం, టెట్ పరీక్షకు మధ్యన తగిన సమయం ఇవ్వడం తదితర కారణాల వల్ల షెడ్యూల్‌లో మార్పులు అనివార్యమన్పి స్తోందన్నారు. సెంటర్లును ఎంపిక చేసుకోవడానికి మార్చి 20 నుంచి వెబ్ ఆప్షన్లు ద్వారా అభ్యర్దులకు అవకాశం కల్పిస్తామన్నారు. హల్ టిక్కెట్లు మార్చి25వ తేది నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. అభ్యర్దులు అందరు నూతన షెడ్యూల్ ద్వారా లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. పరీక్షల ఫలితాలు అనుకున్నట్లు వచ్చే విద్యాసంవత్సరం ప్రయోజనాలకు వీలుగా వెల్లడవుతాయన్నారు.అత్యంత కట్టుదిట్టంగా ఈ పరీక్షలు నిర్వహిస్తామన్నారు.





మంగళవారం విజయవాడలో పేదలకు క్రమబద్ధీకరించిన ఇళ్ల పట్టాలు అందజేస్తున్న సీఎం జగన్

# అడుగడుగునా అభివృద్ధి

>> రెగ్యులరైజ్ చేసి ప్రజలందరికి మంచి చేస్తూ వీటికి సంబంధించిన సంపూర్ణహక్కులు ఆ కుటుంబాలకు ఇచ్చే ఒక మంచి కార్యక్రమానికి ఈ రోజు శ్రీకారం చూడుతున్నామన్నారు. ఇందులో 22 ఏ కింద పూర్తి హక్కులు లేక రిజిస్ట్రేషన్ చేయడానికి ఇబ్బంది పడే పరిస్థితుల్లో ఉన్న దాదాపు 21వేల మంది, విజయవాడ సెంట్రల్, వెస్ట్, ఈస్ట్ అన్ని చోట్లకు సంబంధించి 16 కాలనీలకు సంబంధించి ఇవ్వన్ని మేలు జరిగే కార్యక్రమం జరుగుతుంది., దీనికి సంబంధించి దేవినేని అవినాష్ చెబుతున్నాడు, భ్రమరాంబపురంలో ఏ మాదిరిగా స్మశాన స్థలం పెద్ద సమస్యగా ఉండి ఇబ్బందికర పరిస్థితుల్లో క్రమబద్ధీకరణ అవ్వక అక్కడే ఇళ్ళు కట్టుకుని దశాబ్దాలుగా ఉంటున్నప్పటికి ఇళ్ళు అమ్ముకునే స్వేచ్ఛలే ఇబ్బంది పడే పరిస్థితుల గురించి చెప్పాడన్నారు. వాటన్నింటిని పరిష్కరిస్తు న్నామని, క్రమబద్ధీకరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. మొత్తంగా 31866 పట్టాలను ఒక పక్కన క్రమబద్ధీకరిస్తూ, రూ.239 కోట్లుకు సంబంధించిన రకరకాల ప్రాంతాల్లో సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌కు సంబంధించిన పౌండేషన్ స్టోన్ కుడా ఈ రోజు వేయడం జరిగిందన్నారు, దీని వలన మురికి నీళ్ళు మన ఇంటి పక్కన రాకుండా వాటిని నీట్‌గా ట్రిట్మ చేసేపి సీవేజ్ ట్రిట్మెంట్ ప్లాన్స్‌ను 5 ప్రాంతాల్లో తీసుకొచ్చి ఫౌండేషన్ స్టోన్స్ రూ.239కోట్లుకు సంబంధించిన పనులు జరుగుతున్నాయన్నారు. ఇప్పుడు కరకట్ట వాల్‌ను మీరు చూస్తున్నారు. ఇటువైపున, అటువైపున ఈ రెండు కరకట్టగోడలు దాదాపు రూ.500కోట్లుతో కట్టడమే కాకుండా కృష్ణలంక ముంపును అడ్డుకుంటామన్నారు, చరిత్రలో ఎన్నడు లేని విధంగా మీ బిడ్డ పాలనలో విజయవాడలో రూ.400కోట్లుపై చిలుకు ఖర్చు పెట్టి అంబేద్కర్ పార్కును కుడా మీ అందరి కళ్ళ ఎదుటే ఫౌండేషన్ స్టోన్‌వేయడం, ప్రారంభించడం కుడా చేసారు. ఇంతకు ముంది విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు పోవాలంటే ఒక్క ఫ్లైవోవరు కుడా పూర్తిగాని పరిస్థితి నుంచి ఈ రోజు ఈ 58 నెలల కాలంలోనే ఆ పెండింగ్‌లో ఉన్న ఫ్లైవో వరు పూర్తి చేయడమే కాకుండా మరో రెండు ఫ్లైవోవర్లు అదే రోడ్డులో కన్పిస్తాయన్నారు. కనకదుర్గమ్మ ఫ్లైవోవరు కుడా కలుపుకుంటే ఇంకో ఫ్లైవోవరు ,ఇవన్ని మన కళ్ళెదుట యుద్ధప్రతిపాదికన ఈ ప్రాజెక్టులు పూర్తయిన పరిస్థితులు కుడా కేవలం 58 నెలల కాలంలోనే కనిపిస్తాయన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, కాజా నుంచి చిన్న అవుటుపల్లికు గుంటూరు ట్రాఫిక్ అంతా విజయవాడ నుంచి పోవాల్సిన అవసరం లేకుండా అటు నుంచి అటే ట్రాఫిక్ పోయేటట్టుగా ఆ ప్రాజెక్ట కుడా అయిపోవచ్చిందన్నారు. రెండు నెలల్లో ప్రారంభించే విధంగా పనులు జరుగుతున్నాయన్నారు. గతంలో వాగ్దానాలు చేసే వాళ్ళు మళ్ళీ ఎన్నికలు వచ్చేవరకు వాటి ఊసు ఎత్తే వాళ్ళుకారు, మనం పాదయాత్ర, ఎన్నికల ప్రచారం సందర్భంలో ఏమైతే వాగ్దానాలు చేసామో వాటన్నింటిని అమలు చేసామన్నారు. విజయవాడ నగరాన్ని అత్యంత సుందరంగా ప్రపంచ దృష్టిని ఆకర్షించే దిశలో తీర్చిదిద్దు తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఇక్కడ అనేక విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ నగరానికి మనం మంచి చేసామన్నారు. అభివృద్ధి చేసి చూపించామన్నారు. జాతీయ స్థాయిలో విజయవాడ నగరం ఎంతో గుర్తింపును పొందిందన్నారు. విద్యానగరంగా విజయవాడ తనకున్న గుర్తింపును మరింతగా బలపర్చుకునేందుకు ప్రభుత్వం సహకరిస్తోంది. నగరం నిశ్శబ్దంగా అభివృద్ధి చెందుతుందన్నారు. నగర పాలక సంస్థ అనేక విధాలుగా తీర్చిదిద్దుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు. మున్సిపల్ శాఖ స్పెషల్ సీఎస్ వై.శ్రీలక్ష్మి, తూర్పు నియోజకవర్గం వైకాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి దేవినేని అవినాష్, ఎమ్మెల్లు మల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, మేయర్ రాయన భాగలక్ష్మి, పోలీస్ కమీషనర్ కాంతి రాణా తాతా, ఎమ్మెల్సీలు తలశిల రఘురాం, మొండితోక అరుణ్‌కుమార్, రహుల్లా, కల్పలతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ రంగంలో భారత్ నిరుపమానం

>> నిమిషాలపాటు సాగిన వివిధ రక్షణరంగ సామగ్రి భారత్ స్వయం చోదకశక్తికి నిదర్శనంగా నిలిచింది. ఎల్‌సీఏ తేజాస్, ఎఎల్‌హెచ్ ఎంకె-5, యుద్ధట్యాంకు అర్జున్, కె-9, వజ్రా, ధుష్, షారంగ్, ఆర్టిలరీ గన్ వ్యవస్థలన్నింటినీ ఇక్కడ విన్యాసాల్లోప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోడీతోపాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కూడా పాల్గొన్నారు. అలాగే పినాక వంటి ఉపగ్రహ వ్యవస్థ, డ్రోన్లు వంటివాటిని కూడా ఈ విన్యాసాల్లో సైనికులు, ఆర్మీ సిబ్బంది ప్రదర్శించారు.

# 17న చిలకలూరిపేట సభకు ప్రధాని

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన ఖరారైనట్లు బిజెపి వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 17న చిలకలూరిపేటలో జరిగే ఉమ్మడి బహిరంగ సభను భారీ ఎత్తున నిర్వహించేందుకు బిజెపి, టీడీపీ. జనసేన కూటమి ఏర్పాట్లు చేస్తున్నాయి. ప్రధాని మోదీ ఈ సభకు హాజరు కానున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబుకు ప్రధాని నరేంద్రమోడీ కార్యాలయం సమాచారం పంపినట్లు తెలిపారు. ఈ సభ ద్వారా ఒకే వేదికపైకి మోడీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ రానున్నారు. ఇక పొత్తు తరువాత నిర్వహిస్తున్న ఈ తొలి బహిరంగ సభ కావడంతో బిజెపి, టీడీపీ, జనసేన దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. పెద్దపార్టీగా తెలుగుదేశం పార్టీ ఎక్కువ బాధ్యత తీసుకుని, పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు కార్యచరణను రూపొందించింది. సభను విజయవంతం చేసేందుకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన మూడు పార్టీల ముఖ్యనేతలతో 13 కమిటీలు ఏర్పాటు చేసారు. ఈ సభ ఏర్పాట్లుపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేతృత్వంలో సమీక్షను నిర్వహించారు. ఇందుకు సంబంధించి చంద్రబాబు నివాసంలో జరిగిన ఈ సమీక్షకు కమిటీ సభ్యులు హాజరయ్యారు.

# విశ్వసనీయతే వైఎస్సార్సీకి ఊపిరి

>> వరం ప్రాజెక్టుకు సంబంధించి దయాఫ్రం వాల్ విషయంలో సాంకేతిక అంశాలను గుర్తించి పనులు చురుగ్గా ప్రారంభించామన్నారు. పేదల కోసం ప్రభుత్వం రేషన్ డోర్ డెలవరిని ప్రారంభించిందన్నారు. ఇందు కోసం రూ.830కోట్లు వ్యయం చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి 9260 మొబైల్ వాహనాలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రం పెట్టుబడిదా రులకు, పర్యాటకులకు అత్యంత అనుకూలమైన గమ్యస్థానంగా ఉండబోతుందన్నారు.

# మంత్రి అమర్నాథ్‌కు గాజువాక కేటాయింపు

## వైఎస్సార్సీ 12వ జాబితా

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త:** రాష్ట్ర శాసన సభకు మరి కొద్ది రోజుల్లో జరిగే సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేసే మరో ఇద్దరు అసెంబీ నియోజకవర్గా అభ్యర్దులతో 12వ జాబితాను వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం ప్రకటించింది. ప్రస్తుతం అనకాపల్లి ఎంఎల్‌ఏగా ఉన్న మంత్రి గుడివాడ అమర్నాధ్‌కు విశాఖ గాజువాక అభ్యర్ది త్వాన్ని ఇచ్చింది. ఆ మేరకు అధికారికంగా మంగళవారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ జాబితాను అనుసరించి చిలకలూరిపేట (అసెంబ్లీ) అభ్యర్దిగా కావటి మనోహర్‌నాయుడును నియమించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలను అనుసరించి ఈ ఎంపికలు జరిగాయి. ఇక కర్నూలు మేయర్‌గా సత్యనారాయణమ్మను ఎంపిక చేసారు. బీవీ రామయ్యను కర్నూలు పార్లమెంట్ ఇన్‌చార్జిగా ప్రకటించడంతో కర్నూలు మేయర్‌గా సత్యనారాయణమ్మను నియమించారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-138

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 138 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా మృతి చెందిన వివరాలు నమోదు కాలేదు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,31,700కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,97,114మంది కోలుకోగా 1076 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,510కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,76,044కి చేరగా, 80,27,241 మంది వరకు కోలుకున్నారు. 1,48,590 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,577కి చేరింది. అందులో 68,45,461మంది కోలుకు న్నారు. 72,103మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,95,971కి చేరింది. అందులో 40,55,493మంది కోలుకున్నారు. 40,398మంది మరణించారు.



మంగళవారం గుజరాత్ లోని సబర్మతి ఆశ్రమంలో గాంధీ విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న ప్రధాని మోడీ

# అమరావతి అసైన్డ్ భూముల కేసు

## చంద్రబాబును నిందితుడుగా చేర్చిన సిఐడి

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త:** అమరావతి రాజధాని ప్రాంతంలో ఎసైన్డ్ భూముల కొనుగోలు ఆరోపణలతో సీఐడీ 2020లో నమోదు చేసిన కేసులో టీడీపీ అధినేత చంద్రబాబును నిందితుడిగా పేర్కొంటూ విజయవాడ ఏసీబీ కోర్టులో సీఐడీ నేరాబియోగపత్రం దాఖలు చేసింది. దానిని పరిశీలించాలని ఏసీబీ కోర్టు ఏవోను ఆదేశిస్తూ న్యాయాధికారి ఉత్తర్వులు ఇచ్చారు. ఎసైన్డ్ భూముల కొనుగోళ్ళలో అక్రమాలు జరిగాయంటూ యల్లపాటి ప్రసాద్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదుతో 2020 ఫిబ్రవరి 27న పలువురిపై సీఐడీ కేసు నమోదు చేసింది. ఇదే వ్యవహారంపై నల్లూరు రవికిరణ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా 2020మార్చి3న మరో కేసు నమోదు చేసి పలువురిని నిందితులుగా పేర్కొంది. 2022లో మాజీ మంత్రి నారాయణను నిందితుల జాబితాలో చేర్చింది. సీఐడీ కేసుల్ని రద్దు చేయాలంటూ నారాయణ హైకోర్టును ఆశ్రయించారు. సీఆర్‌పీసీ సెక్షన్ 41ఏ నిబంధనల్ని పాటించాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈ కేసు ప్రస్తుతంవిచారణలో ఉంది. ఈ కేసులో సీఐడీ తాజా చంద్రబాబును 40వ నిందితుని పేర్కొంది. మరో 22మందిని నిందితులుగా చేర్చాలని ఏసీబీ కోర్టులో సీఐడీ డీఎస్పీ మెమో దాఖలు చేసారు. చంద్రబాబుతోపాటు నారాయణ, తుళ్ళూరు మండలఅప్పటి తహసీల్దార్ సుధీర్‌బాబు, రామ కృష్ణహౌసింగ్ ప్రైవేటులిమిటెడ్‌సంస్థ ఎండీ కేపీవి అంజనీకుమార్‌ను ప్రధాన నిందితులుగా పేర్కొన్నారు.

# యువత చూపు అమెరికా వైపు!

## 20-23లో 35 శాతం పెరుగుదల

**వాషిగ్టన్,మార్చి 12:** భారతీయ యువత తమ ఉజ్వల భవిష్యత్తుకోసం తొలి ప్రాధాన్యత కోసం అమెరికానే ఎంచుకుంది. తమ కలలను సాకారం చేసుకునేందుకు ఏటా లక్షల మంది భారతీయ యువత విదేశీబాట పడుతున్నారు. వీరంతా తమ ఉజ్వల భవిష్యత్తుకోసం తొలి ప్రాధాన్యంగా అమెరికానే ఎంచుకుంటున్నారు. అక్కడి ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీల్లో సీటు పొందేందుకు తల్లిదండ్రులు తమ ఆస్తులు అమ్మేందుకు వెనకాడటం లేదు. ఇలా అగ్రరాజ్యంలో అడుగు పెడుతోన్న వారి సంఖ్య దశాబ్దికాలంలో 8రెట్లు పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. కేవలం 2022-23 విద్యాసంవత్సరంలోనే వీరి సంఖ్య 35 శాతం పెరిగింది. మరే దేశం కూడా భారతీయ విద్యార్థులను ఈ స్థాయిలో ఆకట్టుకోలేకపోతోందని ఇందుకు పలు కారణాలను నిపుణులు విశ్లేషిస్తున్నారు. భారత్‌లో ప్రముఖ విశ్వవిద్యాలయాల్లోసీటు సాధించడం కంటే అమెరికాలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో అడ్మిషన్ పొందడం సులువుగా మారింది. ఇక్కడి యూనివర్సిటీల్లో ప్రవేశాల ఆమోదం రేట 0.2శాతంగా ఉండగా అమెరికాలో పేరు గాంచిన హార్వర్డ్ యూనివర్సిటీ (3శాతం) ,మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీల్లో (4శాతం) అదికంగా ఉండటం గమనార్హం. సైన్స్, మ్యాథ్స్, ఇంజినీరింగ్ విభాగాల్లో ఎక్కువ మంది ఉన్నత విద్యనభ్యసిస్తుండగా.. యూజీ ప్రోగ్రామ్‌ల వైపు భారత్ మధ్యతరగతి యువత ఆసక్తి చూపడం క్రమంగా పెరుగుతోంది. దాదాపు 15 లక్షల మంది భారతీయ విద్యార్థులు విదేశాల్లో చదువుతున్నట్లు అంచనా. వీరిలో కెనడా, ఆస్ట్రేలియా బ్రిటన్ దేశాల వైపు అధికంగా చూస్తున్నప్పటికీ అగ్రరాజ్యంతో పోల్చితే తక్కువే. కేవలం ఆమెరికాలోనే ప్రస్తుతం 2,29,000 మంది చదువుతున్నారు. ఒక్క 2022-23 విద్యా సంవత్సరంలోనే ఈ సంఖ్య 35 శాతం పెరగడం గమనార్హం. ఆమెరికా యూనిర్సిటీల్లో ఇప్పటి వరకు చైనా విద్యార్థులే అధికశాతం ఉండగా.. తాజాగా భారత్ ఆ స్థానాన్ని భారత్ ఆస్థానాన్ని అధిగమించేలా దూసుకెళ్తోంది. గత నాలుగేళ్లగా యనివర్సిటీ ఆఫ్ టెక్సాస్, డల్లాస్‌లలో చైనా విద్యార్థుల సంఖ్య 1200 నుంచి 400లు పడిపోగా.. భారతీయ విద్యార్థుల సంఖ్యమాత్రం 3,000నుంచి 4,4000లకు పెరగడం స్పష్టమవుతోంది. అంతర్జాతీయ విద్యార్థుల తాకిడి భారీగా ట్యూషన్ ఫీజులు వసూలు చేసే అమెరికా కాలేజీలకు ఆర్థిక వనరులుగా మారుతోంది. దీంతో భారత్‌లోని టైర్ 3 పట్టణాలపై దృష్టి పెడుతోన్న అమెరికా విద్యా సంస్థలు విదేశాల్లో చదవాలనుకునే విద్యార్థులకు చేరువయ్యేందుకు ప్రయత్నిస్తున్నాచి వివిధ కార్యక్రమాల ద్వారా భారత్‌తో మరింత పెంచుకుంటున్నాయి.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:12/03/24

DAY - SINGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 612984
2nd Prize Rs.7000/- 85217
3rd Prize Rs.3500/-
22120 23344 34545 38477 46439
49660 81765 89606 95133 95163
4th Prize Rs.200/-
0096 2697 4229 4825 5362 6473 6856
7015 7899 9047
5th Prize Rs.100/-
0166 2093 2630 2814 3199 3364 3820
4445 6825 7440
6th Prize Rs.50/-
0062 1244 2382 3613 5624 7218 9130
0102 1273 2400 3707 5671 7223 9180
0187 1379 2516 3766 5701 7238 9511
0190 1417 2600 3784 5869 7506 9742
0263 1431 2649 3900 6227 7660 9820
0444 1469 2749 4128 6354 7732 9826
0463 1562 2867 4199 6377 7733 9857
0741 1614 2965 4324 6563 7844 9872
0771 1902 3001 4631 6759 8328 9934
0789 1959 3004 4852 6773 8334 9954
0877 2019 3032 4854 6905 8446
0976 2039 3209 5222 7008 8719
1078 2052 3341 5390 7048 8726
1098 2055 3377 5428 7100 8794
1194 2251 3400 5518 7177 9009

DAY - KUIL SERIES Dr No:230
1st Prize Rs.100000/- 434147
2nd Prize Rs.7000/- 12140
3rd Prize Rs.3500/-
17108 17896 41389 47508 55245
67917 75762 76256 77638 97116
4th Prize Rs.200/-
1791 2901 2903 2995 3486 4432 4654
6473 6896 7021
5th Prize Rs.100/-
0126 0896 1173 1924 3584 4799 5545
5708 7197 9061
6th Prize Rs.50/-
0016 2343 3594 5121 6058 7478 9343
0061 2876 3625 5349 6087 7818 9443
0070 2801 3861 5472 6145 7981 9489
0274 2884 3873 5634 6398 8046 9517
0296 2921 4042 5658 6505 8067 9577
0352 3018 4182 5730 6512 8101 9651
0542 3081 4261 5736 6541 8208 9690
0807 3123 4265 5763 6672 8213 9736
0965 3169 4388 5835 6785 8442 9844
1322 3206 4499 5851 6835 8561 9947
1809 3312 4553 5897 7136 8657
1881 3354 4596 5941 7149 8706
2133 3416 4615 5955 7289 8871
2200 3543 4667 6048 7430 8885
2276 3558 4904 6053 7473 9022

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:12/03/24

DAY - ROSA SERIES Dr No:230
1st Prize Rs.100000/- 186755
2nd Prize Rs.7000/- 06008
3rd Prize Rs.3500/-
04114 06750 16506 36011 43251
44057 50140 64848 69866 79343
4th Prize Rs.200/-
0338 1607 1619 6292 7400 7582 7713
8033 8635 9454
5th Prize Rs.100/-
0116 0888 2094 5692 5824 6465 6918
7839 9053 9913
6th Prize Rs.50/-
0114 2136 3574 5311 6763 8119 9485
0142 2180 3658 5323 7031 8184 9579
0154 2306 3848 5396 7117 8306 9613
0360 2393 4116 5469 7188 8316 9643
0394 2431 4393 5546 7258 8537 9645
0466 2563 4413 5708 7290 8751 9646
0744 2588 4553 5769 7342 8767 9685
0861 2617 4566 5818 7386 8851 9817
0873 2695 4576 5850 7406 9007 9868
0928 2871 4698 5881 7472 9033 9951
0979 2872 4759 5997 7699 9117
0984 2904 4898 6103 7722 9233
1046 3025 4947 6296 7892 9293
1136 3126 5162 6441 7958 9379
1849 3305 5206 6645 7984 9467

DAY - DEAR SERIES Dr No:230
1st Prize Rs.100000/- 541233
2nd Prize Rs.7000/- 78569
3rd Prize Rs.3500/-
13576 14878 15959 21650 36205
42816 49425 55479 88664 96935
4th Prize Rs.200/-
0729 2005 3127 4765 5252 5637 5957
7179 8521 9048
5th Prize Rs.100/-
0382 2467 2534 3453 4387 5116 7499
8973 9421 9713
6th Prize Rs.50/-
0007 1807 3267 4529 5978 7637 8660
0119 1828 3354 4839 6167 7709 8947
0136 1940 3494 4944 6192 7758 9021
0370 2104 3560 4970 6273 7889 9093
0374 2117 3562 5086 6319 7905 9436
0647 2126 3681 5138 6541 8045 9624
0748 2128 3703 5165 6563 8146 9672
0750 2575 3849 5346 6609 8220 9745
1061 2626 3955 5401 6710 8312 9749
1075 2967 4058 5467 6738 8313 9790
1436 2991 4252 5611 7051 8386
1430 3020 4430 5670 7069 8397
1674 3105 4458 5671 7498 8460
1747 3191 4477 5842 7510 8470
1773 3239 4493 5877 7525 8477

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:12/03/24

DAY - THANGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 264349
2nd Prize Rs.7000/- 79859
3rd Prize Rs.3500/-
10592 19853 37956 53874 55534
59314 63454 69144 80838 85125
4th Prize Rs.200/-
2176 2262 2564 5921 6116 6213 6704
6735 7008 8619
5th Prize Rs.100/-
0817 1428 1957 2724 3479 4086 4150
4525 7433 9699
6th Prize Rs.50/-
0020 1829 3565 5063 5773 7132 8857
0133 1839 3648 5093 5944 7143 8861
0292 1877 3696 5103 5965 7486 8921
0443 1929 3966 5129 6148 7504 9026
0450 2073 4014 5235 6163 7576 9069
0539 2254 4050 5249 6438 7589 9166
0598 2404 4066 5384 6577 8066 9257
0643 2518 4182 5389 6614 8115 9567
0647 2706 4347 5483 6691 8136 9587
0681 2725 4474 5599 6800 8143 9750
0881 2944 4617 5612 6803 8353
0932 3019 4649 5613 6846 8431
1058 3366 4764 5632 7023 8502
1374 3430 4946 5654 7049 8545
1766 3491 5019 5770 7083 8593

DAY - VAIRAM SERIES Dr No:89
1st Prize Rs.50000/- 725915
2nd Prize Rs.7000/- 33348
3rd Prize Rs.3500/-
02328 17094 24980 25907 40646
46412 59775 60558 73783 74742
4th Prize Rs.200/-
0737 1085 1306 3320 4046 5628 7809
7834 8428 9389
5th Prize Rs.100/-
0229 1337 1573 1843 3263 3588 4860
6584 7612 7893
6th Prize Rs.50/-
0158 1830 3023 4925 5651 7445 9083
0246 1847 3038 4937 5662 7628 9300
0353 1858 3063 4975 5726 7861 9324
0402 1862 3132 4996 6199 7970 9537
0409 2030 3212 5066 6559 8012 9581
0532 2065 3329 5109 6619 8195 9691
0650 2076 3383 5110 6650 8285 9781
1043 2288 3406 5159 6663 8375 9796
1078 2319 3577 5189 6725 8491 9938
1272 2348 3596 5302 6919 8515 9967
1454 2515 3610 5329 6987 8707
1535 2613 3936 5444 7010 8890
1574 2687 3971 5450 7092 8951
1738 2703 4718 5553 7196 8968
1817 2979 4793 5642 7338 9050

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:12/03/24

DAY - NALLANERAM SERIES Dr No:230
1st Prize Rs.50000/- 356169
2nd Prize Rs.7000/- 98316
3rd Prize Rs.3500/-
01141 02216 27884 61813 62085
62481 72037 81815 84132 86287
4th Prize Rs.200/-
1531 2261 2845 2976 3019 3488 4369
6934 7664 8716
5th Prize Rs.100/-
0000 0322 1723 3614 4358 5289 6501
6626 7354 7784
6th Prize Rs.50/-
0062 1424 2753 3921 5045 6532 8865
0231 1465 2909 3983 5292 6916 8959
0264 1504 2918 4000 5394 7045 9042
0384 1518 2956 4026 5479 7400 9297
0395 1525 3220 4098 5520 7407 9386
0422 1981 3524 4223 5538 7452 9467
0777 2076 3671 4254 5596 7666 9606
0881 2094 3692 4341 5845 7679 9661
0999 2130 3738 4520 5995 7836 9668
1050 2200 3749 4521 5999 7845 9882
1126 2276 3803 4614 6001 8121
1247 2346 3842 4657 6103 8604
1331 2348 3878 4727 6207 8676
1341 2701 3879 4809 6460 8805
1364 2734 3895 4845 6500 8854

DAY - MANI SERIES Dr No:89
1st Prize Rs.50000/- 625709
2nd Prize Rs.7000/- 73841
3rd Prize Rs.3500/-
06878 08179 10348 13544 14514
35016 59229 61918 91525 92210
4th Prize Rs.200/-
0855 0971 2073 3043 4458 5497 5621
5957 6845 8957
5th Prize Rs.100/-
1239 3087 3116 7061 7217 7867 8137
8172 8879 9396
6th Prize Rs.50/-
0136 2434 3487 5653 7231 8648 9561
0164 2543 3617 5721 7268 8691 9570
0186 2574 3705 5726 7437 8727 9766
0216 2716 4221 5902 7487 8760 9835
0227 2863 4332 6005 7497 9112 9885
0458 2897 4375 6073 7528 9121 9926
0598 2916 4441 6128 7720 9136 9953
0653 2973 4583 6273 7768 9245 9956
0761 2992 4587 6421 7782 9247 9978
1005 3060 4606 6507 7828 9249 9992
1039 3086 4617 6746 7964 9263
1164 3167 4685 6813 7965 9339
1245 3172 5069 6841 8243 9386
1425 3441 5612 7091 8423 9395
2046 3468 5639 7183 8601 9451

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:12/03/24

DAY - KUMARAN SERIES Dr No:230
1st Prize Rs.50000/- 725788
2nd Prize Rs.7000/- 65830
3rd Prize Rs.3500/-
01693 07063 18781 22501 30342
52829 66710 94330 95286 95529
4th Prize Rs.200/-
0468 0572 0739 0765 1940 3599 5993
6396 8757 8893
5th Prize Rs.100/-
0581 1072 1783 2223 2331 3388 4928
6080 7065 9553
6th Prize Rs.50/-
0155 1501 2843 4724 5845 7659 9178
0188 1521 2945 4803 5910 7707 9330
0228 1537 3132 4854 6188 7788 9390
0245 1651 3182 4879 6336 7792 9401
0271 1748 3375 4925 6590 8040 9559
0619 1985 3387 4943 6649 8068 9653
0648 2028 3590 4958 6732 8144 9690
0714 2059 3689 5262 6816 8246 9712
0749 2110 3894 5296 6991 8366 9775
1019 2136 4104 5311 7025 8736 9898
1045 2300 4179 5331 7038 8747
1199 2391 4398 5357 7124 8760
1227 2466 4616 5468 7274 8826
1261 2534 4671 5579 7352 8931
1340 2673 4708 5795 7620 9174

DAY - VISHNU SERIES Dr No:230
1st Prize Rs.50000/- 434647
2nd Prize Rs.7000/- 53708
3rd Prize Rs.3500/-
24788 31374 45124 48713 65278
69014 73666 77159 85549 88231
4th Prize Rs.200/-
0481 4170 5734 6010 6690 6917 7296
7551 8800 8834
5th Prize Rs.100/-
0291 0994 1259 3072 3774 4452 7114
8774 8840 8938
6th Prize Rs.50/-
0002 1727 3153 4426 6342 7575 9294
0180 1858 3237 4498 6418 7669 9502
0252 1863 3290 4642 6546 7900 9568
0470 1915 3352 4643 6556 7952 9571
0476 2272 3473 4799 6717 8025 9580
0667 2293 3482 4887 7030 8093 9591
1049 2451 3730 4941 7040 8264 9746
1078 2461 3780 4996 7044 8279 9768
1080 2527 3784 5083 7062 8306 9815
1094 2577 3802 5166 7098 8412 9941
1174 2590 3925 5200 7140 8602
1192 2785 4142 5389 7269 8767
1247 2815 4199 5500 7282 8788
1386 2859 4227 5596 7437 9164
1431 3152 4388 5667 7520 9242

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:12/03/24

SWARNALAXMI SERIES Dr No:230
1st Prize Rs.50000/- 948282
2nd Prize Rs.7000/- 83870
3rd Prize Rs.3500/-
15464 26823 37129 37651 48820
59582 61534 72592 83218 94555
4th Prize Rs.200/-
2456 3928 5159 5214 5319 6758 6770
6927 9319 9385
5th Prize Rs.100/-
0874 0898 1873 2715 3186 5824 5960
7002 8178 8221
6th Prize Rs.50/-
0021 1291 3246 5201 5975 7189 8913
0047 1440 3264 5227 6046 7355 9121
0053 1650 3276 5229 6054 7390 9398
0069 1932 3404 5311 6154 7672 9470
0168 1984 3890 5410 6172 7790 9489
0197 2294 3990 5484 6218 7816 9679
0271 2302 4188 5505 6510 7859 9704
0339 2481 4201 5541 6551 7984 9714
0618 2517 4308 5589 6755 8073 9773
0641 2677 4396 5622 6871 8409 9850
0719 2702 4421 5707 6931 8481
0725 2704 4470 5714 7047 8548
1039 2983 4700 5797 7060 8551
1120 2989 4805 5815 7102 8583
1162 3128 5186 5955 7164 8741

DAY - LION SERIES Dr No:89
1st Prize Rs.50000/- 647895
2nd Prize Rs.7000/- 58678
3rd Prize Rs.3500/-
14603 25848 36570 47541 58234
69971 71170 82889 93612 93772
4th Prize Rs.200/-
0496 0838 0953 1601 3694 3724 4099
7233 8120 8960
5th Prize Rs.100/-
0333 3061 3783 4118 4367 6560 7281
7846 7978 9708
6th Prize Rs.50/-
0070 1275 3190 4728 5766 7461 8860
0140 1277 3247 4810 5839 7520 8917
0271 1292 3443 4978 6157 7615 9016
0306 1405 3552 5095 6187 7851 9070
0390 1452 3571 5108 6536 7875 9127
0427 1768 3637 5138 6829 8002 9170
0517 1774 3722 5297 7157 8134 9352
0817 1912 3896 5317 7169 8240 9428
0894 2065 3993 5408 7174 8298 9941
0905 2081 4098 5410 7188 8507 9969
0908 2296 4160 5418 7244 8523
0997 2377 4168 5563 7324 8604
1150 2381 4180 5603 7355 8779
1166 2635 4242 5615 7405 8783
1191 3020 4325 5703 7426 8830

# బాండ్ల వివరాల జాబితా సుప్రీంకు ఇచ్చిన ఎస్‌బిఐ

## 15 కల్లా ఇసి వెబ్‌సైట్‌లోకి

**న్యూఢిల్లీ, మార్చి 12:** సుప్రీం కోర్టుస్పష్టమైన ఆదేశాలు జారీచేయడంతో భారతీయ స్టేట్‌బ్యాంకు ఎన్నికల బాండ్ల వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదించింది. దీనితో శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకల్లా ఎన్నికల సంఘం తన వైబ్‌సైట్‌లో ఈవివరాలన్నింటినీ పొందుపరచాలి. సుప్రీంకోర్టు ఆదేశానుసారం ఎన్నికల సంఘం కూడా పనిచేయాల్సి ఉంటుంది. బ్యాంకు ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇందుకు సంబంధించి కోర్టు ఉత్తర్వులు పాటించినట్లుగా చెపుతూ ఎలాంటి పిటిషన్ దాఖలుచేయలేదు. అయితేబుధవారం ఇందుకు సంబంధించి పిటిషన్ వేస్తామని ఎస్‌బిఐ వర్గాలు తెలిపాయి. సుప్రీంకోర్టు ముందురోజే ఎస్‌బిఐకి అల్టిమేటమ్ ఇస్తూ 24గంటల్లోపు వివరాలను ఎన్నికల సంఘానికి అందచేయాలని, ఎన్నికల సంఘం కూడా ఆ బాండ్ల వివరాలను వెబ్‌సైట్‌లో ప్రకటించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతోపాటు బ్యాంకు ఆదేశాలు పాటించకుంటే కోర్టుధిక్కారం కింద పరిగణించాల్సి ఉంటుందని జస్టిస్ డివై చంద్రచూడ్‌తోకూడిన ధర్మాసనం వెల్లడించింది. ఉద్దేశ్యపూర్వకంగానే కోర్టు ఉత్తర్వులు అమలుచేయడంలేదని, కోర్టుధిక్కారం విచారణచేస్తామని హెచ్చరించారు. తొలుత జూన్30వ తేదీవరకూ గడువు కోరినప్పటికీ గత 26 రోజులుగా ఏంచేస్తున్నట్లని సుప్రీంకోర్టు తీవ్రంగా మందలించింది. బ్యాంకు కోరిన గడువు సార్వత్రిక ఎన్నికలు ముగిసేంత వరకూ కోరింది.

ఎస్బీఐ ముంబయి బ్రాంచ్‌లో ఉన్న సీల్డ్‌కవర్‌ను తెరిచి ఇవ్వడానికి ఇంత గడువు దేనికని 24 గంటల్లో అందచేయాలని హెచ్చరించడంతో బ్యాంకు కదలక తప్పలేదు. గతనెలలోనే సుప్రీంకోర్టు ఎన్నికల బాండ్ల వ్యవస్థ చట్టవిరుద్ధమని, రాజ్యాంగ వ్యతిరేకమని సమాచార హక్కును కూడా కూడా ఉల్లంఘిస్తోందని సుప్రీం బెంచ్ బాండ్ల వ్యవస్థను రద్దుచేయాలని తీర్పునిచ్చింది. అలాగే ఎస్‌బిఐ ఈ బాండ్ల వివరాలను ఈనెల 6వ తేదీలోపు ప్రకటించాలని కోరింది. ఎన్నికల సంఘం కూడా 13వ తేదీకల్లా వెబ్‌సైట్‌లో పొందుపరచాలని కోరింది.

# ఏకకాలంలో అసెంబ్లీ,లోక్‌సభ ఎన్నికలు జరగాలి

## జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికల సంఘానికి రాజకీయ పార్టీల విజ్ఞప్తి

**శ్రీనగర్, మార్చి 12:** జమ్ముకాశ్మీర్‌కేంద్ర పాలితప్రాంతంలో లోక్‌సభ ఎన్నికలు నిర్వహణకు సన్నద్ధతపై కేంద్ర ఎన్నికల సంఘంప్రతినిధిబృందం రాజకీయ పార్టీల అభిప్రాయాలను సేకరిస్తోంది. అసెంబ్లీతో కూడిన కేంద్ర పాలితప్రాంతంగా ఉన్న జమ్ముకాశ్మీర్‌లో ఇతర రాష్ట్రాలతోపాటే ఎన్నికలు నిర్వహించేందుకు సాధ్యాసాధ్యాలను ఎన్నికల కమిషనర్‌ప్రతినిధిబృందం పరిశీలనచేస్తోంది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్‌కుమార్, ఇతర ఎన్నికల అధికారులు శ్రీనగర్ ఇతర ప్రాంతాల్లో మూడోరోజులపాటు పర్యటించారు. నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపి, బిజెపి, సిపిఎం, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీఇతర అధికారులతో కూడా చర్చలుజరిపారు. ఎన్‌సీ నేత నాసిర్ అస్లామ్ వాని మాట్లాడుతూ ఎన్నికలసంఘం పర్యటనను స్వాగతించారు. లోక్‌సభతోపాటు అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధతపై చర్చించడం సంతోషకర పరిణామం అన్నారు. పదేళ్లుగా జమ్ముకాశ్మీర్‌ప్రజలు ప్రజాస్వామ్య హక్కులను నష్టపోతున్నారని, కమిషన్ తమ వాదనను ఎంతో ఓర్పుతో విన్నదన్నారు. పిడిపి నేత గులామ్ నబీ లోనే హంజూరా మాట్లాడుతూ తమ పార్టీ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించాలని కోరుతోందని అన్నారు. ఇదే అంశం ఎన్నికలసంఘానికి తెలిపినట్లు చెప్పారు. రాజకీయ పార్టీలతో సమావేశం తర్వాత ఎన్నికలసంఘం ప్రతినిధులు జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలతో సమగ్ర సమావేశం నిర్వహించారు. ఏర్పాట్లను సమీక్షించారు. ఆతర్వాత జమ్ముకాశ్మీర్ సిఇఒ పికె పోల్ ఇతర నోడల్ అధికారులు, రాష్ట్రపోలీస్ అధికారులతో చర్చలుజరిపారు. బుధవారం కూడా జమ్ములో ఇదేవిధంగా సమీక్షచేస్తారని ఎన్నికల సంఘం ప్రకటించింది. లోక్‌సభతోపాటే జమ్ముకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు కూడా నిర్వహించాలని కోరుతున్నట్లురాజకీయ పార్టీలు ఇప్పటికే పట్టుబడుతున్న తరుణంలోఎ న్నికలసంఘం పర్యటనప్రాధాన్యత సంతరించుకుంది.

## వారం - వర్జ్యం

తేది: 13-03-2024,బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
చవితి రా 1:26 , అశ్విని సా 6:24
వ,మ 02:45 -4:13, 2) వ తె 3:24-4:54
దు:మ 12:02 - 12:50,
శుభసమయం ఉ.7:40-8:00,
రాహుకాలం - మ . 12:00-1:30 వరకు

## వార్తాఫలం

**మేషం:** పనుల్లో జాప్యం జరిగినా పూర్తి చేస్తారు. దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు. వస్త్ర లాభం.

**వృషభ:** దూరప్రాంతాల నుంచి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది.ధనలాభం పొందుతారు.

**మిథునం:** అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు.మౌనంగా ఉండటం మంచిది. సంగీతం ఆకర్షిస్తుంది.

**కర్కాటకం:** సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు . పోటీ పరీక్షలో జాగ్రత్త అవసరం.

**సింహం:** మిత్రుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది.

**కన్య:** ముఖ్యమైన పనులు సకాలలో పూర్తి చేస్తారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**తుల :** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. కుటుంబ సభ్యులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**వృశ్చికం:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**ధనుస్సు:** సంతాన సమస్యల నుండి బయటపడతారు. కాంట్రాక్టులు పొందుతారు.

**మకరం :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. కాంట్రాక్టులు పొందుతారు.

**కుంభం:** ముఖ్యమైన వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. పోటీ పరీక్షలో జాగ్రత్త అవసరం.

**మీనం :** సంతానంతో కలిసి ఆనందంగా గడుపుతారు. కీళ్ల నొప్పులు బాధిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నీ ఓటు నీ భవిష్యత్తు.. ప్రజాస్వామ్యంలో ఓటే బలమైన ఆయుధం

## ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలి...

## కృషీవల కోకోనట్ ఫార్మర్స్, ప్రొడ్యూసర్స్ కంపెనీ చైర్మన్ వీరరాఘవులు



ఓటు విలువను తెలియజేస్తున్న కెసీఎఫ్‌పీ కంపెనీ చైర్మన్ వీరరాఘవులు

**అంబాజీపేట,మార్చి 12,ప్రభాతవార్త.** ప్రజాస్వామ్యంలో ఓటే బలమైన ఆయుధమని,ఓటు మన భవిష్యత్‌కు మంచి పునాదులు వేయడంతో పాటు,నీతివంతమైన నాయకులను ఎన్నుకునే అవకాశం కల్పిస్తుందని కృషీవల కోకోనట్ ఫార్మర్స్,ప్రొడ్యూసర్స్ కంపెనీ చైర్మన్ గణపతి వీరరాఘవులు అన్నారు.అంబాజీపేట కేసీఎఫ్‌పీ కంపెనీ కార్యాలయంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాలతో కార్మిక,పరిశ్రమలశాఖ సహకారంతో కృషీవల కోకోనట్ ఫార్మర్స్,ప్రొడ్యూసర్స్ కంపెనీ ఆద్వర్యంలో 'నీ ఓటు నీ భవిష్యత్.. ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం' అనే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కంపెనీ సీఈఓ అడ్డాల గోపాలకృష్ణ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా పరిశ్రమ కేంద్రం జనరల్ మేనేజరు పి.కె.పి.ప్రసాద్ మాట్లాడుతూ స్థానిక సంస్థల నుండి చట్టసభల వరకు మంచి వ్యక్తులను ఓటు ద్వారా ఎన్నుకునే అవకాశాన్ని ప్రజాస్వామ్యం మనకు కల్పించిం దన్నారు. ఓటుకు వెలకట్టి వక్రమార్గంలో చట్టసభలకు ఎన్నికైన వ్యక్తులు మనకు మంచి పరిపాలన అందించలేరన్నారు.ఓటును అమ్ము కుంటే మనల్ని మనమే అమ్ముకున్నట్లని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే తత్వాన్ని కోల్పో తామన్నారు. ఓటును వినియోగించుకోవడం ప్రతీ పౌరుని హక్కుఅని,అది అవకాశవాదులకు వరంగా మారకుండా చూసుకోవాల్సి భాద్యత మనందరిపై ఉందని ప్రసాద్ అన్నారు.తహశీల్దారు జె.విమలా కుమారి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉందని,18ఏళ్ళు నిండిన యువతకు ఓటు హక్కును కల్పించేందుకు పోలింగ్ బూత్‌ల వారీగా ప్రత్యేక క్యాంప్‌లను నిర్వహించామన్నారు.గ్రామీణ ప్రాంతాలలో 70 నుండి 80 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని,పట్టణ ప్రాంతాలలో నివాశముండే ఎక్కువశాతం విద్యావంతులు, ఉద్యోగులు,పారిశ్రామికవేత్తలు,వ్యాపారవేత్తలు పోలింగ్ దేను హాలీ డేగా వినియోగించు కుంటున్నారని, దాంతో పట్టణాలలో 50 శాతం ఓటింగ్ కూడా నమోదు కావడంలేదని పలువురు వక్తలు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సమాజానికి మంచి మార్గం చూపాల్సిన విద్యావంతులే ఓటింగ్‌కు దూరంగా ఉండడం ప్రజాస్వామ్యానికి మంచిదికాదన్నారు.ఓటు హక్కు వినియోగంను ఎక్కువశాతం మంది విద్యావంతులే దుర్వినియోగం పరుస్తున్నారని. వారికే అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి ఓటును వినియోగించుకునేలా చేయాలన్నారు. అనంతరం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ద్వారా ఓటు వేసే విదానాన్ని తహశీల్దారు విమలాకుమారి ట్రైల్‌రన్ నిర్వహించారు.కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్,వీవీఫ్యాడ్‌లు పని చేసే విదానాన్ని వివరించారు. పోలింగ్ బైత్‌లో ట్రైల్‌రన్ నిర్వహిస్తారని పోటీలో ఎంతమంది అభ్యర్థులుంటే అందరిచేతా ఒక్కొక్కరు 50 ఓట్లు వేయిస్తారని,అన్నీ సమానంగా వస్తేనే పోలింగ్ మొదలుపెడతారన్నారు.మన ఓటు ఏ గుర్తుపై వేసామో ఆ గుర్తు బ్యాలెట్ స్క్రీన్‌పై ఏడు సెకండ్ల పాటు కనిపిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట లేబర్ కమీషనర్ టి.నాగలక్ష్మి,కృషీవల కంపెనీ వైస్ చైర్మన్ దొంగ నాగేశ్వరరావు,డైరెక్టర్లు మాకిరెడ్డి వి.ఎన్.ఎస్.పూర్ణిమ,ఉప్పుగంటి బాస్కరరావు,అరిగెల బలరామమూర్తి,బొంతు గంగాధరరావు,నాగాబత్తుల వెంకట సుబ్బారావు, చిన్నం బాల విజయారావు,రవణం రాము, గూడాల ఫణి,సుంకర గణపతిరావు,క్రాప నాగ భూషణం, ఏడిద నాగబాబు,డిప్యూటీ తహశీల్దారు నాగ పద్మలక్ష్మి,వీఅర్వోలు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగించే వారిని చట్టం వదిలి పెట్టదు

## - ఏపి సిఎం జగన్



**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త:** ఆడబిడ్డల గౌరవ ప్రతిష్టలకు,మర్యాదలకు భంగం కలిగించే వారిని చట్టం వదిలిపెట్టదని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.సోషల్ మీడియా ట్రోలింగ్స్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న తెనాలికి చెందిన గీతాంజలి అంశం సీఎం జగన్ తీవ్రంగా స్పందించారు.గీతాంజలి ఇటీవల సీఎం జగన్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ద్వారా తమ కుటుంబానికి కలిగిన ప్రయోజనాన్ని వివరిస్తూ నేరుగా మీడియా సమావేశాల్లో మాట్లాడారు.దీంతో ఒక రాజకీయ పార్టీకి చెందిన సోషల్‌మీడియాకు చెందిన యువకులు నందిగామ,విజయవాడ కేంద్రాలుగా ఆమె అనుచిత పదజాలంతోను ,చిత్రాలతోను ట్రోలింగ్‌లు పెట్టారు.అత్యంత జుగూప్సకరంగా ఉన్న ఈ ట్రోలింగ్స్‌కు గీతాంజలి మానసిక క్షోభకు లోనయి ఆత్మహత్య చేసుకుంది.ఈ ఘటనపై అధికార పార్టీ నేతలు సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు.దాంతో ఆయన తీవ్రంగా స్పందించారు.కొంత భావోద్వేగానికి గురయ్యారు.ఈ ఘటన తనను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.ఈ ఘటనల్లో నిందితులను వదిలిపెట్టకూడదని పోలీసులను,సైబర్ క్రైమ్‌ను ఆదేశించారు.గీతాంజలి కుటుంబానికి ఆయన రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియో ప్రకటించారు.ఆమె కుటుంబానికి అండగా ఉంటామని వెల్లడించారు. ఈ ఘటనకు బాధ్యులను తక్షణం గుర్తించి అరెస్ట్ చేయాలన్నారు.

# తిరుమల సమాచారం

## తెప్పోత్సవాలకు ముస్తాబవుతున్న పుష్కరిణి

### - పటిష్టంగా తెప్ప నిర్మాణం - పలు ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,మార్చి 12ప్రభాతవార్త:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి వేసవి తాపం నుండి ఉపశమనం కోసం సాయం సంధ్యవేళ ఐదురోజులు తెప్పలపై విహరించడం ఆనవాయితీ. ఈనెల 20వతేదీ నుండి 24వతేదీ వరకు ఐదురోజులు జరిగే తెప్పోత్సవాల్లో రోజుకో ఉత్సవమూర్తి అలంకారంలో స్వామివారు తెప్పలపై అదిరోహించి పవిత్ర పుష్కరిణిలో విహరిస్తారు. ఐదురోజులు జరిగే తెప్పోత్సవాలులో మొదటిరోజు 20వతేదీ బుధవారం సాయంత్రం సీతాలక్ష్మణసమేత శ్రీరామ చంద్ర మూర్తిగా ఆలయం నుండి వెలుపలకు వచ్చి మాఢవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ ఊరేగుతూ పుష్కరిణిలోని తెప్పపై వేంచేపు చేస్తారు. ఇక్కడ ఆలయ అర్చకులు, జియ్యంగార్లు కర్పూర హారతులిచ్చి భక్తుల గోవిందనామస్మరణల మధ్య తెప్పను ముందుకు కదిలిస్తారు. తొలిరోజు మూడుచుట్లు పుష్కరిణిలో స్వామివారు తెప్పపై "లాహిరి లాహిరిలో" అంటూ విహరించి భక్తులను కటాక్షిస్తారు. రెండవరోజు 21వతేదీ గురువారం సాయంత్రం రుక్మిణీదేవి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవ మూర్తులు తెప్పపై అధిరోహిస్తారు. రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు పుష్కరిణి నీటిపై మూడుప్రదక్షిణలు చేస్తారు. మూడవ రోజు నుండి వరుసగా శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులు తెప్పపై విహరిస్తారు. మూడవరోజు నాలుగు ప్రదక్షణలు, నాల్గవరోజు ఐదు చుట్లు, చివరిరోజు 24వతేదీ ఆదివారం సాయంత్రం శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామివారు తెప్పపై వేంచేపుచేసి ఏడుచుట్లు పుష్కరిణిలో విహరిస్తూ భక్తులకు అభయమిస్తారు
. ఈ సందర్భంగా తిరుమల ఆలయంలో జరిగే ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలం కారసేవలను టిటిడి రద్దుచేసింది. కాగా తిరుమలలో మార్చి నెలలో జరగనున్న వార్షిక తెప్పోత్సవాలకు
సంబంధించి ఇప్పటికే ఆన్‌లైన్‌లో టిక్కెట్లు జారీ చేసింది. గృహస్థభక్తులు ఆయా రోజుల్లో తిరుమలకు చేరుకుని ఈ తెప్పోత్సవాల్లో పాల్గొనే భాగ్యం కల్పించారు.



# ప్రాణహాని ఉంది, రక్షణ కల్పించండి

## సిబిఐ కోర్టులో దస్తగిరి పిటిషన్

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి సీబీఐ కోర్టులో ప్రొటెక్షన్ పిటిషన్ దాఖలు చేసారు.తనకు ప్రాణ హానీ ఉందని,అందువలన రక్షణ కల్పించేలా ఆదేశాలు ఇవ్వాలని ఆయన తన పిటిషన్‌లో అభ్యర్దించారు,తన కుటుంబానికి ఏపీ సీఎం జగన్,ఆయన సతీమణి భారతీ, అవినాష్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి ,ఆయన కుమారుడు చైతన్యరెడ్డి నుంచి ప్రాణ హని ఉందని పిటిషన్ దాఖలు చేసారు.సీబీఐ కోర్టు విచారణ చేపట్ట నుంది. ఇక దస్తగిరే హైకోర్టులో అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దు చేయాలని మరో పిటిషన్ వేసారు.దస్తగిరి అప్రూవర్ పిటిషన్‌పై కోర్టులో వాదనలు ముగిసాయి. తనను నిందితునిగా కాకుండా సాక్షిగానే పరిగణించాలని పిటిషన్‌ను దస్తగిరి సీబీఐ కోర్టులో వేసారు. ఈ పిటిషన్‌ను విచారించిన సీబీఐ కోర్టు తీర్పు రిజర్వు చేసింది.

# ప్రతి ఉద్యోగి ఆరోగ్య సంరక్షణతో పాటు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత

## - జిజియూలో మెడ్ యునైటెడ్ ఆసుపత్రి ప్రారంభం

## - చైతన్య సంస్థల చైర్మన్ చైతన్య రాజు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 11, ప్రభాతవార్త :** తమ విద్యా సంస్థలలో పనిచేసే ప్రతీ ఉద్యోగి విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జిజియు)లో మెడ్ యునైటెడ్ ఆసుపత్రిని చైతన్య సంస్థల చైర్మన్ గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ఛాన్సలర్ కెవివి సత్యనారాయణ రాజు చైతన్య రాజు సోమవారం ప్రారంభించారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం గైట్ విద్యా సంస్థలో ప్రాంగణంలో జిజియు ప్రో ఛాన్సలర్‌లు కె.శశికిరణ్ వర్మ, కే.రవికిరణ్ వర్మ, గైట్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కె.లక్ష్మీ శశివర్మ పాల్గొన్న సమావేశంలో చైతన్య రాజు మాట్లాడుతూ ఆధునిక పరికరాలు అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు మెడ్ యునైటెడ్ ఆసుపత్రి బలం అని చెప్పారు. తమ సంస్థలో పనిచేస్తున్న ప్రతీ ఉద్యోగి ఆరోగ్య సంరక్షణతో పాటు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కూడా అధిక ప్రాధాన్యతనిస్తూ ఇక్కడ దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిజియు ఉద్యోగులు, విద్యార్థులు విద్యార్థులతో పాటు ఇతరులు కూడా ఈ ఆసుపత్రి సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అమలాపురంలోని కిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె.రవికిరణ్ వర్మ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ ప్రోత్సహించి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ప్రధాన ఉద్దేశ్యంగా ఈ యునైటెడ్ ఆసుపత్రిని ప్రారంభించినట్లు చెప్పారు. ఈ ఆసుపత్రిలో టెలి మెడిసిన్ సదుపాయం అందుబాటులోకి తెచ్చామన్నారు. రోగులు తమ ఆరోగ్య సమస్యలపై అనుభవజ్ఞులైన వైద్యుల సలహాలను టెలిమెడిసిన్ ద్వారా పొందవచ్చని చెప్పారు.భవిష్యత్తులో మరిన్ని వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని రవికిరణ్ వర్మ ప్రకటించారు. జిజియు ప్రో ఛాన్సలర్ శశికిరణ్ వర్మ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఎవరైనా అనుకోకుండా అనారోగ్యం బారిన పడితే ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం మేడ్ యునైటెడ్ ఆసుపత్రిని చైర్మన్ చైతన్య రాజు జనరల్ వార్డును, శశికిరణ్ వర్మ ఫార్మసీని, రవికిరణ్ వర్మ కన్సల్టేషన్ గదులను, డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ పిఎంఎంఎస్ శర్మ ప్రత్యేక గదులను డైరెక్టర్ టీవీ ప్రసాద్ ప్రారంభించారు.

# నేటి నుంచి హంపీ ఎక్స్‌ప్రెస్‌కు అనంతలో స్టాపింగ్

**గుంతకల్లు రైల్వే, మార్చి 12 ప్రభాతవార్త** తమ అవసరాలకై నిత్యం బెంగుళూరు, మైసూర్‌లకు రాకపోకలు సాగించే అనంతపురం వాసులకు/ప్రయాణికులకు సౌకర్యార్థం రైల్వే శాఖ, హుబ్లీ-మైసూర్-హుబ్లీల మధ్య తిరిగే నెంబర్ 16591/92 హంపి ఎక్స్‌ప్రెస రైలు సర్వీసులకు నేటి (ఈ నెల 13 బుధవారం) నుంచి అనంతపురం పట్టణంలో రెండు నిమిషాల పాటు ప్రయోగాత్మకంగా స్టాపింగ్ హాల్టింగ్ కల్పిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. హుబ్లీ నుంచి మైసూర్ వెళ్లే నెంబర్ 16591 హంపీ ఎక్స్‌ప్రెస్ అనంతపురంలో ప్రతిరోజు తెల్లవారుజామున 01-03/05 అనంతపురం నుంచి బయల్దేరి మైసూర్ వెళ్తుంది. తిరుగు ప్రయాణంలో మైసూరు నుంచి హుబ్లీ వెళ్లే న ఎంబర్ 16592 హంపి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి రోజు తెల్లవారు జామున 02-08/10లకు అనంతపురం నుంచి బయల్దేరి హుబ్లీ వెళ్తు ంది. కాగా మిగిలిన రైల్వే స్టేషన్ల వేళల్లో ఎలాంటి మార్పు లేదని రైల్వే వర్గాలు తెలిపాయి.

# ఆన్‌లైన్‌లో జూన్ నెల ఆర్జితసేవ టిక్కెట్లు

## -19న ఎలక్ట్రానిక్ డిప్,22న వర్చువల్‌గా పంపిణీ

**తిరుమల,మార్చి 12ప్రభాతవార్త:** శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న జూన్‌నెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జిత సేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. రానున్న జూన్ నెల ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో ఈనెల 19వతేదీ మంగళవారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తుండగా 21వతేదీ వరకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. ఇక ఆర్జిత సేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవల టిక్కెట్లు వర్చువల్ కోటా తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తోంది. ఇక ఆర్జితసేవల టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో, కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేయనుంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు, వసతి కల్పన అదేరోజు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు. వృద్ధులు దివ్యాంగులకు సంబంధించిన దర్శనాల కోటాను 23వతేదీ సాయంత్రం 3గంటలకు విడుదల చేస్తోంది.

# సామాన్యభక్తులకు తిరుపతిలోనే వసతి

## - నిర్మాణాల దిశగా అచ్యుతం, శ్రీపథం వసతి సముదాయాలు

**ప్రభాతవార్త, తిరుమల:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం ప్రతిరోజూ దేశవిదేశాల నుండి లక్షమందివరకు భక్తులు తరలివస్తున్నారు. వస్తున్న భక్తులకు వసతి సౌకర్యం మెరుగ్గా కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం కూడా అవసరమైన ప్రణాళికలు రూపొందించుకుంటోంది. ఆ దిశగా వసతి సముదాయాలు నిర్మించేందుకు వడివడిగా అడుగులేస్తోంది. శేషాచలం కొండల్లో సప్తగిరులపై ఇక నూతన నిర్మాణాలు,భవనాల కట్టడాలు నిర్మించడం నిషేధం విధించిన నేపథ్యంలో తిరుపతిలో భక్తులకు అధునాతన సౌకర్యాలతో చక్కటి వసతి కల్పించేందుకు ముందుకు వచ్చింది. ఇందుకోసం తిరుపతి రైల్వేస్టేషన్‌కు ఆనుకునే ఉన్న టిటిడి ఉచితసత్రాలు గోవిందరాజస్వామి, కోదండరామస్వామి సత్రాల భవనాలను పూర్తిగా పడగొట్టి వాటి స్థానంలో సుమారు 400కోట్ల రూపాయలతో అచ్యుతం, శ్రీపథం వసతి సముదాయాలను నిర్మించాలని ఆలోచన చేశారు. దీనిపై టిటిడి ధర్మకర్తలమండలి సమావేశంలోనూ కీలకంగా చర్చించి ఆమోదించారు. తిరుపతిలో ఈ సత్రాలు ఎప్పుడో 70సంవత్సరాల క్రిందట నిర్మించడంతో పాతవి కావడం, కొన్ని గదులు, ప్రాంతం బాగా దెబ్బతినడంతో ఆ స్థానంలో కొత్తవి నిర్మించేందుకు టిటిడి సుముఖత చూపింది. ఒకేచోట దాదాపు 8వేలమంది భక్తులకు వసతి కల్పించేందుకు వసతిసముదాయాలు నిర్మించడం నిజంగా భక్తులకు వసతి కొరత తీరుతుందని భావిస్తున్నారు. పాతసత్రాలను పడగొట్టే పనులు మొదలయ్యాయి. త్వరగా పాతభవనాలను పడగొట్టి కొత్తవసతి సముదాయాల నిర్మాణాలకు పనులు చేపట్టే దిశగా కార్యాచరణ మొదలైంది.

**- రెండు బ్లాక్‌లుగా అచ్యుతం,శ్రీపథం:** తిరుపతిలో టిటిడి నిర్మించనున్న అచ్యుతం,శ్రీపథం వసతి సముదాయాలను రెండు బ్లాక్‌లుగా ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. 7.04లక్షల చదరపు అడుగుల స్థలంలో 8 అంతస్థులతో నిర్మాణం చేపట్టనున్న వసతిసముదాయాల్లో మొదటి బ్లాక్‌లో రిసెప్షన్ కౌంటర్లు, ఎస్ఎస్‌డి టోకెన్ల కౌంటర్లు, రెండు రెస్టారెంట్లు, అన్నప్రసాదం ,యాత్రికులకు డార్మిటరీలు, సూట్‌గదులు, 540గదులు వరకు ఉండనున్నాయి. రెండవ బ్లాక్‌లోనూ ఇదే తరహాలో నిర్మాణం కానుంది. దాదాపు 8,200మంది నిర్మాణాలు చేపట్టనున్నారు.

# కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో వచ్చే విద్యాసంవత్సరానికి దరఖాస్తుల స్వీకరణ

**విజయవాడ.మార్చి12,ప్రభాతవార్త:** ఏపీలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 352 కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో(కేజీబీవీ) 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు గాను దరఖాస్తులు మొదలయ్యాయి. 6,11వ తరగతుల్లో కొత్తగా ప్రవేశాలు,7,889 తరగతుల్లో మిగిలిన సీట్లను భర్తీ చేసేందుకు మార్చి12 నుంచి ఏప్రిల్ 11 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. అనాథలు,బడిబయట పిల్లలు, డ్రాపౌట్స్ (మధ్యలో బడిని మానివేసిన పిల్లలు).పేద, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు,కేజీబీవీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో అప్లికేషన్లు స్వీకరిస్తారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.2 లక్షలు,పట్టణ ప్రాంతాల్లో రూ.1.4లక్షలు మించరాదు. మార్చి12 నుంచి ఏప్రిల్11 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆరు, ఏడు,ఎనిమిది,తొమ్మిదో తరగతుల విద్యార్థుల సెలక్షన్ జాబితా ఏప్రిల్15 నాటికి సిద్ధమవుతుంది. ఏప్రిల్ 16 నుంచి 18 వరకు వెరిఫికేషన్ చేసి, ఏప్రిల్ 19న జాబితాను విడుదల చేస్తారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్‌లో సమాచారం ఇస్తారు. ఏప్రిల్ 19 నుంచి 24 వరకు సంబంధిత కేజీబీవీల్లో ప్రిన్సిపాళ్ళ సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేస్తారు.

# బంధుగణానికి శివపార్వతుల వీడ్కోలు

## - గిరిప్రదక్షిణకు పోటెత్తిన భక్తజనం



గిరిప్రదక్షిణకు వెళుతున్న స్వామి అమ్మవార్లు, పాల్గొన్న నాయకులు

**శ్రీకాళహస్తి, మార్చి 12 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం గిరిప్రదక్షిణ భక్తిశ్రద్ధలతో జరిగింది. ధర్మకర్తల మండలి నియామకం రెండవసారి కూడా జరిగింది. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులతో కలసి నడుస్తుండగా సభ్యులుగా నియమించి పంతులు నాలుగుమాడావీధుల్లో రోడ్డుపై పూలు చల్లుకుంటూ ముందుకు సాగారు.

**పరవశించిన కైలాసగిరులు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిసు ్తన్న శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబందించి మంగళవారం ముక్కంటీశుడు తన కళ్యాణానికి పిలుచుకోని వచ్చిన కైలాసగిరుల్లోని ముక్కోటిదేవతలను మళ్ళీ వదిలిపెట్టడానికి గిరిప్రదక్షిణ నిర్వహించారు.సంక్రాంతి సందర్భంగా కనుమపండుగ రోజు నిర్వహించే కైలాసగిరి ప్రదక్షిణను స్వామిఅమ్మవార్ల కళ్యాణానికి పిలుపుగా అభివర్ణించారు.అలాగే శివరాత్రి తరువాత గిరిప్రదక్షిణను వివాహానికి వచ్చిన దేవతలను మళ్ళీ తీసుకెళ్ళి వదిలి పెట్టడమని అంటారు. ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను ఎంతో ముచ్చటగా అలంకరించి రుద్రాక్ష పల్లకిలో ప్రతిష్ఠించారు. బోయిలు మోసుకుంటు,మేళాతాళాలు,తప్పెట్ల మోతతో గిరిప్రదక్షిణ ప్రారంభించారు.స్వామి అమ్మవార్లను ఎంతో చక్కగా అలంకరించారు. ఉత్సవాల్లో ప్రత్యేకాకర్షణ గిరిప్రదక్షిణం.ఈ ఉత్సవానికి పట్టణానికి చెందిన పలువురు హాజరౌతారు.సుమారు21 కిలోమీటర్లు దూరం నడిచి వెళ్ళే ఉత్సవానికి వేలాది మంది హాజరౌతారు. మనిషికి నడక ఎంతో ముఖ్య మంటారు. ఈ నేపథ్యం లో స్వామి అమ్మ వార్లతో కొం దరు ముందు గానే మరి కొందరు కొండ చుట్టు సాగి స్తారు. ఇలా ఉదయం బయలుదేరి సాయంత్రం వరకు కొండల్లోని కోనల్లో గడుపుతూ వస్తారు. ముఖ్యంగా కొండచుట్టులో వేయిలింగాల కోన, దక్షిణకాళిమాత ఆలయానికి సంబందించి విశిష్టత ఉంది. కొండకోనల్లో గాలి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తోందంటారు.ఈ ప్రదక్షిణంలో స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆయన కుటుంబసభ్యులు,ఆలయ కార్యనిర్వహాణాధికారి ఎస్.వి.నాగేశ్వరరావు, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, సూపరింటెండెంట్ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, విజయసారధి, సుదర్శనం నాయుడు, ఉభయదారులు బియ్యపు మధుసూధనరెడ్డి దంపతులు పాల్గొన్నారు. సాయంత్రం వరకు గిరిప్రదక్షిణం సాగి రాత్రి శ్రీకాళహస్తి చేరుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం గిరిప్రదక్షిణం జరిగింది.ఈ సందర్భంగా అంజూరు వారి మండపం వద్ద ప్రతి ఏడాది మాతయ్య భక్తులకు బోయిలకు భోజనాలు చేశారు.

# మూడు పార్టీల నేతలు సమన్వయంతో పనిచేయాలి

## టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

**కుప్పం, మార్చి 12 ప్రభాతవార్త** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా, జనసేన, బిజెపి పార్టీలు కూటమిగా పోటీ చేస్తాయని ఎన్నికల కోసం మూడు పార్టీల నేతలు సమన్వయంతో ఎన్నికల్లో విజయానికి పని చేయాలని తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు సూచించారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు సుమారు 36వేలమందితో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ లో మాట్లాడారు. తెదేపా,జనసేన, బిజెపి ప్రభుత్వం అధికారంలో రాగానే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాల గురించి మరింత విస్తృత ప్రచారం చేయాలని చంద్రబాబు పార్టీ శ్రేణులను ఆదేశించారు. ప్రజల్లో ఈ పథకాలపై ఎలాంటి స్పందన వస్తోందని అడిగి తెలుసుకున్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.451 టు 456/ఎటిఒ/2023-24, తేది: 11.03.2024
ఏలూరు జిల్లాలోని 10%SA, GGMP, 15th FC Grants మంజూరు కాబడిన 6 పనులకు అంచనా విలువ: రూ.45.00 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. ఇ-మార్కెట్‌లో టెండర్ డాక్యుమెంట్ల లభ్యత : 16.03.2024 నుండి. తదుపరి వివరాలను www.apeprocurement.gov.in లో పొందవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీర్, పి.ఆర్.పి.ఐ.యు డివిజన్, ఏలూరు.
DIPR.No. 13454/CL/Advt/1/1/2022-23 తేదీ: 12.03.2024




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
నిట్ నెం. 35/టి.ఒ/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 7.03.2024
పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పట్టణం నందు 14 కోర్టుల సముదాయం నిర్మాణం కొరకు ప్రాజెక్ట్ నివేదిక తయారు చేయుట కొరకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. అంచనా విలువ : రూ.50.00 లక్షలు. టెండరు షెడ్యూళ్లను తేది: 14.03.2024, మ.3.00గం. నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. తదుపరి వివరాలను http://tender.apeprocurement.gov.in లో చూడవచ్చును.
సం/-. పర్యవేక్షక ఇంజనీరు (ర.భ), ఏలూరు సర్కిల్, ఏలూరు.
DIPR.No. 13442/CL/Advt/1/1/2022-23 తేదీ: 12.03.2024



శ్రీ అంకాలమ్మ దేవాలయం
గోనుమూకులపల్లి (గ్రా), వి.యన్.పల్లి (మం), కడప జిల్లా.
e-Procurement Tender
NIT NO. P/COE/312/2024-8 Dt: 26.02.2024
దేవాలయ పున: నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు : ధర్మకర్త


# రైల్వే అభివృద్ధే కేంద్ర సర్కార్ లక్ష్యం

## - రూ.85 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులకు శంకు స్థాపనలు.. ప్రారంభోత్సవాలు..



గుంతకల్లులో జరిగిన వందేభారత్ రైళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం

**గుంతకల్లు రైల్వే, మార్చి 12 ప్రభాతవార్త** భారతీయ రైల్వేల అభివృద్ధే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని వక్తలు పేర్కొన్నారు. కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ పశ్చిమ రైల్వేలోని అహ్మదాబాద్ కేంద్రం ను ంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వర్చువల్ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి పనులను ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపనలు చేయడంతోపాటు వివిధ ప్రాంతాలలో తాజాగా ప్రవేశ పెట్టిన పది వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ గంగాభవాని, అదనపు డిఆర్ఎం సుధాకర్, రైల్వే ఉన్నతాధికారులు వంగాచార్యులు, వీరయ్య, వైపి సింగ్, క్యాప్టల్ అరోరా, రామస్వామి, ప్రిన్సిపాల్ మధుసూధన్‌రావు, బి.ఎస్.మిశ్రా, మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు వనగొంది విజయలక్ష్మి, బిజేపి నేతలు విశ్వనాథ్, బండారు క్రిష్ణమూర్తి, పసుపుల హరినాథ్, వనగొంది కిరణ్, గుర్రం సూర్య నారాయణ, మంజుల వెంకటేష్, రంగన్న, కేశన్న ప్రభుతులు మాట్లాడుతూ.. 2004-14 దశాబ్ద కాలంలో రైల్వే అభివృద్ధిని, 2014-24 దశాబ్దాలకాలంలో రైల్వే శాఖ సాధించిన అభివృద్ధిని, పురోగతిని విశ్లేషించాల్సిన పరిశీలించవలసిన అవసరం ఉందన్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను దేశ వ్యాప్తంగా ప్రవేశ పెడుతున్నా మన్నారు.

వార్త

రేపటి భయాలను గురించి విచారిస్తూ కూచుంటే ఈనాటి ఆనందాలు చేజారిపోతాయి.

-డబ్ల్యు.ఎమర్సన్

# కాందీశీకులకు మేలు!

మేం ఏం చెపుతామో అదే చేస్తాం. నాలుగేళ్లలో మేం ఇచ్చిన హామీల్లో మూడు అమలుచేసాం అన్నట్లుగాఉంది ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వ ధోరణులు. ప్రతిష్టాత్మకంగా అయోధ్యలో రామమందిర నిర్మాణం ఒకటి అయితే జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే 370వ అధికరణం రద్దు రెండోది. ఇక మూడోది పౌరసత్వ సవరణ చట్టం అమలుకు తెస్తామని ప్రకటించిన ఎన్డీయే పాలకులు ఎన్నికలకుముందు హఠాత్తుగా అమలుకు తెచ్చారు. ఈవారంలోనే ఇందుకు సంబంధించిన గజిట్‌ను కూడా విడుదలచేసారు. 2014కు ముందు నివసించిన పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్‌ల నుంచి వలసవచ్చిన ముస్లిమేతర ప్రజలకోసం ఈ సవరణ చట్టాన్ని ఎన్నికలముందు అమలుకు తీసుకురావడం వెనుక రాజకీయ ప్రయోజనాలే ఉన్నాయని ప్రత్యేకించి చెప్పాల్సి నపనిలేదు. అబ్ కీబార్ చార్‌సౌపార్ అన్న నినాదంతో ముందుకు పోతున్న ఎన్డీయే కూటమికి ఈ చట్టం అంతో ఇంతో మేలు చేస్తుందని నిస్సందేహంగా చెప్పాలి. పార్లమెంటులో ఆమోదం పొంది నాలుగేళ్లుగా మూలన పడి ఉన్న ఈ చట్టాన్ని హడావిడిగా ఇప్పుడు అమలుకు తెచ్చింది. ఈప్రకారం ఈమూడు దేశాలనుంచి వలసవచ్చి భారత్‌లో స్థిరపడిన కాందీశీకులకు భారత పౌరసత్వం లభిస్తుంది. అదికూడా ఆన్‌లైన్‌ప్రక్రియ సత్వరమే జారీ చేసేవిధంగా ఏర్పాట్లు పూర్తిచేసింది. దీనివల్ల అధికారంలోని బిజెపి కూటమికి మరింతగా లాభంచేకూరుతుందని విశ్వసిస్తోంది. అక్రమ వలసలు కట్టడిచేయడంతోపాటు సుదీర్ఘకాలంగా ఇక్కడే స్థిరనివాసం ఏర్పాటుచేసుకుని జీవిస్తున్న ముస్లిమేతరులు అంటే హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీలు, క్రైస్తవులకు నివాస అర్హతను కల్పిస్తోంది. వారు ఇకపై భారత పౌరసత్వం లభించడం వల్ల దేశంలో ఎక్కడికైనా రాకపోకలు సాగించుకోవచ్చు. ఆస్తులు కొనుగోలు చేసుకోవచ్చు. భారత్‌లో తప్ప మరెక్కడా ఆశ్రయం లభించనివారికి ఈచట్టం రక్షణ కల్పిస్తున్నట్లు కేంద్రం చెపుతూ వస్తోంది. వాస్తవానికి ఈ పౌరసత్వ సవరణ చట్టం 2019లోనే అమలుకు తీసుకురావాలని భావించారు. పెద్దఎత్తున నిరసనలు పెల్లుబికాయి. బిజెపియేతర రాష్ట్రాల్లోని అధికార పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో అయితే పౌరసత్వ సవరణ బిల్లు, జనాభా రిజిస్టరు, జాతీయ పౌరపట్టికలను కూడా నిలిపివేసాయి. భారీఎత్తున నిరసనలు పెల్లుబికి రావడం, పైగా కరోనా మహమ్మారి దేశాన్ని అతలాకుతలం చేసినతరుణం కావడంతో అప్పట్లో ఈ బిల్లును అమలుకు తీసుకురాలేదు. నాలుగేళ్లగా పెండింగ్‌లోనే ఉంది. ఎన్నికల ముందు ఒక్కసారిగా భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం అమలులోకి తీసుకురావడం వెనుక ఓటుబ్యాంకు పెంచుకోడానికేనని విపక్షాలు పెద్ద ఎత్తున నిరసన తెలుపుతున్నా, మేం ఒకటి చెప్పామంటే అదిచేసి చూపిస్తాం అన్నట్లుగా బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే సర్కారు అమలుకు తెచ్చింది. ఈదేశాల్లోని పౌరులు తమ దేశరాయబార కార్యాలయం నుంచి ఏదేని ధృవపత్రం. ఆదేశంలో జీవించిన పౌరులుగా ఏ ఒక్కపత్రం ఉన్నా సరిపోతుంది. దశాబ్దాలుగా భారత్‌లో స్థిరనివాసం ఏర్పరుచుకున్నట్లుగా ధృవీకరణ పత్రం ఉన్నా వారికి భారతీయ పౌరసత్వం లభిస్తుంది. కొత్తచట్టాన్ని ఒకసారి పరిశీలిస్తే పైనపేర్కొన్న మతాలవారు చట్టవ్యతిరేక వలస దారులుగా గుర్తించరు. అంతేకాకుండా భారతపౌరులుగా గుర్తించేందుకు వీలుగా వారిని 1946 విదేశీయుల చట్టం, 1920నాటి పాస్‌పోర్టు చట్టాలనుంచి మినహాయించారు. కొత్తగా తెచ్చిన సవరణ చట్టంప్రకారం చూస్తే వారికి దేశంలోని పౌరసత్వం ఇచ్చేందుకు 30జిల్లాల కలెక్టర్లు, తొమ్మిదిరాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులకు అధికారాలు ఉన్నాయి.అస్సాం, పశ్చిమబెంగాల్‌లలో పరిస్థితుల దృష్ట్యా అక్కడ అధికారాలు ఇవ్వలేదు. కాగా ఈదరఖాస్తులపై నిర్ణయాధికారం మాత్రం జనాభా గణనవిభాగం డైరెక్టర్‌కే ఉంటాయి. వలసదారులకోసం తెచ్చిన ప్రత్యేక చట్టంగా చెపుతున్న ఈ చట్టంలో ఇప్పటివరకూ 11 ఏళ్లపాటు స్థిరనివాసం ఉండాలి. ఇప్పుడు ఈమూడు దేశాలకు ఈ నిబంధనను కూడా సడలించి ఐదేళ్లకు కుదించారు.ఒకసారి పౌరసత్వం మంజూరైన తర్వాత అక్రమవలస దారులుగా వారిపై నమోదైన కేసులన్నింటినీ రద్దు చేస్తారు. రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూలులో చేర్చిన అస్సాం మేఘాలయ, మిజోరమ్, త్రిపుర రాష్ట్రాల్లోని గిరిజన ప్రాంతాలు, బెంగాల్ ఈశాన్య సరిహద్దు నియంత్రణ 1973 చట్టం కింద నోటిఫైచేసిన ఇన్నర్‌లైన్‌కు ఈ సిఎఎను వర్తింప చేయబోమని ముందే ప్రకటించినా ఈప్రాంతాల్లో నిరసనలు మాత్రం తగ్గడంలేదు. ప్రత్యేకించి ముస్లిమేతర శరణార్థులు ఈ చట్టం అమలుపై హర్షం వ్యక్తం చేస్తున్న ప్పటికీ ముస్లిం వర్గాల్లో మాత్రం తీవ్ర నిరసన వ్యతిరేకత వెల్లడవుతుందన్నది నిర్వివాదాంశం. ఎంతభారీ బందోబస్తు ఏర్పాటు చేసినా ఈశాన్యంలోని రాష్ట్రాల్లో సిఎఎ ప్రతుల్ని కాల్చివేసిన సంఘటనలు ఉన్నాయి. హర్తాళ్ పాటించేందుకు బిజెపి పాలిత రాష్ట్రాల్లో కూడా విపక్షాలు సిద్ధం అవుతున్నాయి. కేవలం ముస్లిమేతర వర్గాలకోసం మాత్రమే తెచ్చిన ఈచట్టంపై కొన్ని వర్గాలు ఇప్పటికీ ఆగ్రహంతోనే ఉన్నాయి. ఈ మూడు దేశాల నుంచి స్వాతంత్రోద్యమ కాలం నుంచే వలసవచ్చిన ముస్లిం జనాభా పరిస్థితి ఏమిటన్నది వారు ప్రశ్నిస్తున్నారు. మూడుదేశాల్లోని ముస్లిం కాందీశీకులకు కూడా ఈ చట్టాన్ని వర్తింపచేస్తే ఎన్డీయేకు వచ్చిన నష్టమేమిటన్న ప్రశ్నలకు ఇప్పుడు కేంద్రమే జవాబుదారీ అవుతుంది.



సంపదకి అహంకారం తోడైతే అన్ని దుర్గుణాలూ వరుసగా, ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితం మనిషి నాశనమే.

గోల్డ్‌స్మిత్



సోమరిలా, బలహీనంగా నూరేళ్ల బతకడం కన్నా దృఢసంకల్పంతో కొద్ది కాలమైనా జీవించడం ఉత్తమం.

అరిస్టాటిల్

# ప్రజావాక్కు



### నమ్మకంపై దెబ్బ

ఎన్నికల ముంగిట్లో ఎన్నికల కమిషనర్ అరుణ్‌గోయల్ తన పదవికి రాజీనామా చేయడంఆశ్చర్యకరం. ఇంకా మూడేళ్ల పదవీకాలం ఉండగా మున్ముందు ప్రధాన ఎన్నికల అధికారిగా అయ్యే అవకాశం ఉండగా హఠాత్తుగా ఆయన వ్యక్తిగతకారణాలు చెప్పిరాజీనామా చేయడం అనుమానాస్పదం.ఇంకోవారంలో సాధారణ ఎన్నికలప్రక్రియ ప్రకటించబడుతున్న వేళ ముగ్గురు సభ్యుల కమిషన్‌లో ఒక్కరే మిగలడంఅసాధారణం.ఎన్నికల సన్నాహాలు ఊపందుకున్నాయి.ఇప్పుడు కొత్తగా ఇద్దరు సభ్యులుఎంపిక కావాలి. ఇద్దర్నీ ప్రభుత్వమే ఎన్నుకున్నట్ట వు తుంది. ఎందుకంటే ఆ ప్రక్రియలో న్యాయమూర్తి పాత్రను తొలగించి ప్రధాని, మరో కేంద్ర మంత్రి, ప్రతి పక్ష నాయకుడు ఉండేలా పార్లమెంటు చట్టం చేసింది. ముగ్గురు సెలక్టర్లలో ఇద్దరు అధికార పార్టీ వారే కనుక వారి మాట నెగ్గుతుంది.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరంజిల్లా

### పివి కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయాలి

కేంద్ర ప్రభుత్వం ఒక మహామేధావి, దేశ ఆర్థిక సంస్కరణల ఆద్యుడు మాజీ ప్రధాని పివి నరసింహారావుకు భారతరత్న పురస్కారంఇచ్చి అపూర్వంగా గౌరవించడం అత్యంత సంతోషదాయకం. ఇదేవిధంగా మన రాష్ట్రప్రభుత్వం ఆ తత్వవేత్త కాంస్య విగ్రహాలను డాక్టర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ఆవరణలో శాసనసభ భవన ప్రాంగణంలో ఏర్పాటు చేసి గౌరవించాలి. బహుభాషావేత్త పివిని గౌరవించడం అంటే తెలంగాణముద్దుబిడ్డను మనమే గౌరవించుకోవడమే. ఈ విగ్రహాలు ఏర్పాటు చేయడం ద్వారా భవిష్యత్ తరానికి ఎల్లవేళలా గుర్తుగా ఉంటుంది. పి.వి కాంస్య విగ్రహాలను ట్యాంక్‌బండ్‌తోపాటు అన్నిజిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో కూడా ఏర్పాటు చేయాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, పాతబోయిన పల్లి

### అభివృద్ధి అంటే ఓటుబ్యాంకు కాదు

అభివృద్ధి అంటే ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మనుషులను కుల,మత,ప్రాంతాలవారీగా విభజించడం కాదు. లేనివాళ్లకు ఇవ్వడం, ఉన్నవాళ్ల దగ్గర పన్నులు వసూలు చేయడం.కులాలుగా విభజించి, వారి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ప్రజలను విభజించి పరిపాలించడం బ్రిటిషువారి నైజం. ముందుగా విద్య,వైద్య, గృహ, సదుపాయాలు కల్పించడం ముఖ్యం.

-వి.వివేక్, విశాఖపట్నం

### వడ్డీల తగ్గింపుతో ద్రవ్యోల్బణం తగ్గదు

కేంద్రప్రభుత్వం ద్రవ్యోల్బణం పెరిగినప్పుడల్లా ధరల నియంత్రణ చర్యలు చేపట్టకుండా ఉరుము ఉరిమి మంగళం మీద పడినట్టు తరచుగా బ్యాంకు,పోస్టాఫీసుల్లో సామాన్యులు దాచుకున్న డిపాజిట్లపై ఇచ్చేవడ్డీలను తగ్గిస్తుంది. ఫలితంగా పెరిగిపోతున్న ధరలు,జీవన వ్యయంతో సతమతం అవుతున్న వీరికి మూలిగే నక్కమీద తాడిపండు పడినట్లుడిపాజిట్లపై తగ్గుతున్న ఆదాయం వల్ల మరొక నష్టం. అసలు ఈ ప్రభుత్వ సంస్థల్లో డబ్బుదాచుకునే వారిలో అత్యధిక శాతం ఎటువంటి ఆదాయం లేని, వ్యాపార వ్యవహారాలు తెలియని, స్థిరమైన ఆదాయం లేని సామాన్యులు,ప్రభుత్వ సంస్థల్లో రిటైరైన వారు,స్వచ్ఛంద పదవీ విరమణలు చేసిన పెన్షన్ సౌకర్యం లేని లక్షలాది మంది సీనియర్ సిటిజన్స్ ఉన్నారు. కనుక అటువంటివి నియంత్రించి, పొదు పుచేసుకునే వారిడిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచాలి.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

### ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టాలి

వాతావరణంలో జరుగుతున్న విపరీతమైన మార్పుల కారణంగా కొన్నిదేశాల్లో తుఫానులు, కొన్నిదేశాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి.భూమండల ఉష్ణతాపం ప్రమాదకర స్థాయిని దాటిపోయి కొద్ది సంవత్సరాల తర్వాత భూగర్భజలాలు ప్రమాదకర స్థాయికి పడిపోతాయని అంచనా వేస్తున్నారు. ముందస్తు ప్రణాళికలు కరవైదప్పిక అయినప్పుడు బావితవ్వుకునే సంస్కృతి పెరిగి వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోలేక భూగర్భజలాల కోసం వంద అడుగులపైన బోర్లు తవ్వినా గుక్కెడు నీటి లభ్యత లేక, సాగునీటికి అవకాశమేలేక చాలాచోట్ల రైతులు క్రాప్ హాలిడేలు ప్రకటిస్తున్నారు, సామాన్యులు కిలోమీటర్ల కొద్దీ దూరంవెళ్లి తెచ్చుకుంటున్నారు. నీటిపొదుపు గురించి ప్రజలందరికి స్పష్టమైన అవగాహన కల్పించాలి. నీటి వృథాను అరికట్టాలి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### ఎవరికి ఏదీ శాశ్వతం కాదు

కొన్ని ప్రభుత్వాలు తమపాలనాకాలంలో ఎడతెగని అప్పులు చేసి, ఎడాపెడా అక్రమార్జనలను చేసి, ఎన్నికల్లో పంచేసి మళ్లీ తామే రాజ్యాలు ఏలాలనే వ్యర్థ ప్రయత్నాలు చేస్తూ ప్రజలను గుడ్డి, చెవిటి వారిలా అంచనాలు వేస్తుంటారు. నేటి ఏలికల కన్నా ప్రజలు తెలివిగా ఆలోచిస్తున్నారు. ఎవరికి ఏదీ శాశ్వతం కాదని చాలా మంది తెలియదు. కనుక ప్రభుత్వాలు మనుగడ సాగించాలంటే ప్రజా సమస్యలను ముందుగా పరిష్కరించాలి.

-ఆర్.కె. మూర్తి, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 'నిధుల అవినీతి'కి కళ్లెం వేయలేమా?

**కార్పొరేట్ చందాలపై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతించదగిన పరిణామమే అయితే అసలు సమస్య ఎన్నికల వ్యయం, దాని వెనుక ఉండేటటు వంటి అవినీతి, వ్యక్తిగత చందాల ద్వారా అవినీతి జరగదనే గ్యారంటీ ఏమీ ఉండదనేది వాస్తవం. ఎన్నికల వ్యయం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయి, రాజకీయ పార్టీలు కార్య కర్తల చందాల మీద మాత్రమే ఆధారపడే రోజులు ఎప్పుడో పోయాయి. అదే విధంగా ఓటర్లందరూ విద్యావంతులై, అవినీతి గురించి చైతన్యం కలిగిన వారైతే పరిస్థితి వేరేగా ఉంటుంది.అటు అవినీతికి కళెం పడుతుంది. ఇటు ఎన్నికల వ్యయం తగ్గిపోతుంది. కానీ ప్రస్తుత నేపథ్యంలో అవినీతికి దారి తీసే లొసుగులను చక్కదిద్దడం తక్షణావసరం.**



డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

సమయం దాటినా ఈరోజువరకు ఎస్‌బిఐపై ఎలక్టోరల్ బాండ్ల వివరాలు అందించనందుకు 'ధిక్కార చర్యలు' తీసుకోవాలని కోరుతూ ఎన్జీవోస్ అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్ అండ్ కామన్ కాజ్ ప్రత్యేక పటిషన్‌ను దాఖలు చేసింది. దాఖలైన ఈ ప్రత్యేక పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఎలక్టోరల్ బాండ్ వివరాలను వెల్లడించడానికి మార్చి 4న ఎస్బిఐ వివిధ వనరుల నుండి డేటాను తిరిగి పొందడం, క్రాస్ రిఫరెన్స్ చేయడంలో సమయం తీసుకునే ప్రక్రియను ఉటంకిస్తూ ఎన్‌క్యాష్ చేసిన ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించడానికి జూన్ 30 వరకు పొడిగింపు కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అయితే ఎలక్టోరల్ బాండ్‌ల విషయమై గత 26 రోజుల్లో మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?అని నిలదీసింది. మార్చి 12న పనివేళలు ముగిసేలోగా ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించాల్సిందేనని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను సుప్రీంకోర్టు ఆదేశించింది. అలాగే మార్చి 15సాయంత్రం 5 గంటలలోపు సమాచారాన్ని తన అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచాలని కూడా సుప్రీంకోర్టు ఎలక్షన్ కమిషన్(ఈసి)ని కోరింది.ఎస్‌బిఐ సీల్డ్ కవర్‌ను తెరిచి, వివరాలను క్రోడీకరించి ఎన్నికల కమిషన్‌కు సమాచారం అందించాలి' అని న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, బిఆర్ గవాయ్, జెబి పార్దివాలా,మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. లేకపోతే కోర్టు ధిక్కారంగా పరిగణించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎస్బిఐని హెచ్చరించింది. నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అత్యుత్సాహంతో అమలు చేసిన ఎన్నికల బాండ్ల పథకంపై సుప్రీం కోర్టు కొరడా ఝుళిపించింది. ఆ పథకం రాజ్యాంగ విరుద్ధమని 15 ఫిబ్రవరి 2024న చారిత్రాత్మకమైన తీర్పును వెలువరించింది. ఈ పథకం సమాచార హక్కును ఉల్లంఘిస్తున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ఐదుగురు సభ్యులుగల రాజ్యాంగ ధర్మాసనం ఏకాభిప్రాయ తీర్పులో స్పష్టం చేసింది.. ఈ కేసులో ప్రధానంగా రెండు అంశాలు ఉన్నాయి. కార్పొరేట్లు రాజకీయ పార్టీలకు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా 'స్వచ్ఛందంగా' చెల్లించే చందాల సమాచారం గోప్యంగా ఉంచటం చెందుతుందా? తదనుగుణంగా ప్రజాప్రాతినిధ్య చట్టానికి, ఆదాయపు పన్ను చట్టానికి,కంపెనీల చట్టానికి చేసిన సవరణలు చెల్లుబాటు అవుతాయా? అనేది మొదటిది. ఇక రెండోది కార్పొరేట్లు రాజకీయ పార్టీలకు 'అపరిమితమైన' చందాలు సమర్పించుకోవడానికి సంబంధించి కంపెనీల చట్టానికి చేసిన మరోసవరణ రాజ్యాంగ బద్ధత గురించి, రెండు అంశాల్లోనూ పథకానికి ప్రతికూలంగానే ఈ కోర్టు తీర్పు వెలువడింది. పౌరులు తమ 'ఓటుహక్కును సమర్థవంతంగా వినియోగించుకోవాలి అంటే రాజకీయ పార్టీలకు అందుతున్న నిధుల సమాచారం తెలుసుకోవడమనేది తప్పనిసరి అని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. కానీ ఈ పథకంలో పారదర్శకత లోపించడాన్ని సుప్రీంకోర్టు ఎత్తిచూపింది. రాజ్యాంగాల్లోని 19(1)(ఏ) అధికరణాన్ని ఇది స్పష్టంగా ఉల్లంఘిస్తున్నది అని ఆయన తేల్చి చెప్పారు. పార్లమెంటు



ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఈతీర్పు బిజెపికి పెద్ద చెంప దెబ్బేనని చెప్పాలి. అంతేకాక ఎస్బిఐ ఈ బాండ్ల జారిని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. పైగా తీర్పు వెలువడే వరకు నగదుగా మార్చుకోని బాండ్లను పార్టీలు వెనక్కి తిరిగి ఇచ్చివేయాలని కూడా స్పష్టం చేసింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన 2019 ఏప్రిల్ 12 నుంచి మొత్తం అన్నిబాండ్ల వివరాలు సమర్పించాలని ఎస్బిఐని ఆదేశించింది. అదేవిధంగా,ఎలక్టోరల్ బాండ్ల ద్వారా నిధులు పొందిన రాజకీయ పార్టీల వివరాలను తెలపాలని పేర్కొంది. ఈ రెండు మార్చి 6వ తేదీలోగా జరగాలని గడువును కూడా విధించింది. నిర్ణీత పరిస్థితుల్లో కంపెనీలు రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చవచ్చునని కంపెనీల చట్టం (2013)లో 182వ నిబంధన అనుమతిస్తున్నది. అయితే 2017లో 'ఫైనాన్స్ చట్టానికి' సవరణలు చేయడం ద్వారా మోడీ ప్రభుత్వం అనేక మినహాయింపులను అమలులోకి తెచ్చింది. వీటి ఆధారంగా 2018 నుంచి ఎలక్టోరల్ బాండ్ల పథకం అమలులోకి వచ్చింది. 2018 నుంచి 2022 మార్చి వరకు జారీ అయిన మొత్తం ఎలక్టోరల్ బాండ్లలో 57శాతం అంటే రూ.5,271 కోట్లు బిజెపికి వెళ్లాయి. ప్రతిపక్ష కాంగ్రెస్‌కు 951 కోట్లు మాత్రమే దక్కాయి. అంటే పథకంలో ఉన్న మొగ్గను సూచిస్తుంది. రాజకీయ చందాలకు చట్టబద్ధమైన నిధులను నియంత్రిత బ్యాంకింగ్ మార్గాల ద్వారా సేకరించడాన్ని ప్రోత్సహిస్తున్నామని, చందాలు ఇచ్చుకునే వారు రాజకీయ వేధింపులకు గురికాకుండా ఉండేందుకు పేర్లను గోప్యంగా ఉంచడం అవసరమని ప్రభుత్వం చేసిన వాదనను ధర్మాసనం గతంలోనే తోసిపుచ్చింది. కంపెనీలు చందాలు ఇస్తున్నాయి అంటే బదులుగా ఏదైనా లబ్ధి పొందాలని ఆలోచన దాని వెనుక దాగి ఉండే అవకాశాలుంటాయని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. అంటే ఇచ్చిపుచ్చుకునే ధోరణి (క్విడ్ ప్రోకో) ఇక్కడ పనిచేస్తుందని స్పష్టం చేశారు. స్వేచ్ఛాయుత ఎన్నికల ప్రక్రియకు ఈ ఇచ్చుకోవడం అనేది గొడ్డలిపెట్టు వంటిదని హెచ్చరించారు. బాండ్లు పారదర్శకతకు మసిపూస్తాయని గతంలో నవంబరులోనే ఈకేసు విచారణ సందర్భంగా ఆయన చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రభావం చూపుతుందని చెప్పవచ్చు. పాలక పక్షంప్రాపకం కోసం పాకులాడని కార్పొరేట్ సంస్థ ఉంటుందా? అని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ వంటి ఆర్థికవేత్తలు సందేహాలు వ్యక్తంచేయడం ఈ సందర్భంగా మనం గుర్తుంచుకోవాలి. కార్పొరేట్ చందాలపై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతించదగిన పరిణామమే అయితే అసలు సమస్య ఎన్నికల వ్యయం, దాని వెనుక ఉండేటటు వంటి అవినీతి, వ్యక్తిగత చందాల ద్వారా అవినీతి జరగదనే గ్యారంటీ ఏమీ ఉండదనేది వాస్తవం. ఎన్నికల వ్యయం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయి, రాజకీయ పార్టీలు కార్యకర్తల చందాల మీద మాత్రమే ఆధారపడే రోజులు ఎప్పుడో పోయాయి. అదే విధంగా ఓటర్లందరూ విద్యావంతులై, అవినీతి గురించి చైతన్యం కలిగిన వారైతే పరిస్థితి వేరేగా ఉంటుంది.అటు అవినీతికి కళెం పడుతుంది. ఇటు ఎన్నికల వ్యయం తగ్గిపోతుంది. కానీ ప్రస్తుత నేపథ్యంలో అవినీతికి దారి తీసే లొసుగులను చక్కదిద్దడం తక్షణావసరం. అదే సమయంలో ఎన్నికల వ్యయాన్ని అవినీతిని తగ్గించేందుకు సాంకేతికతను వినియోగించడం తప్పనిసరి. ఆధార్‌కార్డుతో ఓటును అనుసంధానించడం వంటి సాంకేతిక చర్యలద్వారా దీనికి పరిష్కారం లభిస్తుందేమోచూడాలి. తగ్గించిన వ్యయాన్ని కూడా పార్టీలు చట్టబద్ధమైన మార్గంలో పొందేందుకు న్యాయమైన విధానాలను ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. ●

# మౌలిక సదుపాయాలు పెంచుతున్న ఎల్‌ఐసి

జి.కిషోర్ కుమార్

మై ఎల్‌ఐసి మై ప్రైడ్' అనే నినాదంతో మెగా బిజినెస్ డే పేరుతో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో మార్చి 13వ తేదీన దేశవ్యాప్తంగా లక్షలాది నూతన పాలసీలను ఒకే రోజు సమీకరించాలని 'ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంకల్పించింది. 75 సంవత్సరాల భారత గణతంత్ర సంబరాల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎల్‌ఐసిలో ఉన్న 8 జోనల్ కార్యాలయాల పరిధిలో ప్రతిజోన్‌లో 75వేల నూతన పాలసీలను మార్చి 13వ తేదీన చేయించాలనే కార్యాచరణ చేపట్టడం జరిగింది. భారతదేశంలో ఇన్సూరెన్స్ వ్యాపారాన్ని సరళీకరించకపోతే భారతదేశంపై సూపర్ 301 ఆంక్షలు విధిస్తామని యూఎస్ వాణిజ్య ప్రతినిధి కార్లహిల్స్ మూడు దశాబ్దాల క్రితం చేసిన ప్రకటనల నుండి నేటి వరకుప్రభుత్వ బీమారంగాన్ని పరిరక్షించేందుకు, అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడి, ఆంక్షల నుంచి కాపాడుకునేందుకు సమరశీల పోరాట సంఘంగా 'ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు ఉన్న పరిణతితో కూడిన రాజకీయ అవగాహన, సైద్ధాంతిక నిబద్ధత, ముందుచూపు సంస్థలో సాధించిన అనేక విజయాలకు పునాది. ముఖ్యంగా కేంద్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ బీమా రంగంపై దాడి అధికమైనది. 2014 వరకు 26 శాతానికే పరిమితమైన విదేశీ పెట్టుబడిని 2015 నాటికి 49 శాతానికి పెంచారు. 2021లో బిజెపి ప్రభుత్వం దానిని 74 శాతానికి పెంచింది. గత దశాబ్దకాలంగా జాతీయ బీమారంగాన్ని బలహీనపరిచేందుకు ప్రైవేట్ బీమారంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పూనుకుంది. ప్రతికూల ఆర్థిక పరిస్థితులలో ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలతో పోటీని ఎదుర్కొని ఇప్పటికీ జీవిత బీమా మార్కెట్‌లో పాలసీలలో 71.76 శాతం, ప్రీమియం ఆదాయంలో 62.58 శాతం మార్కెట్ షేర్‌తో లీడర్‌గా కొనసాగుతున్న ప్రభుత్వరంగ ఇన్సూరెన్స్ సంస్థ ఎల్‌ఐసి. ప్రభుత్వం తీసుకుంటున్న అనేక నిర్ణయాలు ప్రైవేట్ బీమా కంపెనీలను ప్రోత్సహించేవిగా ఉంటున్నాయి. వీటి నుంచి జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని పరిరక్షించుకో





వడానికి ప్రభుత్వ బీమా రంగ ప్రాధాన్యతను, ఎల్‌ఐసి పాలసీలకున్న ప్రభుత్వ గ్యారంటీను,ప్రజల పొదుపును ఎల్‌ఐసి కల్పిస్తున్న రక్షణ వంటి అంశాలు మరింత విస్తృతంగా ప్రజలకు వివరించాలి.దేశంలో బ్యాంక్ డిపాజిట్ల తర్వాత ప్రజలు పొదుపు చేసేది అత్యధిక శాతం లైఫ్ ఇన్సూరెన్స్ రంగంలోనే. ఇది దేశీయ మొత్తం పొదుపులో 52లక్షల కోట్లుగా అంటే సుమారు 17.2శాతంగా ఉంది. మార్కెట్ క్యాపిటలైజేషన్ పరంగా ప్రభుత్వరంగ ఎల్‌ఐసి 5.64 లక్షల కోట్లతో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. 2023 సంవత్సరానికి 'ఫార్చ్యూన్ గ్లోబల్-500'జాబితాలో 107వస్థానాన్ని 2024 సంవత్సరంలో అంతర్జాతీయంగా బలమైన బ్రాండ్‌ల జాబితాలో 23వస్థానాన్ని భారతదేశ ఫార్చ్యూన్-500 కంపెనీలలో 3వస్థానాన్ని కైవసం చేసుకుంది. ప్రపంచంలోనే 4వ అతిపెద్ద లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థగా ఎల్‌ఐసి ఆవిష్కృతమైంది. 31 మార్చి 2023 నాటికి దేశ ఆర్థికరంగాభివృద్ధికి ప్రజల శ్రేయస్సుకోసం 43,97,204.59 కోట్ల రూపాయల నిధులను పెట్టుబడులుగా ఉంచింది. ఎల్‌ఐసి మొత్తం పెట్టుబడులలో 17,49,886 కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీలుగాను, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల, ప్రభుత్వ ఇతర గ్యారెంటీ 10,68,013 కోట్లు, హౌసింగ్ ప్రాజెక్టుల్లో 73,583 కోట్లు, విద్యుత్ రంగంలో 1,14,329 కోట్లు,నీటి పారుదల సౌకర్యాల అభివృద్ధికి 696 కోట్లు, రహదారులు, పోర్టులు,బ్రిడ్జిలు,రైల్వేల అభివృద్ధికి 82,136 కోట్లు, టెలికం, ఇతర రంగాల అభివృద్ధికి 48,672 కోట్లు మొత్తంగా 31.03.2023 నాటికి 31,37,315 కోట్లు దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేటాయించడం అభినందనీయం.అన్ని వర్గాల ప్రజానీకానికి అందుబాటులో ఉండేలా 38రకాల ఆకర్షణీయమైన పథకాలను కలిగి ఉన్న ఎల్‌ఐసి, ఇటీవల కాలంలో ప్రజల ఆకాంక్షల మేరకు మరిన్ని నూతన పథకాల రూపకల్పనతో ముందుకు సాగుతోంది. వివిధ రకాల పథకాల కలయిక, పాలసీదారులకు నచ్చేవిధంగా నూతన పథకాలను ప్రవేశపెట్టడం, మెరుగైన సేవలందించడానికి డిజిటల్ టెక్నాలజీ వినియోగం,13 లక్షల74వేల మంది సుశిక్షితులైన ఏజెంట్ మిత్రుల ద్వారా ఎల్‌ఐసి పథకాల పంపిణీపెట్టుబడులపై నాణ్యతతో కూడిన లాభాలు, నియంత్రణా వ్యవస్థల మార్పుకు తగినట్టుగా ఆర్గనైజేషన్ తీర్చిదిద్దే వ్యూహాలపై దృష్టి పెట్టడం కొనసాగుతోంది. దేశం మొత్తం పొదుపులో జీవిత బీమాను 3వ అతి పెద్ద పొదుపుసాధనంగా తీర్చిదిద్దిన ఘనత ఆరుదశాబ్దాలపైగా ప్రభుత్వరంగ ఎల్‌ఐసి చేసిన అవిరళ కృషిలో భాగమే. ●

# ఇంకా ఆధిపత్యధోరణి తగ్గని అమెరికా

కనుమ ఎల్లారెడ్డి

ఈ విశ్వంలోనే అమెరికా అత్యంత బలోపేతమైన దేశం అటు సాంకేతిక పరిజ్ఞానం లోను, ఇటు సైనిక సంపత్తిలోనూ తిరుగులేనిది. అంతరిక్షంలో ప్రయోగాలు ఏ దేశానికి సాధ్యం కాని కార్యాలను చేపట్టి విజయం సాధించటం అమెరికా సొత్తు. విశ్వమంతా ఏకమైనా అమెరికా కించిత్ కూడా తొణకదు. ఆ మాటకొస్తే ఏ దేశం కూడా దాని ముందు నిలవడానికి కూడా సాహసించదు. మాటలతో, విమర్శలతో అమెరికాపై దాడిచేస్తుంటాయే కాని ప్రత్యక్షంగా ఏమి చేయజాలవు. ఖండాలు ఏకమైన దుర్భేధ్యమైనా దాని కోట బీటలు వారదు. అమెరికా పౌరులకు కాని ఆమెరికాను సందర్శించడానికి వచ్చిన విదేశీ పౌరులకు కాని నష్టం వాటిల్లితే తగిన చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా అమెరికా పౌరులకు ఇతర దేశాల నుంచి పొరపాటున ఏమైనా జరిగితే మాత్రం దాని పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. అందుకే పౌరులు భయభక్తులతో నడుచుకుంటారు. దేశాలను పైకి తేవాలన్నా అధఃపాతాళానికి తొక్కాలన్నా అది అమెరికాకే సాధ్యం. అందునిమిత్తం ఏదేశం కూడా అమెరికాతో పోరు సల్పడానికి సిద్ధంగా ఉండవు.ఒకవేళ ఏదైనా అమెరికాకు నష్టం వాటిల్లితే మాత్రం దాని పర్యవసానాలు తీవ్రాతి తీవ్రం. ఉదాహరణకు జపాన్ ఉండబట్టలేక అమెరికాలోని పెరల్ హార్బర్‌పై దాడిచేసి చంకలు గుద్దుకుంటుంటే అమెరికా వేచి చూసింది. ఆదేశంలోని హీరోషిమ, నాగసాకి పై బాంబు దాడిచేసి, అమెరికా అంటే ఏమిటో రుచి చూపించింది. ఇప్పటికీ ఆ దాడిని చూసి, ఆ సంఘటన గుర్తుకు వచ్చి,ఆనాటి సన్నివేశాలను చూసి జపాన్ భీతిల్లి పోతోంది. అయితే జపాన్ పునర్నిర్మాణం కష్టం అనుకుంటున్న తరుణంలో, ఎవరికీ సాధ్యంకాని రీతిలో జపాన్ ప్రజలు కష్టపడి, తమ శక్తిసామర్థ్యాలను సాంకేతికతను అందిపుచ్చుకుని జపాన్‌ను ఒక అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దారు. అంటే అక్కడి ప్రజల నేర్పరితనం అటువం టిది. అమెరికా చేసిన గాయాలు ఇంకా మానిపోలేదు. అందుకే ఇప్పటికీ ఆమెరికాను పల్లెత్తు మాట జపాన్ అనదు అనలేదు కూడా. జపాన్ దారిలోనే ఎన్నోదేశాలు ఉన్నాయి. అమెరికాను ఏ దేశం కూడా కలలో కూడా దెబ్బ తీయలేదు. ఆసియా ఖండంలో చైనా, భారత్ పెద్ద దేశాలు అయినా అమెరికాతో సయోధ్యనే పెంచుకుంటున్నాయి.చైనా కొంచెం విర్రవీగి అది మాటల వరకే ఆ కోవలోకి ఉత్తర కొరియా కూడా వస్తుంది. చైనా,ఉత్తరకొరియా ఏకమైనా అమెరికా ముందు నిలవలేవు. ఆ సంగతివాటికి కూడా తెలుసు. అందుకే పాక్ ఈ రెండు దేశాల పంచన చేరుతుంది.అటు అమెరికాతో కూడా స్నేహం పెంచుకుంటుం ది. ఒకప్పుడు అమెరికాను ఎదుర్కోవాలి అంటే సోవియెట్ రష్యానే ధీటు అనే పేరు వినపడింది. అప్పట్లో ఆమెరికా, రష్యా కొన్ని ధీటైన కార్యకలాపాలు చేశాయి.ద్వీధ్రువ ప్రపంచం అనేవిధంగా అమెరికాఉంటే, సామ్యవాద దేశంగా కమ్యూనిస్టు దేశంగా రష్యా రూపాంత రం చెందాయి. ఆ తరుణంలో అమెరికా పంచన కొన్ని దేశాలు, రష్యా పంచన కొన్ని దేశాలు చేరడం మొదలు పెట్టాయి. ఇక ఇండియా వంతువచ్చేసరికి అప్పటి నెహ్రూ అలీన విధానం ప్రకటించారు. దీనినే 'నామ్' అంటాం.తటస్థ విధానం అనుసరిస్తాం అన్నాడు.పాక్ విషయానికి వస్తే అది జిత్తుల మారి వైఖరి అనుసరించిందని చెప్పవచ్చు. అమె రికా,రష్యా వత్తిడి చేయడంతో అది గోడమీద పిల్లివాటం ప్రదర్శించింది. అది చూసి ఇండియా పాక్‌కు తెలుపు ఏదో నలుపు ఏదో తెలియని కబోది పాత్రను పోషించింది. అని వ్యంగ్యంగా అనడంతో పాక్ అమెరికా వైపు దూకేసింది. అప్పటినుంచి వాటి స్నేహంమొదలైయింది. ఈ తరుణంలో అంతర్జాతీయ రాజకీయాలు మారిపోయాయి.రష్యా, భారత్‌ల మధ్య అపురూప స్నేహం ఏర్పడటం, రష్యాకు బాసటగా భారత్, భారత్‌కు బాసటగా రష్యానిలిచాయి. ఇదే అదనుగా పాక్, అమెరికా బంధం బలపడింది.అనేక శిఖరాగ్ర సమావేశాలలో కాశ్మీర్‌మాదే అనే తప్పుడు మాటను తీసుకువచ్చి అదే పాట పాడుతోంది. ఇదంతా అమెరికా తన పక్షం ఉందనే మిషతో సాగింది.పాక్‌లో ఉగ్రవాదం పెట్రేగి పోవడంతో అదిభారత్‌పై నెట్టాలి అనిచూసి భంగపడింది. ఇదంతా అమెరికా గమనించింది. పాక్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా అయింది. అప్పుడప్పుడు చైనా, భారత్‌ను కవ్విస్తుండటంతో పాక్, చైనాకు దగ్గర అయింది. ఇప్పుడిప్పుడే ఉత్తర కొరియా, చైనా,రష్యా దగ్గరై అమెరికా ప్రభావం తగ్గించాలని చూశాయి.కాని అది సాధ్యపడలేదు.ఫ్రాన్స్,బ్రిటన్, జర్మనీ, బెల్జియం మొదలగు బలమైన దేశాలు అమెరికాకే మద్దతు.ఒక్క ఆసియాలో మాత్రం చైనా పాక్ దేశాలు ఒకటయితే భారత్, అమెరికా స్నేహం బలపడింది. అమెరికా, భారత్‌కు తోడు అవడంతో పాక్ మెల్లగా అమెరికా దగ్గర చేరింది. ఏనాడూ ఒకటికాని చైనా, ఉత్తరకొరియా,రష్యాలు కొన్నికొన్ని సందర్భాల్లో వాటి వైఖరి నచ్చక మిన్నకుండిపోయాయి.ఈదిశలో రష్యా,ఉక్రెయిన్ యుద్ధం సంభవించడం,ఉక్రైన్‌కు అమెరికా ఆయుధాలు సరఫరా, చేస్తుండటంతో,ఉక్రెయిన్ లొంగక ధీటుగా పోరాటం చేయడం ఆశ్చర్యం కలిగించింది.అమెరికా ఆయుధ సంపత్తి చూసి ఉక్రైన్ రెచ్చిపోతోంది.రష్యాకు అదే మింగుడు పడటంలేదు.అమెరికా ఆయుధాల ముందు రష్యా ఆయుధాలు డీలపడ్డాయి. ఉక్రెయిన్ తీవ్రంగా ప్రతిఘటిస్తూ ఉండటంతో పరోక్షంగా అమెరికాదే పై చేయి అనిపిస్తోంది. ఈ యుద్ధం అంతాచైనా, ఇటు ఉత్తర కొరియా గమనిస్తూ ఉన్నాయి. ఉక్రైన్‌కు అమెరికా క్షిపణులు,ఆయుధాలు, డ్రోన్లు వచ్చిచేరడంతో యుద్ధం భీకరంగా సాగుతోంది. అందుకే చైనా, ఉత్తర కొరియాలు అమెరికాపై దాడిచేయకుండా కేవలం మాటల తూట ద్వారా దాడి చేస్తూ ఆనందిస్తున్నాయి. అమెరికా తలచుకుంటే ఉక్రెయిన్‌దే పైచేయి అవుతుంది కానీ రష్యాకింద కొన్ని దేశాలుచేరి అమెరికాపై దాడి చేయవచ్చు. కాని అమెరికాతో పెట్టుకుంటే కోలుకోలేని స్థితిలో ఉంటామని ఆయా దేశాలు గ్రహించి ఉండవచ్చు. అందునిమిత్తమే చైనా,ఉత్తర కొరియాలు కూడా మౌనంగా వుండిపోయాయి. అమెరికాతో పెట్టుకుంటే నాశనమే తప్పా ప్రయోజనం ఉండదు. ఎంతసేపు స్నేహ వైఖరితో సాగించాల్సిందే. ఒకవేళ ఆమెరికాను ఏకాకి చేయాలి అన్నా ఏ దేశంముందుకురాదు. ఏదేశానికి లేని క్షిపణులు, డ్రోన్లు, బాంబులు వీటికితోడు అత్యద్భుత టెక్నికల్ నేపథ్యం, మంచి నెట్‌వర్క్ అమెరికాకు సొంతం. అందరూ అంటారు అమెరికాతో పెట్టుకుంటే వినాశనమేనని. ఇటువంటి వ్యాఖ్యనే అమెరికా అధ్యక్షుడు బైడెన్ కూడా 'అమెరికాపౌరులకు ఎవరైనా,ఏదేశమైననష్టం కలిగిస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారు' ఈమాటలు సత్యం. ●

# హర్యానా సిఎం మనోహర్‌లాల్ ఖట్టర్ రాజీనామా

### కొత్త సిఎంగా నాయిబ్‌సింగ్ సైనీ ముఖ్యమంత్రిగా రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం

### ఒబిసి తెగకు ప్రాధాన్యమిచ్చిన బిజెపి హైకమాండ్



**చండీఘర్, మార్చి 12:** హర్యానాలో బిజెపి రాజకీయాలు హటాత్తుగా మారిపోయాయి. ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకతను గమనించిన బిజెపి హైకమాండ్ హటాత్తుగా ముఖ్యమంత్రిని మార్చేసింది. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మనోహర్‌లాల్ ఖట్టర్ రాజీనామా చేసారు. ఆయన మంత్రివర్గం కూడా రాజీనామాలను గవర్నర్‌కు అందచేసింది. రైతు ఆందోళనలు సర్దుబాటుచేయడంలో వైఫల్యంతో పాటు దుష్యంత్ చౌతాలతో పొడసూపిన అభిప్రాయ బేధాలు, ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుండటాన్ని బిజెపి హైకమాండ్‌తీవ్రంగా పరిగణించింది. ఈపరిణామాలు రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రభావంచూపిస్తాయని భావిస్తూ వెంటనే ముఖ్యమంత్రిని మార్చేసింది. హర్యానాలో ఎనిమిదిశాతం జనాభా ఉన్న సైని తెగను ఆకట్టుకునేందుకు బిజెపిలోనే ఉన్న ఒబిసి నేత, హర్యానా బిజెపి అధ్యక్షుడు నాయిబ్‌సింగ్ సైనీని ఎంపికచేసింది. ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, ఆయన మంత్రివర్గం తమతమ రాజీనామాలు సమర్పించిన తర్వాత ఈపరిణామాలు వేగంగా ముందుకు కదిలాయి. సైనీ సాయంత్రం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారంచేసారు. సైనీ ప్రస్తుతం కురుక్షేత్ర ఎంపిగా ఉన్నారు. రాష్ట్ర బిజెపి శాసనసభా పక్షనేతగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ ఎమ్మెల్యేలు సుభాష్ సుధా, జెపి దలాల్‌లు నాయకుని ఎంపిక సమాచారం మీడియాకు వెల్లడించారు. మనోహర్‌లాల్ ఖట్టర్‌కు అత్యంత సన్నిహితుడిగా సైనీకి పేరుంది. ఈ ఏడాది అక్టోబరులోనే ఖట్టర్ పదవీకాలం పూర్తి కానుంది. అయినా కూడా బిజెపి హైకమాండ్ సీఎంనున బదలాయించాలని బలంగా విశ్వసించింది. గత ఏడాది అక్టోబరులోనే బిజెపి హైకమాండ్ ఒబిసి నాయకుడిగా ఉన్న సైనిని పార్టీ యూనిట్ చీఫ్‌గా నియమించింది. ఓప్రకాష్ ధంకర్‌స్థానంలో సైనీ బిజెపి రాష్ట్రచీఫ్‌గా పని చేసారు. బిజెపి, జెజెపి కూటమిలో అభిప్రాయ బేధాలు పెరిగాయి. సీట్ల ఎంపికపరంగా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఈ అభిప్రాయబేధాలు మరింతపెరిగాయి. రాష్ట్రంలో బలీయంగా ఉన్న జాట్ మద్దతుతోనే బిజెపికి ఇప్పటివరకూ సానుకూలం అయింది. అయితే వీరి ఓట్లు ఇపుడు కాంగ్రెస్; జెజెపి, ఐఎన్ఎల్‌డిలమధ్య చీలిపోయాయి. అందువల్లనే సైనీ తెగకు చెందిన ఒబిసి నేతను ఎంపికచేసి ఆ చీలిక ప్రభావం రాకుండా జాగ్రత్తపడింది. హర్యానాలోని ఉత్తర జిల్లాలు అంబాలా, కురుక్షేత్ర, హిసార్ మరికొన్ని జిల్లాల్లో సైనీ తెగ ప్రభావం అధికంగా ఉంటుంది. ఖట్టర్‌కేబినెట్‌లోకూడా సైనీ 2014, 2019 మద్యకాలంలో మంత్రిగాపనిచేసారు. 2019లో లోక్‌సభకు కురుక్షేత్రనుంచి ఎన్నికయ్యారు. బిజెపిలో సైనీ అంచలంచెలుగా ఎదుగుతూ వచ్చారు. జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర బిజెపి కిసాన్‌మోర్చా ప్రధాన కార్యదర్శిగా చేసారు. బిజెపి జిల్లా యూత్‌వింగ్‌కు 2002లో ప్రధాన కార్యదర్శిగాపనిచేసారు. అంబాలా జిల్లాకు అధ్యక్షుడుగా ఎక్కువ కాలం కొనసాగారు. 2014లో నారాయణ్‌ఘర్ అసెంబ్లీ స్థానం నుంచి గెలిచారు. మొదటిసారి బిజెపి రాష్ట్రంలో పాలన పగ్గాలుచేపట్టిన ప్రభుత్వంలో సైని ఉన్నారు. ఇక 2019 లోక్‌సభ ఎన్నికల్లో సైనీ తన కాంగ్రెస్ ప్రత్యర్ధి నిర్మల్‌సింగ్‌పై కురుక్షేత్ర స్థానంలో పోటీచేసి 3,84,591 ఓట్ల తేడాతో గెలిచారు.

అనంతరం రాష్ట్రగవర్నర్ బండారు దత్తాత్రేయను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరడం, రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా జరిగిన కార్యక్రమంలో సైనీ ముఖ్యమంత్రిగాప్రమాణం చేయడం జరిగిపోయాయి. బిజెపి నాయకులు కన్వర్‌పాల్, మూల్‌చంద్‌శర్మలు కూడా హర్యానా మంత్రులుగా ప్రమాణం చేసారు. మొత్తం నలుగురు బిజెపి ఎమ్మెల్యేలు ఒక స్వతంత్ర ఎమ్మెల్యే మంత్రులుగా ప్రమాణంచేసారు. ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ మంత్రి అర్జున్ ముండా, బిజెపి జాతీయ కార్యదర్శి తరుణ్ చుగ్‌లు కూడా పాల్గొన్నారు.

# నేను అధికారంలోకి రాగానే.. ఆ 'బందీ'లను విడిపిస్తా: ట్రంప్



**వాషింగ్టన్, మార్చి 12:** 2021లో కేపిటల్ హిల్‌పై జరిగిన దాడిలో భాగమై జైలుకెళ్లిన వారిని విడిపిస్తానని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. మరోసారి ఎన్నికైతే తాను తీసుకునే మొదటి చర్యల్లో అదీ ఒకటని వెల్లడించారు. ఈ సందర్భంగా జైలు శిక్ష అనుభవిస్తోన్న వారిని బందీలు అని అభివర్ణించారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. 'సరిహద్దులను మూసివేయడం, అన్యాయంగా జైల్లో ఉంచిన జనవరి 6 బందీలను విడిపించడం మీ తదుపరి అధ్యక్షుడిగా నేను తీసుకునే తొలి నిర్ణయాలు' అని ప్రజలనుద్దేశించి పేర్కొన్నారు. 2021 జనవరి 6న ట్రంప్ తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగించిన కొద్ది గంటలకే అమెరికా కేపిటల్ భవనంపై భీకర దాడి జరిగిన విషయం విదితమే. బైడెన్ విజయాన్ని ధ్రువీకరించేందుకు కాంగ్రెస్ సమావేశమైన వేళ, వేలాది మంది ట్రంప్ మద్దతుదారులు భవనంలోకి దూసుకెళ్లారు. ఈ ఘటన యావత్ ప్రపంచాన్ని దాగ్భ్రాంతికి గురిచేసింది. ఈ కేసులో ట్రంప్‌పై నేరాభియోగాలు నమోదయ్యాయి. కానీ ట్రంప్ వాటిని తోసిపుచ్చారు. ఉద్దేశపూర్వకంగానే డెమోక్రాట్లు తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారని ఆరోపించారు. ఇదిలా ఉండగా, ఆ రోజు దాడిలో పాల్గొన్నవారిని విడిపిస్తానని ట్రంప్ వెల్లడించడం ఇదే తొలిసారి కాదే. గతంలో కూడా ఈ తరహా వాగ్దానాలు చేశారు.

# హైతీలో సంక్షోభం.. ఆ దేశ ప్రధాని రాజీనామా!



**హైతీ, మార్చి 12:** హైతీలో గత కొన్ని వారాలుగా నెలకొన్న సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో సాయుధ గ్యాంగుల ఒత్తిడికి దేశాధినేత తలొంచారు. ప్రధాని పదవికి తాను రాజీనామా చేస్తున్నట్లు అరియల్ హెన్రీ ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయన సలహాదారు జోసఫ్ జూనియర్ ధ్రువీకరించారు. సరికొత్త తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడే వరకు మాత్రం ఆయనే పదవిలో కొనసాగుతారని వివరించారు. సోమవారం గయానా అధినేత, కరేబియన్ కమ్యూనిటీ చైర్మన్ ఇర్ఫాన్ అలీ మాట్లాడుతూ హెన్రీ పదవిని వీడతారని వెల్లడించారు. కరేబియన్ దేశాల సమూహారమైన 'కారికామ్' భేటీ అయింది. హైతీలో ఎన్నికల కోసం అధికార మార్పిడికి కౌన్సిల్ ఏర్పాటు చేయడం, ఎన్నికల నిర్వహణపై చర్చించింది. అదే సమయంలో తాత్కాలిక ప్రధాని ఎవరన్న అంశంపై చర్చించారు. హైతీలోని సాయుధ ముఠాలతో పోరాడేందుకు ఐక్యరాజ్యసమితి భద్రతా కార్యక్రమం సాయం తీసుకునేందుకు ప్రధాని అరియల్ హెన్రీ ఇటీవల కెన్యాకు వెళ్లారు. ఆ దేశం నుంచి వెయ్యి మంది పోలీసు అధికారు లను రప్పించి హైతీలో సాయుధ గ్యాంగులను అణచివేసేలా ఓ ఒప్పందంపై సంతకం చేశారు.

సరిగ్గా అదే సమయంలో దేశ రాజధాని పోర్ట్ ఓ ప్రిన్స్‌లో ఒక్కసారిగా అల్లర్లు చెలరేగాయి. ప్రధాన కారాగారంపై దాడి చేసి దాదాపు 4వేల మంది కరుడుగట్టిన ఖైదీలను సాయుధ గ్యాంగులు విడిపించాయి. దీంతో దేశంలో అత్యవసర పరిస్థితిని విధించారు. వీరంతా కలిసి రాజధానిని పూర్తిగా తమ గుప్పిట్లోకి తీసుకొన్నారు. ప్రధాని రాజీనామా చేయాలని దుండగులు డిమాండ్ చేస్తున్నారు. జిమ్మీ చెరిజియర్ అలియాస్ బార్బెక్యూ అనే మాజీ పోలీస్ అధికారి ఈ అల్లలర్లకు ప్రధాన కారకుడని అనుమానిస్తున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయాలు, ప్రధాన రహదారు, పోలీసు స్టేషన్‌పై సాయుధుల దాడులు పెరిగిపోయాయి. దీంతో ప్రధాని హెన్రీ అమెరికాలో నిలిచిపోవాల్సి వచ్చింది. మరోవైపు సుదీర్ఘకాలంగా దేశంలో ఎన్నికలు జరగనీయకుండా ఆయన వాయిదా వేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

# సిఎఎకు కొత్త పోర్టల్, వెబ్‌సైట్

### దరఖాస్తుల కోసం ఏర్పాటు

**న్యూఢిల్లీ, మార్చి 12:** సార్వత్రిక ఎన్నికలకు ముందు పౌరసత్వ సవరణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్‌ల నుంచి భారత్‌కు శరణార్థులుగా వచ్చిన ముస్లిమేతరులకు మనదేశ పౌరసత్వాన్ని కల్పించడం లక్ష్యంగా నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ క్రమంలోనే సిఎఎ కింద దరఖాస్తుల స్వీకరణ కోసం కేంద్ర హోం మంత్రిత్వశాఖ మంగళవారం కొత్త వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది. దీంతోపాటు సిఎఎ 2019 పేరుతో మొబైల్ యాప్‌ను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు అధికారులు వెల్లడించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్తాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం మన పౌరసత్వాన్ని ఇచ్చేందుకు కేంద్రం ఈ చట్టం తెచ్చింది. 2014 డిసెంబర్ 31 కంటే ముందు ఈ మూడు దేశాల నుంచి మనదేశానికి వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు ఇవి వర్తిస్తాయి.

**పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవాలంటే..**

ఇందుకోసం కొత్తగా ఏర్పాటు చేసిన వెబ్ పోర్టల్‌కు వెళ్లాలి. ఇందులో సిఎఎ, 2019 కింద భారత పౌరసత్వం కోసం దరఖాస్తుల సమర్పణ బటన్‌పై క్లిక్ చేయాలి. మొబైల్ నంబరు, క్యాప్చా కోడ్‌ను ఎంటర్ చేస్తే తదుపరి పేజీ ఓపెన్ అవుతుంది. అక్కడ పేరు, ఈ మెయిల్ ఐడి ఇతర వివరాలను నమోదు చేసి సెక్యూరిటీ కోడ్‌ను ఎంటర్ చేయాలి. వివరాలన్నీ సరిచూసుకున్న తర్వాత సబ్మిట్ బటన్‌ను క్లిక్ చేసే ఈ మెయిల్, మొబైల్‌కు ఓటిపి వస్తుంది. ఓటిపిని వెరిఫై చేసిన తర్వాత అదనపు వెరిఫికేషన్ కోసం క్యాప్చా కోడ్‌ను ఎంటర్ చేయాల్సి ఉంటుంది. వెరిఫికేషన్ పూర్తయిన తరువాత పేరుతో లాగిన్ అయి కొత్త దరఖాస్తు బటన్‌పై క్లిక్ చేయాలి. అక్కడ మీ బ్యాక్‌గ్రౌండ్, ఏదేశానికి చెందినవారు, భారత్‌కు ఎప్పుడు వచ్చారు? ఎప్పటి నుంచి ఇక్కడ ఉంటున్నారు? వంటి ప్రశ్నలకు సమాధానమిచ్చి పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవాలి. అఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ ప్రభుత్వాలు జారీ చేసిన పాస్‌పోర్ట్, జనన ధృవీకరణ పత్రం లేదా ఇతర గుర్తింపు పత్రాలను పౌరులు సమర్పించాల్సి ఉంటుంది. దీంతోపాటు 2014 డిసెంబర్ 31కి ముందే భారత్‌లోకి ప్రవేశించారని రుజువు చేసే డాక్యుమెంట్లను ఇవ్వాలి. అంటే, దేశానికి వచ్చిన సమయంలో వీసా కాపీ, ఇమ్మిగ్రేషన్‌స్టాంప్, భారత్‌లో జారీ చేసిన రేషన్‌కార్డ్, ఇక్కడే జన్మిస్తే జనన ధృవీకరణపత్రం, రిజిస్టర్ రెంటల్ అగ్రిమెంట్, పాన్‌కార్డు, విద్యుత్ బిల్లులు, బీమా పాలసీలు, ఇపిఎఫ్, ఇఎస్ఐ, మ్యారేజీ సర్టిఫికేట్ ఇలాఏదైనా గుర్తింపు కార్డును సమర్పించాలి.

### ఎన్నికల్లో తప్పుడు సమాచారానికి చెక్

# ఇసితో గూగుల్ జట్టు

**న్యూఢిల్లీ, మార్చి 12:** ఎన్నికల సంఘంతో గూగుల్ జట్టు కట్టింది. ఎన్నికల సమయంలో తప్పుడు సమాచార వ్యాప్తిని అడ్డుకోవడంలో భాగంగా కొన్ని నిబంధనలు రూపొందించింది. అధీకృత సమాచారం మాత్రమే ప్రజల్లోకి వెళ్లేలా చేపట్టటంతోపాటు ఏఐని వినియోగించిన రూపొందించే వీడియోలకు లేబుల్ వేయాలని నిర్ణయించింది. ఎన్నికల్లో పారదర్శకత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు గూగుల్ తన బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొంది. ఓటరు పేరు ఎలా నమోదు చేసుకోవాలి? ఎలా ఓటు వేయాలి? వంటి సమాచారాన్ని సులువుగా తెలుసుకోవడం కోసం ఈసీతో జట్టుకట్టిన్లు గూగుల్ తెలిపింది. ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఈ సమాచారం లభిస్తుందని పేర్కొంది. ఏఐని వినియోగించి రూపొందించే కంటెంట్‌ను గుర్తించడం సులభతరం చేసినట్లు గూగుల్ తెలిపింది. డీప్‌ఫేక్ మార్ఫింగ్ చేసిన మీడియాను కట్టడి చేసినట్లు పేర్కొంది. యూట్యూబ్‌లోని ఏఐ ఫీచర్లతో క్రియేట్ చేసిన కంటెంట్‌కు ఇప్పటికే లేబుల్ వేయడం ప్రారంభించామని వెల్లడించింది. గూగుల్‌కు చెందిన ఏఐజెమినిపై విమర్శల నేపథ్యంలో గూగుల్ మరో నిర్ణయం తీసుకుంది. ఎన్నికలకు సంబంధించిన సమాచారం ఇవ్వకుండా గూగుల్ ఆంక్షలు విధించింది. యూట్యూబ్, గూగుల్ సెర్చ్‌లో ఎన్నికలకు సంబంధించిన వార్తలు, సమాచారం ఇవ్వకుండా అధీకృత వేదికల నుంచే డిస్‌ప్లే అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపింది.

# సిఎఎ అమలుపై సుప్రీంకోర్టులో సవాల్

### పిటిషన్ వేసిన ఐఎంయూఎల్

### పలు రాష్ట్రాలలో నిరసనలు



**న్యూఢిల్లీ, మార్చి 12:** మోడీ సర్కార్ వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం అమలుకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేయడాన్ని ముస్లిం సంస్థ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. సర్వోన్నత న్యాయస్థానంలో ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పిటిషన్ వేసింది. సిఎఎ అమలును తక్షణమే నిలిపివేయాలని, ఇది రాజ్యాంగ విరుద్ధమైందని, ముస్లిం సమాజంపట్ల వివక్షతను చూపుతుందని పేర్కొన్నారు. డిసెంబరు 31, 2014లోపు బంగ్లాదేశ్, పాకిస్థాన్, అఫ్ఘానిస్తాన్ నుంచి వచ్చిన ముస్లిమేతరులకు భారత పౌరసత్వాన్ని కల్పించేసవరణ బిల్లును 2019లో పార్లమెంట్ ఆమోదించింది. రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది. దీని ప్రకారం ఆ దేశాల్లో మైనార్టిలైన హిందూ, సిక్కు, పార్సీ, బౌద్ధ, జైన్, క్రైస్తవులకు భారత పౌరసత్వం లభిస్తుంది. అయితే ఈ సవరణ చట్టాన్ని 2019లో సవాల్ చేసిన పార్టీల్లో ఐయుఎంఎల్ ఒకటి. ఈ చట్టంలో ముస్లింలను చేర్చలేదని, రాజ్యాంగంలో సమానత్వపు హక్కు కల్పించే ఆర్టికల్ 14కు విరుద్ధమని వాదించింది. ఇంతకు ముందు చట్టం అమలులోకి రాదని కోర్టుకు కేంద్రం తెలిపింది. చట్టం రాజ్యాంగ చెల్లుబాటుకు వ్యతిరేకంగా పెండింగ్‌లో ఉన్న 250 పిటిషన్లపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చేవరకు సిఎఎ అమలు నిలిపివేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజ్యాంగపీఠిక భారత్‌లౌకిక దేశమని, అందువల్ల ఆమోదించిన ఏదైనా చట్టం మతానికి, తటస్థంగా ఉండాలని పిటిషన్‌లో పేర్కొంది. సిఎఎ అమలుపై కేంద్రం ప్రకటనతో దేశంలోని పలు ప్రాంతాల్లో వేడుకలు, నిరసనలు వెల్లువెత్తాయి. ఈ ప్రకటన తర్వాత బెంగాల్‌లోని మతువా కమ్యూనిటీ సభ్యులు, భోపాల్‌లో నివసిస్తున్న సింధీ శరణార్థులు వేడుకలు నిర్వహించారు. అయితే మరికొన్ని ప్రాంతాల్లో ప్రజలు భిన్నంగా స్పందించారు. సరిహద్దు రాష్ట్రంలోకి పెద్ద ఎత్తున వలసలకు దారితీస్తుందనే కారణంతో సిఎఎను వ్యతిరేకిస్తూ అసోంలో నిరసనలు చెలరేగాయి. దేశంలోని ఇతర ప్రాంతాల్లో, ముస్లిం సమాజంపై చట్టం వివక్ష చూపుతుందని నిరసనకారులు ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలకు కొద్దిరోజుల ముందు ఈ చట్టాన్ని అమలు చేస్తుండడంతో అధికార బిజెపిపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. అసోం, పశ్చిమబెంగాల్‌లో ఓటర్లను చీల్చడమే బిజెపి లక్ష్యంగా పెట్టుకుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఆరోపించారు. బిల్లును డిసెంబర్ 2019లో ఆమోదించిన సర్కార్ మూడు నుంచి ఆరు నెలల్లో అమలు చేయాలి. కానీ 4 సంవత్సరాల మూడు నెలలు తీసుకుంది. ఈ కాలంలో సుప్రీంకోర్టు నుంచి మోడీ ప్రభుత్వం తొమ్మిదిసార్లు పొడిగింపు కోరింది. గత రాత్రి నిబంధనలను విడుదల చేసింది అని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరామ్ రమేశ్ ట్వీట్ చేశారు.

# ఢిల్లీలో గ్యాంగ్‌స్టర్ల పెళ్లి.. 250 మంది పోలీసుల బందోబస్తు!



**న్యూఢిల్లీ, మార్చి 12 :** గ్యాంగ్‌స్టర్ సందీప్ అలియాస్ కాలా జాతేడి, మహిళా క్రిమినల్ అనురాధ చౌదరి అలియాస్ 'మేడమ్ మింజ్'ల వివాహం మంగళవారం ఢిల్లీలో జరిగింది. ద్వారకా సెక్టార్-3లోని సంతోష్ గార్డెన్, బాంక్వెట్‌హాల్ వీరి పెళ్లి వేదికగా మారింది. సందీప్ తరఫు న్యాయవాది రూ.51 వేలు చెల్లించి ఈ హాల్‌ను బుక్ చేశాడు. ఈ వివాహానికి సందీప్ కుటుంబం 150 మంది అతిధులను ఆహ్వానించారు. ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న ఓ గ్యాంగ్‌స్టర్, బెయిల్‌పై ఉన్న ఓ మహిళా క్రిమినల్‌కు వివాహం నేపథ్యంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఢిల్లీ పోలీ సులు వ్యూహాత్మక ప్రణాళికను రూపొందించారు. గ్యాంగ్‌స్టర్‌కు ఉన్న నేరచరిత్ర, కేసులను దృష్టిలో పెట్టుకుని గ్యాంగ్‌వార్ జరిగే అవకాశం, లేదా కస్టడీ నుంచి నిందితుడు తప్పించుకునేందుకు తావివ్వకుండా ఢిల్లీ పోలీసులు పకడ్బందీ ఏర్పాటు చేశారు. ఢిల్లీ పోలీసు స్పెషల్ సెల్, స్పెషల్ స్టాఫ్, క్రైమ్ బ్రాంచ్‌ల బృందాలు రంగంలోకి దిగాయి. డ్రోన్లు, సిసిటివి కెమెరాలు, మెటల్ డిటెక్టర్లు, సాయుధ బలగాలు మోహరించాయి. 250 మందికిపైగా పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు. వేదిక వద్ద రెండు డోర్‌ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్‌లను ఏర్పాటు చేశామని, వివాహానికి హాజరైన ప్రతిఒక్కరూ దాని గుండా వెళ్లాల్సి ఉంటుందని ఢిల్లీ పోలీసు అధికారి ఒకరు పేర్కొన్నారు. కాగా హర్యానాలోని సోనిపట్‌కు చెందిన సందీప్ ఒకప్పుడు అతని తలపై రూ. 7 లక్షల రివార్డుతో వాంటెడ్ క్రిమినల్. తీహార్ జైలులో ఉన్న సందీప్.. పెళ్లి కోసం ఢిల్లీ కోర్టు ఆరు గంటల పెరోల్ ఇచ్చింది. ఇక 'రివాల్వర్ రాణి'గా పేరొందిన అనురాధ చౌదరి అనేక కేసుల్లో నిందితురాలిగా ఉంది. ప్రస్తుతం ఆమె బెయిల్‌పై ఉన్నారు. నాలుగేళ్లుగా వీరిద్దరూ ప్రేమలో ఉన్నారు. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌కు సందీప్ అత్యంత సన్నిహితుడు. ఇతడిపై దోపిడీ, హత్య, హత్యాయత్నం వంటి కేసులున్నాయి.

# జైసల్మేర్‌లో కూలిపోయిన తేజాస్ యుద్ధవిమానం

### సురక్షితంగా బయటపడిన పైలట్



**జైసల్మేర్/న్యూఢిల్లీ, మార్చి 12:** శిక్షణ సమయంలో భారత వైమానిక దళానికి చెందిన తేజాస్ ఎయిర్‌క్రాఫ్ట్ రాజస్థాన్‌లో జైసల్మేర్‌లోని ఓ విద్యార్థి హాస్టల్ కాంపౌండ్‌లో కుప్పకూలింది. అయితే ఆ ఎయిర్‌క్రాఫ్ట్‌లోని పైలెట్ మాత్రం పారాచూట్ సాయంతో సురక్షితంగా బయటపడ్డారు. పైలట్‌కు ఏమయినా గాయాలైన విషయం తెలియరాలేదు. 23 యేళ్ల క్రితం దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించి పరీక్షించిన తేజాస్ జెట్ ఎయిర్‌క్రాఫ్ట్ కూలిపోవడం ఇదే తొలిసారి. ఈ తేలికపాటి యుద్ధవిమానం తేజాస్‌ను 2016లో భారత వైమానిక దళంలో ప్రవేశపట్టారు. ఈ తేజాస్ ఎయిర్‌క్రాఫ్ట్ మంగళవారం మధ్యాహ్నం జైసల్మేర్‌లోని లక్ష్మీచాంద్ సన్వాల్ కాలనీ సమీపంలో ఉన్న విద్యార్థుల వసతిగృహం ఆవరణలో కూలిపోయిందని భారత వైమానిక దళం తెలిపింది. అయితే ఈ ప్రమాదంలో పైలెట్ సురక్షితంగా బయటపడ్డాడని తెలిపింది. కాగా, ఈ సంఘటనపై వైమానిక దళం దర్యాప్తునకు ఆదేశించింది. జైసల్మేర్‌లో మంగళవారం శిక్షణ సమయంలో తేజాస్ ఎయిర్‌క్రాఫ్ట్ గాలిలో చక్కర్లు కొడుతూ కూలిపోయిందని, ఈ ప్రమాదం నుంచి పైలెట్ సురక్షితంగా బయటపడ్డారని ఇండియన్ ఎయిర్ ఫోర్సు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో వెల్లడించింది. ప్రమాదానికి గల కారణాలపై కనుగొనేందుకు కోర్ట్ ఆఫ్ ఎంక్వయిరీని ఏర్పాటు చేసినట్లు ఆ పోస్టులో పేర్కొంది. ఇదిలా ఉండగా కుప్పకూలిన తేజాస్ ఎయిర్‌క్రాఫ్ట్ మంటలను ఆర్పివేశారు. రాజస్థాన్‌లో జరుగుతున్న యుద్ధ విన్యాసాల్లో భాగంగా ఈ యుద్ధ విమానాన్ని తీసుకెళ్లారా అనే విషయం స్పష్టం కావాల్సి ఉందని ఎయిర్‌ఫోర్సు తెలిపింది. ఓ ప్రత్యక్ష సాక్షి కథనం ప్రకారం.. తాను ఈ పక్కనే నిలబడి ఉన్నానని, అదే సమయంలో ఎయిర్‌క్రాఫ్ట్ నుంచి పారాచూట్ తెరుచుకురని పైలట్ సురక్షితంగా బయట పడ్డాడని అన్నారు. ఆ యుద్ధ విమానం భూమిపై పెద్ద శబ్దంతో కూలిపోయిందన్నారు. 45వ స్క్వాడ్రన్ అయిన తేజాస్ తేలికపాటి యుద్ధవిమానం 2016లో భారతవైమానిక దళంలో చేరింది. దీన్ని 'ఫ్లయింగ్ డాగర్స్'గా వ్యవహరిస్తారు. అలాగే నం. 18 స్క్వాడ్రన్ రెండో ఐఎఎఫ్ తేజాస్‌ను 2020లో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం 40 తేజాస్ ఎంకె-1 యుద్ధవిమానాలు భారత వైమానిక దళంలో ఉన్నాయి. రూ. 46వేల కోట్ల విలువైన ఒప్పందంలో భాగంగా 83తేజాస్ యుద్ధ విమానాలు భారత వైమానిక దళానికి సమకూరనున్నాయి.

# బాల్యవివాహాల రద్దును స్వాగతించిన ముస్లిం రాష్ట్రీయమంచ్



**గువాహతి, మార్చి 12:** రాష్ట్రంలోనిముస్లిం సంఘం ప్రభుత్వం బాల్యవివాహాల రద్దుకు మద్దతు పలికింది. వివాదాస్పదంగా మారిన అస్సాం ముస్లిం వివాహాలు, విడాకుల రిజిస్ట్రేషన్ చట్టం రద్దుకు ముస్లిం రాష్ట్రీయమంచ్ ఇందుకు పూర్తిగా మద్దతునిచ్చింది. ఆర్ఎస్ఎస్‌కు అనుబంధంగా ఉన్న ఈ సంస్థ దశాబ్దాలుగా కొనసాగుతున్న బాల్యవివాహాలకు ఈ చట్టం రద్దుతో తెరపడిందని పేర్కొంది. ముస్లిం బాలబాలికలు ఒక ప్రమాదంనుంచి బయటపడినట్లయిందని మంచ్ అస్సాం యూనిట్‌కన్వీనర్ అల్కాస్ హుస్సేన్ అన్నారు. ముఖ్యమంత్రి హిమంతబిశ్వశర్మ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని, ఐదారేళ్ల వయసున్న బాలికల వివాహాలను రద్దుచేయడం మంచినిర్ణయమన్నారు. 2026 నాటికి పూర్తిగా నిర్మూలన జరగాలనే ఆశిస్తున్నట్లు తెలిపారు. కొందరు ముస్లిం ఎమ్మెల్యేలు తమ బ్రాండ్ రాజకీయాలకోసం తపనపడుతున్నారని, ముస్లిం పిల్లలపట్ల వారంతా ఏనాడూ శ్రద్ధచూపించలేదని పేర్కొన్నారు. అయితే ఆలిండియా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ మాత్రం ఈ చట్టరద్దుపట్ల ఎలాంటి ప్రకటన చేయలేదు. విజయావకాశాలను బట్టే అస్సాంలోని 11 స్థానాలకు లోక్‌సభ అభ్యర్థులు ఎంపిక జరిగిందని, రాష్ట్రంలో మూడోవంతు జనాభా ఉన్నప్పటికీ ముస్లింలకు కేటాయించకపోవడం అనేది ఎంతమాత్రం సముచితం కాదని, విజయావకాశాలు బట్టే ఛాన్స్ లభిస్తుందన్నారు. బిజెపి మిత్రపక్షంగా ఉన్న అసోం గణపరిషద్ ముస్లిం మెజార్టీ ఉన్న నియోజకవర్గం ధుబ్రిలో ఒక ముస్లిం అభ్యర్థినే పోటీకి దించింది.

# రైలుపట్టాలపైనే జీవితాన్ని ప్రారంభించా.. ఆ కష్టాలు తెలుసు : ప్రధాని మోడీ



**గాంధీనగర్, మార్చి 12:** రైలు పట్టాలపై తన జీవితాన్ని ప్రారంభించానంటూ ప్రధాని నరేంద్రమోడీ గతాన్ని గుర్తు చేసుకున్నారు. అందుకే అక్కడ ఉండే కష్టాల గురించి బాగా తెలుసన్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా రూ.85 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు మంగళవారం మోడీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. దేశం కోసమే తప్ప, రానున్న ఎన్నికల్లో అధికారం చేజిక్కించుకోవడం కోసం మా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. ఓట్ల కోసమే బిజెపి సర్కార్ ఈ చర్యలను చేపట్టిందంటూ కొందరు తప్పు పడుతున్నారు. అవన్నీ ఆరోపణలు మాత్రమే, నా జీవితాన్ని రైలు పట్టాలపైనే ప్రారంభించా. గతంలో మన రైల్వేల పరిస్థితి ఎంతో అధ్వాన్నంగా ఉండేది. అందుకే ఆ కష్టాల గురించి నాకు బాగా తెలుసు. గత తరాలు అను భవించిన బాధలను భవిష్యత్తు తరాలకు ఇవ్వకుండా ఉండడమే మోడీ గ్యారెంటీ అని అన్నారు. పదేళ్లుగా రైల్వేల అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం ఎంత కృషి చేసిందన్నారు. గతంతో పోలిస్తే ఆరింతల అధిక మొత్తాన్ని ఖర్చు పెట్టినట్లు తెలిపారు. కేవలం రెండు నెలల్లోనే రూ.11 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టు లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశామని మోడీ పేర్కొన్నారు. ప్రత్యేక రైల్వే బడ్జెట్‌ను నిలిపివేసి కేంద్ర బడ్జెట్‌లో చేర్చామని దీని వల్ల ప్రభుత్వ నిధులు రైల్వేల అభివృద్ధికి వినియోగించేలా తోడ్పడుతుందని అన్నారు. అయోధ్య కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 350 ఆస్తా రైళ్ల ద్వారా ఇప్పటి వరకు 4.5 లక్షల మందికి శ్రీరాముడి దర్శనం కల్పించామని అన్నారు.

# రూ. 480 కోట్ల డ్రగ్స్ పట్టివేత..ఆరుగురు పాకిస్థానీల అరెస్టు!

**అహ్మదాబాద్, మార్చి 12:** అరేబియా సముద్రంలో ఇండియన్ కోస్ట్‌గార్డ్, గుజరాత్ ఏటీఎష్ ఎటీఎస్ ఎన్‌సీబీ సంయుక్తంగా భారీ ఆపరేషన్ నిర్వహించింది. ఈ జాయింట్ ఆపరేషన్‌లో ఆరుగురు పాకిస్తానీ పౌరులను అదుపులోకి తీసుకోవడంతోపాటు పెద్ద ఎత్తున డ్రగ్స్ స్వాధీనం చేసుకుంది. ఈ విషయాన్ని ఎన్‌సీబీ అధికారులు సమాచారం అందించారు. అయితే, అరస్టయిన పాకిస్తానీల నుంచి రూ. 480 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. భారత్‌కోస్ట్ గార్డ్, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో, గుజరాత్ యాంటీ టెర్రరిజం స్వాడ్ సంయుక్తంగా అంతర్జాతీయ సముద్ర సరిహద్దురేఖకు సమీపంలోన అరేబియా సముద్రంలో జాయింట్ ఆపరేషన్ నిర్వహించనట్లు తెలిపారు. 11,12 మధ్యన రాత్రి ఈ జాయింట్ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. పోరుబందర్‌కు 350 కిలో మీటర్ల దూరంలో అరేబియా సముద్రంలో భారత తీర రక్షణదళనౌకలు డోర్నియర్ ఎయిర్‌క్రాఫ్ట్ సమన్వయంతో సీ-ఎయిర్ ఆపరేషన్ పడవలను అడ్డగించినట్లు తెలిపారు. బోటు నుంచి ఆరుగురు సిబ్బంది, 80 కిలోల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. దాని విలువ 480 కోట్లు ఉందని తెలిపారు. గత నెలలో ఆరేబియా సముద్ర ఎజెన్సీ నిర్వహించిన రెండో అతిపెద్ద యాంటీ నార్కోటిక్ ఆపరేష్ అన్నారు. ఫిబ్రవరి 26న పోరుబందర్‌లో ఐదుగురు విదేశీయుల మషీష్‌తో సహా 3,300 కిలోల మాదక ద్రవ్యాలతో పట్టుబడిన విషయం తెలిసిందే.

# ఉగ్రవాదుల రక్షణకు వీటోనా? ఇవేం ద్వంద్వ ప్రమాణాలంటూ నిలదీసిన భారత్!

**న్యూఢిల్లీ, మార్చి 12:** ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్న దుండగులను ఐక్యరాజ్యసమితి భద్రతామండలి ఉగ్రవాదుల జాబితాలో చేర్చకుండా అడ్డుకునేందుకుభద్రతామండలిలోని కొన్ని శాశ్వత సభ్యదేశాలు వీటోను వినియోగించడాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశంలో భారత ప్రతినిధి రుచిరా కాంబోజ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. చైనాను లక్ష్యంగా చేసుకుని మాట్లాడుతూ ఉగ్రవాదులకు సంబంధించి సరైన ఆధారాలు సమర్పించిన సమయంలో ఉగ్రవాదుల జాబితాలో చేర్చకుండా ఏవేవో కారణాలతో అడ్డుపడుతూ ఉగ్రవాద నిరోధంపై కట్టుబడి ఉన్నట్లు మాట్లాడటం రెండు నాలుకల ధోరణికి నిదర్శనం అనిదుయ్యబట్టారు. గతేడాది పాక్ ఉగ్రవాది సాజిద్ మిర్‌ను ఐక్యరాజ్యసమితి 1267అల్‌ఖైదా ఆంక్షల కమిటీ జాబితాలో చేర్చాలని అమెరికా ప్రతిపాదించింది. చైనా సాంకేతిక కారణాలను చూపుతూ నిలిపివేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీ లిస్టింగ్ చేసిన నిర్ణయాలు తెలుస్తాయని, కానీ నిరాకరించిన ప్రతిపాదనల వివరాలు మాత్రం



బహిర్గతం కావడం లేదని కాంబోజ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షక దళంలో అత్యధికంగా బలగాలను పంపిస్తున్న దేశం భారత్ అని కాంబోజ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. శాంతి పరిరక్షక బలగాలను సమ కూర్చేదేశాల ఆందోళనలను పరిశీలనలోకి తీసుకోవాలని కోరుతున్నాం. భద్రతామండలి అజెండాను పునఃసమీక్షించాల్సిన అవసరముంది. సంబంధంలేని అంశాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థలు కొందరికి అనుకూలంగా పని చేయడం, సంస్థ ప్రమాణాలకు విరుద్ధమన్నారు.

# పేరుపాలెం బీచ్ కు రాష్ట్రంలో రెండో స్థానం

## తీరం రహదారులు కోస్తా ప్రజలుకు అంకితం - చీఫ్ విప్ ముదునూరీ ప్రసాద్ రాజు



ప్రభాతవార్త.... మొగల్తూరు : తీరప్రాంత గ్రామాల్లో కోట్లాది రూపాయలతో నిర్మించిన, రహదారులను ఈ ప్రాంత ప్రజలకు అంకితం చేస్తున్నానని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. మంగళవారం మండలంలోని పాతపాడు, పేరుపాలెం,కెపిపాలెం గ్రామాల్లో పలు రహదారుల అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, ప్రారంబోత్సవాలు నిర్వహించారు. పాతపాడు గ్రామంలో రూ :27.6 లక్షలతో చేపట్టిన మంచినీటి సరఫరా పనులకు, పేరుపాలెంలో రూ. 28,కోట్లుతో నిర్మిస్తున్న ముత్యాలపల్లి-మోళ్ళపర్రు సీసీ రోడుకు, 'పేరుపాలెం బీచ్ లో రూ. 4. 80లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం, అదే గ్రామంలో మెట్రేవు నుండి మోళ్ళపర్రు వరుకు రూ :8,కోట్లతో నిర్మించే సీసీ రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. కెపిపాలెం సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిష్ ఆంధ్రా దుకాణాన్ని ఆయన ప్రారంబించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ . కెపిపాలెం, పేరుపాలెం బీచ్లను అనుసందానం చేస్తూ రహదారులు నిర్మాణం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. 2020లో బీచ్ ఫెస్టివల్ నిర్వహించి కెపిపాలెం. పేరుపాలెం బీచ్లకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేరున నామకరణం చేసిన ఘనతకూడా తమకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో గ్రేడ్ వన్ బీచ్ గా వైజాగ్ లోని బీమిలీ బీచ్ ప్రసిద్ధి చెందితే గ్రేడ్ టూగా పేరుపాలెం బీచ్ పేరు దక్కించుకుందన్నారు. దీంతో బీచ్ మరింత బివృద్ధికి సులభం అవుతుందన్నారు. మోళ్ళపర్రు నుండి కెపిపాలెం బీచ్లకు డబుల్ రోడ్డులు నిర్మాణం చేపట్టగా ఇప్పటికే ఒక లైన్ రహదారి పూర్తి అయ్యిందన్నారు. మరో లైన్ రహదారి నిర్మాణ దశలో ఉందన్నారు. ముత్యాలపల్లి నుండి మోళ్ళపర్రు వరకూ రహదారి పనులు 30 శాతం పూర్తి అయ్యాయని మిగిలిన పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ముందుగా పేరుపాలెం నార్త్ గ్రామానికి చేరుకున్న ఆయన వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహనికి పూల మాలలు వేసి నివాళు



లర్పించారు. అదే గ్రామంలోరూ :15, లక్షలు పంచాయతీ నిధులతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్సు ఆయన ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్లు తిరుమాని విజయలక్ష్మి, పేరుపాలెం వెంకన్న, కడలి సోంబాబు, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, ఎంపీటీసీ డివివి సత్యనారాయణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్రి ఏసుబాబు, అందే భుజంగరావు, కవురు సాయి, ఓసూరి విజ్జిబాబు, పోతుల రమేష్, కొల్లాబత్తుల రవి కుమార్, ఉంగరాల పాణి, కందులపాటి రాజేశ్వరరావు, మెండి వెంకట రత్నం. రేవు రాంబాబు, తన్నీడి గిరి, పత్తి రాంబాబు, మోటుపల్లి రామభాస్కరరావు. సరిపల్లి సుబ్బరాజు, కనుమూరి ఆంజనేయరాజు, అయితం చిన్ని, అల్లం చిన్నా, చినిమిల్లి చందు తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# ఏలూరులో గుడ్ షెడ్ ఆధునికత పనులకు శంకుస్థాపన చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్





ప్రభాతవార్త-ఏలూరు : దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం దేశంలోని పలు రైల్వే ప్రాజెక్టులకు వర్చువల్ రీతిలో శంఖుస్థాపన చేసి జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏలూరు రైల్వే స్టేషన్ లోని గూడ్స్ షెడ్ ఆధునికీకరణ పనులకు కూడా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏలూరు రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర గవర్నర్ ను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, ఏలూరు రేంజి ఐజి జివిజి.అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, విజయవాడ రైల్వే డీఆర్ఎం నరేంద్ర ఏ.పాటిల్ ప్రభృతులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్ర కుమార్, ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, దక్షిణ మధ్య రైల్వే ఏజీఎం ఆర్.ధనుంజయులు, ఏలూరు ఆర్డీఓ ఎన్ఎస్.కె.ఖాజావలి ప్రభృతులు పాల్గొన్నారు.









4 కోట్ల 80 లక్షల రూపాయలతో నిర్మాణం పూర్తి చేసుకుని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు చేతుల మీదుగా ప్రారంభోత్సవమ్ జరిగిన పేరుపాలెం బీచ్ రోడ్...

# ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారులు కీలకం :కలెక్టర్

భీమవరం మార్చి 12 ప్రభాతవార్త :ఎన్నికలు సక్రమ నిర్వహణలో రిటర్నింగ్ అధికారులపై గురుతరమైన బాధ్యత ఉందని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు.మంగళవారము స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో సమావేశమయ్యి ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన విదివిధానాలు, ఎన్నికలకు సంబంధించి అర్.ఓ స్థాయిలో ఉత్తర్వులు, నామినేషన్ల ప్రక్రియ, పోస్టల్ బ్యాలెట్, నియోజవర్గ స్థాయిలో శిక్షణా తరగతుల ఏర్పాటు, శిక్షణా సెంటర్స్ గుర్తింపు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, యం.సి.సి, ఎన్నికల వ్యయం, ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి, వి.ఎస్.టి, వి వి టి, అకౌంట్స్, ఫిర్యాదులు, రిపోర్ట్స్, రవాణా, పోలింగ్ కేంద్రాల మేనేజ్మెంట్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఎన్ని సార్లు ఎన్నికల విధులు నిర్వహించినను మళ్ళీ ఎప్పుడు కొత్తగా ఉంటుందన్నారు. ఎన్నికల విధులకు సంబంధించిన హ్యాండ్ బుక్ ను పూర్తిగా చదువుకోవడం వల్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించవచ్చున్నారు. వివిధ రకాల మేనేజ్మెంట్ టిమ్స్ అధికారులు సిబ్బంది సమన్వయం చేసుకొని ఎలాంటి చిన్న పొరపాట్లు జరగకుండా ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చిన వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ (యం సి సి) అములలో ఉంటుందన్నారు. ఎన్నికల విభాగంలో మోడల్ కోడ్ అప్ కంటాక్ట్ (యం సి సి) చాలా ముఖ్యమైనదన్నారు. జిల్లా కేంద్రం కలెక్టరేట్ నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా నియోజకవర్గ స్థాయిలో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. కంట్రోల్ రూమ్ నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించి రిపోర్టును ఆర్ ఓ ద్వారా



జిల్లా ఎన్నికల అధికారికి పంపించాలన్నారు. ప్రతి ఒక్క ఫిర్యాదును పేపర్ పై పెట్టాలన్నారు, సి విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను 100 నిమిషాల వ్యవధిలోనే పరిశీలించి వాటికి సంబంధించిన రిపోర్టును జిల్లా ఎన్నికల అధికారికి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి పంపించాలన్నారు. ఏ రోజుకు సంబంధించిన రిపోర్ట్స్ ను అదే రోజు పంపించాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి మౌలిక సదుపాయాలు ఇంటర్నెట్ సౌకర్యం ఉన్నదా లేదాని ఏఈఆర్ ఓ లు పరిశీలించి నివేదికను జిల్లా ఎన్నికలు ఎన్నికల అధికారికి పంపించాలన్నారు. వివిధ రకాల మేనేజ్మెంట్ టిమ్స్ కు సంబంధించి వీడియో గ్రాఫి చేయాలన్నారు. ఎన్నికల విధులలో నిర్లక్ష్యం చేసినచో చాలా ఇబ్బందులు పడవలసిస్తుందని తెలిపారు. నియోజకవర్గం పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల పరిశీలకులు నియోజకవర్గానికి రావడం జరుగుతుందని, వారు మీరు చేసే ప్రతి ఒక్క అంశాన్ని క్షుణంగా పరిశీలిస్తుంటారని, అందుకోసం అధికారులందరు జాగ్రత్తగా బాధ్యతతో వారి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఏదైనా తెలియకపోతే ముందుగా తెలుసుకొని పని చెయాలని, ఎన్నికలు పూర్తి అయినంతవరకు యం సి సి ఆములులలో ఉంటుందన్నారు. మండలాల పరిధిలో యం సి సి కి సంబంధించి మండల స్థాయిలో యంపీడీఓలు, మున్సిపల్ పరిధిలో కమిషనర్లు పరిశీలించాలన్నారు. ఎలక్షన్స్ కోడ్ వచ్చినప్పటి నుండి ప్రభుత్వ మరియ ప్రవేటు స్థలలలో రాజకీయ పార్టీలు నిర్వహించే సమావేశాలకు సంబంధించి ముందుగా డిఎస్పీ నుండి పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుందన్న ఆ సమాచారాన్ని రాజకీయ పార్టీల నాయకులకు తెలియజేయాలన్నారు. రాజకీయ పార్టీలు నిర్వహించే సమావేశాలకు సంబంధించి ఖర్చును ఆ యా పార్టీల అకౌంట్స్ జమచేయాలని, నామినేషన్ వేసిన రోజు నుండి ఖర్చులు అభ్యర్థి ఖాతాలకు జమచేయాలన్నారు. అకౌంట్స్ టిమ్స్ తప్పని సరిగా ఏ రోజు చేసిన ఖర్చులను ఆరోజే షాడో రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ఎస్ ఎస్ టి మరియు ఎఫ్ ఎస్ టి టిమ్స్ ప్రతి రోజు జరిగిన సంఘనట కు సంబందించి వివరాలు తో పాటుగా వీడియో గ్రాఫి చేసి పంచనాం నివేదికను జిల్లా ఎన్నికల అధికారికి, జిల్లా ఎస్పీకి నివేదికను పంపించాలన్నారు. ఎలక్షన్స్ విధులలో ఏది తేలికగా తీసుకోకూడదన్నారు. ఎలక్షన్ కోడ్ వచ్చిన వెంటనే ప్రతి కార్యలయాలలో ప్రభుత్వ అభివృద్ధికి సంబంధించి ఫొటోస్, బ్యానర్లు వెంటనే తొలిగించాలన్నారు. ప్రచార సమయంలో ఎవ్వరైనా ఓటర్ల కు డబ్బులు, ఆర్టికల్స్, మద్యం పంపిణీ చేసే సమయంలో ఎఫ్ ఎస్ టి టిమ్స్ తప్పని సరిగా వీడియో గ్రాఫి చేయాలన్నారు. స్విఫ్ ద్వారా ప్రతి రోజు ఒక వార్డు,పంచాయతీ పరిధిలో గ్రామాల నందు ఎన్నికల కు సంబంధించి ర్యాలీలు, ఓటు హక్కు వినియోగం పై ఓటర్లు కు అవగాహన కల్పించి ఫొటోలు యాప్ లో అప్ లోడు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా రెవిన్యూ అధికారి బి. శివనారాయణ రెడ్డి, రిటర్నింగ్ అధికారులు కె.శ్రీనివాసులు రాజు, కె.చెన్నయ్య, స్వామి నాయుడు, వెంకట రమణ, ఎలక్షన్స్ సూపర్డెంటు సి. హెచ్.దుర్గా ప్రసాదు, ఎలక్షన్స్ డిప్యూటీ తహాశీల్దారు యం.సన్యాసిరావు, పాల్గొన్నారు.

# పాస్టర్లను ఆదుకున్న ఏకైక సీఎం జగన్

## - ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు, మార్చి 12 ప్రభాతవార్త:: రాష్ట్రంలోని పాస్టర్లకు నెలకు రూ.5 వేల గౌరవ వేతనం అందించి , వారిని ఆదుకున్న ఏకైక ప్రభుత్వం వై.ఎస్.జగన్మోహనరెడ్డి ప్రభుత్వం మాత్రమేనని, పాస్టర్లందరూ ఎల్లవేళలా సీఎం జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండాలని నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పా రావు అన్నారు. పట్టణంలో నూజివీడు డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ జనరల్ బాడీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథి ఎమ్మెల్యే ప్రతాప్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేసి పాస్టర్లందరికీ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో తాను ఎమ్మె ల్యేగా, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ పోటీ చేస్తు న్నారని, పాస్టర్లందరూ అండగా ఉండాలన్నారు.సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వచ్చే ఎన్నికలలో తమను గెలిపించాలన్నారు. సీఎం వైఎస్ జగన్మోహ న్రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. లోక రక్షకుడు ఏసుక్రీస్తు అంటే తనకు ఎంతో నమ్మకమని, ప్రతిఏటా గుణదల తిరునాళ్ళ, సిలువ గట్టు తిరునాళ్లలో ఏసుక్రీస్తును దర్శించుకుంటానన్నారు. పాస్టర్లకు ఎమ్మార్ అప్పారావు కాలనీలో 5 సెంట్ల స్థలాన్ని అడిగిన వెంటనే కేటాయించామని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఇక్కడ క్రిస్టియన్ కమ్యునిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు.

**నూజివీడు డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్**

చైర్మన్ కేటీ ప్రభాకర్రావు, అంతర్జాతీయ ప్రసంగీకులు పి.జీవన్ కుమార్, బండి ఐజాక్, ముసునూరు జెడ్పీటీసీ సభ్యులు వరికూటి ప్రతాప్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు, కో-ఆప్షన్ సభ్యులు లాం ప్రసాదరావు, వైఎ స్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షులు పిల్లా చరణ్, ఆగిరపల్లి కన్వీనర్స్ చినబాబు పెదబాబు పలువురు కౌన్సిలర్లు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గం ఇదే అనంతరం నూజివీడు డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. చైర్మన్ కేటీ ప్రభాకర్రావు, అధ్యక్షులుగా పి. ఇమ్మానుయేలు, ఉపాధ్యక్షులుగా తలారి సూర్యప్ర కాష్, జీ మహేష్,



ప్రధాన కార్యదర్శిగా టీ లాజరస్, కోశాధికారిగా తలారి జీవరత్నం, సంయుక్త కార్యదర్శులుగా పీ వెంకటేశ్వరరావు, డి. ప్రభు కిషోర్, వై. సురేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నాయక్, దేవ సహాయం, యేసేపు. జాన్ పాల్, ఎం.రాజు ఎన్నికయ్యారు..

# ఎన్నికల్లో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త తీసుకోవాలి :కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ

భీమవరం మార్చి12ప్రభాతవార్త :సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్ ను పక్కాగా గుర్తించి, సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంభందిత అధికారులను ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశమందిరంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అజిత వేజెండ్లతో కలిసి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్, ప్రాంతాల గుర్తింపు, ముందస్తు చర్యలుపై జిల్లాలోని అన్ని నియోజకవర్గాల అర్.ఓ.లు, ఎఇఆర్ ఓలు (తహాశీల్దార్లు), నియోజకవర్గ ఈఆర్ఓలు, పోలీసు అధికారులు, తదితరులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు అనుకూలమైన వాతావరణానికి అధికారులు కృషి చేయాలన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్, ప్రాంతాలను ముందస్తుగా తీసుకోవాలిసిన చర్యలపై



ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. ఇప్పటికే కొన్ని సున్నితమైన, సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లను గుర్తించారని గత ఎన్నికల సమయాల్లో జరిగిన గొడవలు, ప్రలోభాలు, మతపరమైన ఘర్షణలు, రాజకీయపరమైన ఘర్షణలు, ఫిర్యాదులు, ఓటర్లను భయభ్రాంతులు చేయడం మొదలగు విషయాలను పరిశీలించి ఇంకా ఏవైనా సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్ ఉంటే తక్షణమే గుర్తించి రిపోర్ట్స్ ను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అజిత వేజెండ్ల మాట్లాడుతూ గత ఎన్నికలలో ఎదురైయిన ప్రతి సంఘటనను పరిగణలోనికి తీసుకుని సమీక్షించుకోవలన్నారు. బైయిండవర్ చేయవలసిన వారిని గుర్తించి బైయిండవర్ చేయాలన్నారు. కులాలు, మతాలు కారణం గొడవలు తలెత్తకుండా ముందస్తుగా గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను చిన్న సంఘటన కూడా జరగకుండా ఎన్నికలు పూర్తి చేయుటకు పక్కా ప్రణాళికలను అధికారులు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి బి.శివనారాయణ రెడ్డి, జిల్లా ఏయస్పి వి.భీమారావు, సెబ్ ఏయస్పి ఏటివి రవి కుమార్, భీమవరం ఆర్డీవో కే.శ్రీనివాసులు రాజు, తాడేపల్లిగూడెం ఆర్డీవో కె.చెన్నయ్య, తణుకు పురపాలక సంఘం కమీషనరు బి.వెంకట రమణ, స్వామి నాయుడు, డి ఎస్ పిలు, సి.ఐలు, ఎస్ హెచ్ ఓ లు, ఎలక్షన్ సూపరింటెండెంటు సి. హెచ్.దుర్గా ప్రసాదు, డిప్యూటీ తహశీల్దారు యం.సన్యాసి రావు, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే క్రీడాకారిణి వైష్ణవికి మంత్రి సాయం

అత్తిలి- మార్చి 11( ప్రభాత వార్త):తణుకుకు చెందిన 11 సంవత్సరాల చిన్నారి బొర్రా సౌమ్య శ్రీ వైష్ణవి కరాటేలో చూపిస్తున్న ప్రతిభకు రాష్ట్ర పౌరసరఫరాల , వినియోగదారులు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు రూ. 15వేలు ప్రోత్సాహక సాయాన్ని అందచేశారు. తణుకు మంత్రి క్యాంపు కార్యాలయంలో జాతీయ స్థాయిలో ఈనెల 28 లక్నోలో నిర్వహించనున్న టోర్నమెంట్లో పాల్గొనేందుకు వెళ్లనున్న నేపథ్యంలో మంత్రి కారుమూరి అభినందిస్తూ కారుమూరి సేవాసమితి ద్వారా ఈ ప్రోత్సాహకాన్ని అందచేశారు. క్రీడాకారులను ప్రోత్సహించాలనే తపన తనకుందని జాతీయ స్థాయిలో తణుకుకు చెందిన చిన్నారి అత్యుత్తమ ప్రదర్శన చూపించి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గతేడాది డిశంబరులో కనిగిరిలో నిర్వహించిన కరాటే టోర్నమెంట్ లో జిజూక్స్ విభాగంలో ఇచ్చిన ప్రదర్శన ద్వారా నేషనల్ స్థాయికి ఎంపికైనట్లు తండ్రి



బొర్రా పోతురాజు తెలిపారు. లక్నోలో విజేతగా నిలిస్తే ఏషియన్ గేమ్స్ లో పాల్గొనేందుకు అర్హత సాధిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ పట్టణ కన్వీనర్ యిండుగపల్లి బలరామకృష్ణ, వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు మంగెన సూర్య, తణుకు మండల అధ్యక్షులు బోడపాటి వీర్రాజు, రేలంగి రాంబాబు, జిలానీ, ఉమ్మిడిసింగ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పెనుమంట్ర, మార్చి-12, ప్రభాతవార్త: పెనుమంట్ర తహసీల్దార్ కార్యాలయం సమీపంలో మంగళవారం ఎదురు ఎదురుగా రెండు మోటార్ సైకిల్ లు వేగంగా ఢీ కొనడంతో మోటారు సైకిల్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో బ్రాహ్మణ చెరువు గ్రామానికి చెందిన కడలి గోవింద్ (33)కి తలకి తీవ్రంగా గాయం కాగా, సుమారు 35 సంవత్సరాల వయసు కలిగిన గుర్తుతెలియని వ్యక్తికి తలకి తీవ్రమైన గాయమై అధిక రక్తస్రావం కావడంతో స్థానికులు పెనుమంట్ర 108 వాహనానికి అందించగా అందుకున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ బాలకృష్ణ, పైలెట్ బ్రహ్మాజీ హుటాహుటిన సంఘటన చేరుకోగా, ప్రాథమిక వైద్యం చేసి మెరుగైన వైద్యం నిమిత్తం తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో కొనఊపిరితో ఉన్న గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు.



# ఆమరణ దీక్షను తాత్కాలిక వాయిదా వేసిన జనసేన నేత అప్పల నాయుడు

## -పార్టీ సముచిత గుర్తింపు ఇవ్వకపోతే ఆమరణ దీక్ష చేపట్టేందుకు వెనకాడను

ప్రభాతవార్త-ఏలూరు : ఈ నెల 14వ తేదీన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున రెడ్డి అప్పలనాయుడు నిర్వహించబోయే ఆమరణ నిరాహార దీక్షను పార్టీ అధినేతల సూచనలతో తాత్కాలికంగా వాయిదా వేశారు. ఏలూరు నియోజకవర్గ ఉమ్మడి పార్టీ అభ్యర్థిగా జనసేన నేత రెడ్డి అప్పలనాయుడుని ప్రకటిస్తారని జనసైనికులు అంతా ఎదురుచూసిన తరుణంలో ఊహించని విధంగా తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా టిడిపి నాయకుడైన బడేటి చంటిని ప్రకటించారు. దీంతో ఆవేదన చెందిన జనసైనికులు అంతా "అసంతృప్తి గళం వినిపించారు" ఇందులో భాగంగానే దఫ దఫాలుగా జనసైనికులు తమ నిరసన వ్యక్తం చేయడంతో పాటు నేరుగా ఆశావహులైన రెడ్డి అప్పలనాయుడితో ఆమరణ దీక్ష చేపట్టే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 14వ తేదీన పార్టీ ఆవిర్భావం దినోత్సవం రోజున రెడ్డి అప్పలనాయుడు ఆమరణ దీక్ష చేపట్టేందుకు సన్నద్ధం అవుతున్న తరుణంలో సమాచారం అందుకున్న పార్టీ అధిష్టానం బుజ్జగింపులకు తెరలేపింది. ఈ నేపథ్యంలో తాడేపల్లిగూడెం ఇన్చార్జి అయిన బొలిశెట్టి శ్రీనివాస్ ను రంగంలోకి దింపి రెడ్డి అప్పలనాయుడిని బుజ్జగించే బాధ్యతను అధిష్టానం అప్పగించింది. దీంతో శ్రీనివాస్ మంగళవారం ఏలూరు చేరుకొని స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో రెడ్డి అప్పలనాయుడుతో సమావేశమయ్యారు. అనంతరం ఉమ్మడిగా మీడియా ముందుకు వచ్చి తాత్కాలికంగా అప్పలనాయుడు తన ఆమరణ దీక్షను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రెడ్డి అప్పలనాయుడు కి పార్టీ అధిష్టానం తగు గౌరవం కల్పించేందుకు తనది హామీ అంటూ బొలిశెట్టి శ్రీనివాస్ మీడియా ముందు వెల్లడించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ పార్టీ పొత్తు ధర్మం పాటిస్తూ అందులో భాగంగా ఏలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సీటుని మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీకి కేటాయించడంలో తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, కానీ పార్టీ అధిష్టానం నుండి ఎటువంటి పిలుపు రాలేదన్న మనస్తాపంతోనే నిరాహారదీక్ష కార్యక్రమానికి జనసేన కార్యకర్తలు సూచించడంతో



సిద్ధమైనట్లు వివరించారు. ఒకవేళ పార్టీ నుంచి ఎటువంటి హామీ రాకపోతే నిరాహార దీక్ష చేయడానికి వెనుకాడబోనని రెడ్డి అప్పలనాయుడు పార్టీ అధిష్టానానికి అల్టిమేటం జారీ చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో సమావేశంలో ఉభయగోదావరి జిల్లాల ఎన్నికల సమన్వయకర్త బీవి.రాఘవయ్య చౌదరి, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర కమిటీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# వరిఘేడులో జగనన్న ఆరోగ్య సురక్ష



అత్తిలి - మార్చి12( ప్రభాత వార్త ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2 వ విడత ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరిఘేడు సర్పంచ్ పంపన సత్యవతి అన్నారు. గ్రామంలో నిర్వహించిన కార్యక్రమములో సర్పంచ్ పంపన సత్యవతి శిబిరాన్నిప్రారంభించారు. .జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను అందచేశారు. కార్యక్రమములో అత్తిలి పిహెచ్సి వైద్యులు టి కిరణ్మయి, డాక్టర్ శాంతి , డాక్టర్ ఆర్ . జ్యోతి కృష్ణ , సిబ్బంది ప్రమీలా రాణి,, పి . అమ్మాజీ , ఎస్. వెంకటరాజు, బి . స్వరూప రాణి, టి. రత్న కుమారి జేఎస్ గనిరాజు పాల్గొన్నారు. వైద్య శిబిరంలో సాధారణ పరీక్షలు 273 మందికి, కంటి వైద్య సేవలు 18మంది కి ఆర్థో పెడిక్ సంబంధించి 31 మందికి సేవలు అందించారు.

## శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో ఆకర్షనీయంగా 'సైన్స్ ఫెయిర్'



భీమవరం మార్చి 12 ప్రభాతవార్త :శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో బిఎస్సి (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, రోబోటిక్స్ మరియు కంప్యూటర్ సైన్స్) చదువుతున్న విద్యార్థులు 'సైన్స్ ఫెయిర్' నిర్వహించారు కళాశాల డైరెక్టర్ ఎం. శ్రీనివాస్ ప్రోత్సాహం తో ఇది జరిగింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్ ఏ.అనురాధ మాట్లాడుతూ, బిఎస్సి (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, రోబోటిక్స్ మరియు కంప్యూటర్ సైన్స్) చదువుతున్న విద్యార్థులు డిఫరెంట్ టైప్స్ అఫ్ ప్రోబ్స్ తయారుచేసి 'రోబో రేస్ ప్రోగ్రామ్' రోబోట్ మోడల్స్ ను తయారుచేసి డిఫరెంట్ టైప్స్ ప్రాజెక్ట్ లను ప్రెసెంట్ చేసారన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు కార్యక్రమానికి న్యాయ నిర్ణేతగ ఆదిత్య డిగ్రీ కళాశాలల 'ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, రోబోటిక్స్' ఇంచార్జి సిద్దార్థ్ రెడ్డి విచ్చేసి విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మావుళ్ళు, న్.స్.స్. ప్రోగ్రాం ఆఫీసర్ బ్రహ్మం మరియు కళాశాల ఏ.ఓ.సురేష్, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ రోబోటిక్స్ అధ్యాపకులు బి.అమర్ శివ మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల బాండ్ల పై సీపీఎం నిరసన



అత్తిలి - మార్చి 12( ప్రభాత వార్త ): ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమైనదని దానిని తక్షణం రద్దు చేయాలని సిపిఎం వేల్పూరు గ్రామ కార్యదర్శి బళ్ళ చిన వీరభద్ర రావు డిమాండ్ చేశారు. సిపిఎం కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు వేల్పురు ఎస్ బి ఐ వద్ద సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. బ్యాంకు మేనేజర్ బి. శరత్ గోపాల్ కి వినతి పత్రం అందజేశారు. . ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన ఎన్నికల బాండ్ల పథకం నిమిత్తం 2019 ఏప్రిల్ నుండి కార్పొరేట్ లు,బడా కంపెనీలు కొనుగోలు చేసిన ఎన్నికల బాండ్ల వివరాలన్నింటినీ తప్పనిసరిగా బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎస్ బి ఐ తక్షణం అమలు చేయాలని కోరారు. ఎన్నికల బాండ్ల లావాదేవీలకు సంబంధించి వివరాలు మార్చి 13 కల్లా ఎన్నికల కమిషన్ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేస్తే జూన్ 30 వరకు మరికొంత సమయం కావాలని ఎస్ బి ఐ తిరిగి కోర్టును ఆశ్రయించడం హాస్యాస్పదం గా ఉందని విమర్శించారు . ఇప్పటికైనా ఎస్ బి ఐ స్పందించి సుప్రీంకోర్టు తీర్పు గౌరవించి అవినీతిని అరికట్టేందుకు ఎన్నికల బాండ్ల వివరాలను ప్రకటించాలని వీరభద్రరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాసా వెంకటేశ్వరరావు, తిరునాదం వెంకటేశ్వరరావు, వాటాల నాగేశ్వరరావు,కుడకా వీరభద్రరావు, విశ్వనాథం సుబ్బారావు,మల్లేశ్వరపు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు .

# అనధికార మట్టి పూడికలు...

### కనుమరుగుతున్న పచ్చటి వరి చేలు... కాసుల మత్తులో అధికారులు...



ఆకివీడు. మార్చి12 . ప్రభాతవార్త : అనధికారిక మట్టిపూడుకులు ఆకివీడు మండల కేంద్రం లో యదేచుగా సాగుతున్నాయి. ఈరోజు చూసిన వరి చేలు మరుచుట రోజుకి మట్టి పుడుకులతో కనుమరుగుతున్నాయి. ఏ టువంటి అధికారిక అనుమతులు లేకుండానే ఈ పూడికలు ఆకివీడు బైపాస్ రోడ్డు లోని విద్యుత్తు ఎప్డిఓ కార్యాలయానికి కూత వేటు దూరంలో జోరుగా సాగుతున్నాయి. ఈ అనాధికారిక మట్టిపూడుకలను చూసేవారే గాని ఆపేవారు లేరు. దీంతో మట్టి పూడికలు మూడు పూలు ఆరు కాయలుగా జోరుగా సాగుతున్నాయి. రెవెన్యూ, నగర పంచాయతీ అధికారులకు సమాచారం ఉన్న అటువైపు కన్నెత్తి చూసే పాపాన పోలేదని మండలంలో జోరుగా ప్రచారం సాగుతుంది. ఈ అనాధికారిక మట్టిపూడుకులలో సంబంధిత అధికారులకు భారీ స్థాయిలు ముడుపులు చేతులు మారినట్లు జోరుగా ప్రసారం సాగుతుంది. గత కొన్ని రోజులుగా పూడికలు వందలాది మట్టి ట్రాక్టర్లు మట్టిని తరలించి పచ్చటి వరి చేలను మెరక చేసేస్తున్నారు. ఈ పూడిక తతంగం అంతా రహదారిని అనుకుని ఉన్నప్పటికీ రెవెన్యూ, నగర పంచాయతీ అధికారులు చూచి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రసారం జోరుగా సాగుతుంది. ప్రభుత్వానికి ఎటువంటి రుసుము చెల్లించకుండా పూడుకులు సాగుతూ ఉండటంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతుందని పలు విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ ,నగర పంచాయతీ అధికారులు కాసులు మత్తులో జో గకుండా అనధికారిక మట్టి రవాణాను, మట్టిపూడుకులను నిలుపుదల చేసి, అనాధికారిక పూ డికలు చేపట్టిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయుకులు, అభ్యుదయవాదులు, స్వచ్ఛంద సంస్థ నాయకులు, డిమాండ్ చేస్తున్నారు.

## పదేళ్లు కష్టపడ్డానా లేదా మీరే చెప్పండి - మాజీ ఎమ్మెల్యే ముద్రబోయిన



చాట్రాయి, మార్చి 12,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీని నమ్ముకుని నూజివీడు నియోజకవర్గంలో పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించి కష్టపడ్డానా లేదా అనే విషయం ప్రజలే మాజీ ఎమ్మెల్యే, మాజీ నూజివీడు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ ముద్ర బోయిన వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం చాట్రాయి మండలం కృష్ణారావు పాలెం గ్రామంలో ఆత్మీయ సదస్సును నిర్వహించారు. ఆ గ్రామంలో ముద్రబోయినకు ఘన స్వాగతం లభించింది. అంతేకాకుండా మహిళలు ఇంటి నుండి వచ్చి హారతులు పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో గడపగడపకు తిరిగానని కానీ పార్టీ నన్ను చివరి క్షణంలో మోసం చేసిందని ఆయన విలపించారు. పార్టీ కష్టకాలంలో నూజివీడులో తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నానని చెప్పారు. స్థానికంగా ఉండి స్థానికుడును అనిపించుకుని ప్రజలకు అండగా ఉండి 2024లో గెలుపే లక్ష్యంగా పనిచేశానని చెప్పారు. ఇందుకోసమే నూజివీడులో తెలుగుదేశం పార్టీకి కార్యాలయం కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించడంతో పాటు ప్రజల పక్షాన పోరాటం చేసి ప్రజల అభిమానాన్ని సంపాదించానని చెప్పారు. చంద్రబాబు నాయుడు స్వయంగా టికెట్ తనకే కేటాయిస్తున్నట్లు ఆరు మాసాల క్రితమే చెప్పారని తర్వాత లోకేష్ పాదయాత్రలో కూడా టిక్కెట్టు ఖరారు చేసినట్లు ప్రకటించారని చెప్పారు. పదేళ్లపాటు చంద్రబాబును తిట్టిన వారిని అందలం ఎక్కించాలని చూస్తున్నారని తనకు తెలుగుదేశం పార్టీ చేసిన అన్యాయాన్ని మీకు చెప్పుకుందామని ఉద్దేశంతోనే ఈ ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని నూజివీడు నియోజకవర్గంలో చేసిన విధంగా మరి ఎక్కడ జరగలేదని ఈ విషయం అధిష్టానానికి కూడా తెలుసనిఅన్నారు.తనని మోసం చేసి మోసగాళ్లకు టికెట్ ఇస్తే చంద్రబాబు నష్టపోక తప్పదని ఆయన శాపనార్థాలు పెట్టారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు పాలెం గ్రామంలోని తన అభిమానులు భారీగా తరలి రాగా అందరికీ అభినందనలు తెలియజేశారు.

# యువత భారీ ఎత్తులో జనసేనలో చేరిక



నిడమర్రు ప్రభాతవార్త :(ఉంగుటూరు) భీమడోలు మండలం పత్సమట్ల ధర్మరాజు సేవా కార్యక్రమాలకు పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై భీమడోలు మండలం ఆగడాలంక గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున జనసేన పార్టీలో చేరారు ఉంగుటూరు జనసేన పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు వారికీ పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని ధర్మరాజు అభినందించారు. ఈ సందర్బంగా ధర్మరాజు మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరిచే దిశగా కృషి చేయాలని కోరారు. జనసేన పార్టీని యువత మాత్రమే కాకుండా పెద్దలు, మహిళలు కూడా పెద్ద ఎత్తున ఆధరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమడోలు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు ప్రత్తి మధన్,ఆగడాలంక గ్రామ జనసేన నాయకులు,నియోజకవర్గం జనసేన నాయకులు,జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షలు

అత్తిలి - మార్చి 12( ప్రభాత వార్త ):మంచిలి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి పి కిరణ్ ఆధ్వర్యంలో మంచిలి పాఠశాలకు చెందిన 90 మంది విద్యార్థుల కు అయోడిన్ లోపం గ్యాయిటర్ పరీక్షలు జరిపారు. వీరిలో 9 మంది పిల్లల నుండి మూత్ర నమూనాలు , 18 మంది పిల్లల నుండి ఇంటివద్ద వాడే ఉప్పు సేకరించి పరీక్షలకు పంపారు. ఎన్ ఐ డిడి సిపి సర్వే లో వైద్యాధికారి తో పాటు హెల్త్ ఎడ్యుకేటర్ పి శాంతమూర్తి ,పర్యవేక్షకులు ప్రసాద్ , మరియమ్మ , ఏఎన్ ఎం అనంత లక్ష్మి , ప్రధానోపాధ్యాయులు జె . సత్యనారాయణ , కె . నాగమణి పాల్గొన్నారు.

## వర్చువల్ గా ప్రారంభించిన రైల్వే గూడ్స్ షెడ్ భవనం



అత్తిలి - మార్చి 12( ప్రభాత వార్త ):ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ రాష్ట్రం నుండి వర్చువల్ గా దేశంలో 85 వేల కోట్ల పైగా రైల్వే ప్రాజెక్టులను శంకుస్థాపనలు జాతికి అంకితం కార్యక్రమంలో భాగంగా తణుకు రైల్వే స్టేషన్ లో1.5 కోట్లతో కొత్తగా నిర్మించిన రైల్వే గూడ్స్ షెడ్డు,భవనం ను ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. తణుకు రైల్వే స్టేషన్ దగ్గర గూడ్స్ షెడ్ భవనం నందు రైల్వే అధికారులు ఏర్పాటుచేసిన సభ లో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు మెమొంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ రైల్వే అభివృద్ధికి కేంద్రంలో మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు, కార్యక్రమంలో రైల్వే డిపార్ట్మెంట్ అధికారులుఏ డి ఈ ఎన్ రామాంజనేయులు,తణుకు స్టేషన్ మాస్టర్ జే. ప్రభాకర్ రావు, సి సి ఐ ప్రదీప్ ,జిల్లా బిజెపి అధ్యక్షులు నార్ని తాతాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి కొవ్వూరి వెంకటరెడ్డి, డి ఆర్ సి మెంబర్ జక్కంపూడి కుమార్, తణుకు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మాజేటి సూర్య ప్రకాష్, జిల్లా మహిళా మార్చ్ ఉపాధ్యక్షులు కె. కిరణ్మయి ,తోట త్రిమూర్తులు,ఇరగవరం, తణుకు మండలం, తణుకు పట్టణ అధ్యక్షులు పెద్దమల్లు అవినాష్ కాంత్ పాల్గొన్నారు

## మున్సిపల్ కమిషనర్గా నరేంద్రకుమార్ బాధ్యతలు స్వీకరణ



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మున్సిపల్ కమిషనర్గా నాగిశెట్టి నరేంద్రకుమార్ అన్నారు. మంగళవారం జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్యాలయంలో ఆయన కమిషనర్గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, అధికారులు సాదర స్వాగతం పలికారు.

## శ్రీవారి పాదాల చెంతన హాల్ టిక్కెట్

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగడెం ఉత్తరం వైపు ఏడు కొండలలో ఆరవ పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మంగళవారం 108 బంగారు పుష్పాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే, పదవ తరగతి విద్యార్థుల హాల్ టిక్కెట్లను స్వామివారి పాదాల చెంతన ఉంచి పూజలు జరిపించారు. మద్ది ఆంజనేయస్వామి వారి బుక్ షాపు వద్ద మనిషికి రెండు పెన్నులు చొప్పున 200 పెన్‌లను పంపిణీ చేవారు.

## సమాజాన్ని శాసించేది ఓటర్లే



పాలకొల్లు (పోడూరు), మార్చి-12, ప్రభాతవార్త: సమాజాన్ని శాసించేది ఓటర్లేనని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం పాలకొల్లు శ్రీ దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ మరియు మహిళా సాధికార విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటరు చైతన్య సభ కళాశాల ప్రిన్సిపాల్ డా.శోభారాణి అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సమాజాన్ని శాసించేది ఓటర్లని, ప్రజా సంక్షేమం, సామాజిక సమానత్వం మరియు మహిళా అభ్యున్నతికి కృషి చేసే మంచి నాయకులను ఎన్నుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మావతి, రాజకుమారి, మంగతాయారు, రామ్మోహన్, నోబుల్ రాజ్, విజయలక్ష్మి, హేమలత, మమత, శైలజ, జ్యోత్స్న, జూలియా, శిరీష మరియు అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.



**నరసాపురం మొగల్తూరు మండలాల్లో తీరం రహదారులకు భారీగా నిధులు మంజూరు చేసి పనులకు శ్రీకారం చుట్టారు. పూర్తయిన రోడ్లను ప్రసారాజు ప్రారంభించారు. ప్రభాతవార్త**




## వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి - జిల్లా విద్యాశాఖ అధికారి అబ్రహం



చాట్రాయి,మార్చి12, ప్రభాతవార్త : అన్ని ప్రభుత్వ పాఠశాలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఏలూరు జిల్లా విద్యాశాఖ అధికారి కె అబ్రహం అన్నారు. మంగళవారం చాట్రాయి మండలంలోని మర్లపాలెం శివారు ఉప్పరగూడెం ప్రాథమిక పాఠశాల మరియు బీసీ కాలనీలో పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠ్యాంశాలలో కొన్ని ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. వర్క్ బుక్కులు, ఎఫ్ఏ 4 సిలబస్ మూల్యాంకనముతో పాటు మండలంలో జరిగిన నాడు నేడు పనుల గురించి మండల విద్యాశాఖ అధికారి వి బ్రహ్మచారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సమాధానాలు సక్రమంగా చెప్పడంపై మరియు నాడు నేడు పనులు పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు దుస్తులు బూట్లు తో పాటుగా పుస్తకాలు కూడా సక్రమంగా ఇస్తున్నందున విద్యార్థులు బాగా చదివే విధంగా ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలని చెప్పారు. ఉపాధ్యాయుల పనితీరు ఉత్తీర్ణత శాతం మీద ఆధారపడి ఉంటుందని ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు ఈనెల 18 నుండి జరిగే పబ్లిక్ పరీక్షలలో అందరూ ఉత్తీర్ణత చెందే విధంగా విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. పోలవరం జిల్లా పరిషత్ హై స్కూల్ లో కూడా పర్యటించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. 10వ తరగతి పరీక్ష పత్రాలు సెట్ 1 చాట్రాయి పోలీస్ స్టేషన్ లో సెట్2 బుధవారం వస్తాయని చెప్పారు. భద్రపరచారని ఈ కార్యక్రమంలో నూజివీడు ఉప విద్యాశాఖ అధికారి సేవియా నాయక్, పలు పాఠశాలలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీని మాయం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఆలపాటి ఫంక్షన్ హాలులో చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా ఉన్న ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు మాయం చేశారు. దీంతో అక్కడ జరగవలసిన వైఎస్సార్ చేయూత కార్యక్రమం కొద్దిసేపు వాయిదా పడింది. ఈ ఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. అధికారులు మరో ఫ్లెక్సీఇ తీసుకొచ్చి ఏర్పాటు చేసిన తర్వాత వైఎస్సార్ చేయూత కార్యక్రమం ఎమ్మెల్యే ఎలీజా ఆధ్వర్యంలో జరిగింది. కావాలనే ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే వర్గీయులు పేర్కొన్నారు.

# స్థలాలిచ్చి...ఇంటి నిర్మాణానికి సాయం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : పేద వాడు ప్రతీ ఒక్కరికీ ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించుకోవడానికి సాయం అందిస్తున్న ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. మంగళవారం జంగారెడ్డిగూడెం ఎంబీ సోషల్ క్లబ్-3, 4 సచివాలయాలకు సంబంధించి నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు ఇంటి స్థల రిజిస్టర్ దస్తావేజులను అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ నాగలక్ష్మి మాట్లాడుతూ జగనన్న లే అవుట్ కాలనీలు గేటెడ్ కమ్యూనిటీలు మాదిరిగా దర్శనమిస్తున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెన అచ్యుతరామయ్య, వైస్ చైర్‌పర్సన్ కంచర్ల వాసవీరత్నం, మున్సిపల్ వైస్‌చైర్మన్ చంద్రరావు, ఉగ్గం దుర్గాప్రసాద్, నేకూరి కిషోర్, దిర్శిపాము ధనలక్ష్మి, బీవీఆర్ చౌదరి, షేక్ అమీర్, బత్తిన చిన&, గెద్దల శ్రీనివాస్, పట్టణ వైసీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# యువతరం అన్ని రంగాలలో ముందుండాలి



పోడూరు, మార్చి-12, ప్రభాతవార్త:: యువతరం అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని పెనుగొండ ఎస్ వి కే పి డిగ్రీ కళాశాల ఎన్సిసి ఏ.ఎన్.ఓ, ఎం.బీ.ఏ విభాగాధిపతి డాక్టర్ కె.చిరంజీవి అన్నారు. మండలంలోని వడలి గ్రామంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం నాలుగో రోజులో భాగంగా ప్రపంచీకరణ భారతదేశం అనే అంశంపై ఆయన మాట్లాడుతూ భారతదేశం యొక్క ఆర్థిక వ్యవస్థ పటిష్టమైన ఆర్థిక వ్యవస్థ అని అన్నారు. భారతదేశం ప్రపంచీకరణ వైపు పరుగులు తీస్తోందని దానికి అనుగుణంగా యువతరం అంతా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని అన్నారు .అనంతరం బయోటెక్నాలజీ విభాగాధిపతి అటానమస్ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ టి. రమేష్ మాట్లాడుతూ ప్రతి మనిషికి రక్తం అవసరం చాలా ఉందని, అర్హత ఉన్నవారు రక్తాన్ని వృధా చేయకుండా సంవత్సరానికి రెండు సార్లు అయినా రక్తదానం చేయొచ్చని అన్నారు. రక్తదానం వల్ల ఎందరో ప్రాణాలను కాపాడవచ్చు అన్నారు. వడలి గ్రామంలో జడ్పీ హైస్కూల్ లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి 150 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు జరిపి మందులు ఇవ్వటం జరిగింది. ఈ శిబిరంలో తణుకు ఏకేటిపి జడ్పీ హైస్కూల్ గెజిటెడ్ హెడ్మాస్టర్ టి రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పి మీరయ్య టి దివాకర్ మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## నవరత్నాలు అమల్లో వాలంటీర్ల సేవలు అభినందనీయం



పెనుమంట్ర, మార్చి-12, ప్రభాతవార్త: వైకాపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాలు అమల్లో వాలంటీర్ల సేవలు అభినందనీయమని ఆచంట నియోజకవర్గం వాలంటీర్ల కన్వీనర్ కర్రి అనురాధ జోగిరెడ్డి అన్నారు. మంగళవారం ఆచంట మండలం అయోధ్య లంకలో అనురాధ జోగిరెడ్డి వాలంటీర్లతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ వల్ల గ్రామీణ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వ పాలన ప్రజలు వద్దకు చే రువ చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. వాలంటీర్లకు ప్రజలకు, ప్రభుత్వానికి ఉన్న సంబంధం విడదీయలేనిది అని అన్నారు. మహాత్మా గాంధీ చెప్పినట్లు పల్లెటూర్లు దేశానికి పట్టుకొమ్మలు అనే మాటలను జగన్ నిజం చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కృష్ణవేణి, వైస్ ఎంపీపీ గొల్లపల్లి బాలకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు మానుకొండ సత్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొప్పాడ సత్యనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



పేదలందరికీ ఇళ్ళు - నవరత్నాలలో భాగంగా జగనన్న ఇస్తున్న ఇంటి స్థల హక్కు పత్రములు ది: 12-3-2024 న వలవల వారి వీధి సచివాలయం వద్ద 14.వార్డు 6 వ సచివాలయం. 12. 13.వార్డులలో నరసాపురం పురపాలక సంఘం చైర్ పర్సన్ శ్రీమతి బర్రి శ్రీ వెంకటరమణ జయరాజు చే పంపిణి చేయబడినవి. ఈ కార్యక్రమములో పట్టణ వై ఎస్ ఆర్ సి పి టౌన్ ప్రెసిడెంట్ భుససారపు జయప్రకాశ్ గారు , 14 వ్ వార్డు ఇంచార్జి రాజు ,14.వార్డు తోట అరుణ.తోట తాతాజీ అడ్మిన్ సెక్రటరీ శ్రీ మదన్ మోహన్ ,వి ఆర్ ఓ సునీత మరియు సచివాలయ కన్వీనర్లు గృహసారధులు వాలంటీర్స్ పాల్గొన్నారు ప్రభాతవార్త నర్సాపురం :

# భువనపల్లి గ్రామానికి త్రాగునీరు



నిడమర్రు ప్రభత వార్త : నిడమర్రు మండలం భువనపల్లి గ్రామంలో పాత కాలనీ ప్రజలు త్రాగునీరు సమస్యతో ఇబ్బంది పడుతున్నారని జనసేన నాయకులు తెలియజేయగా వెంటనే స్పందించి శ్రీ లక్ష్మీ నారాయణ ఫౌండేషన్ వాటర్ ట్యాంకర్ ద్వారా మంచినీరు సరఫరా చేసిన ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ పత్సమట్ల ధర్మరాజు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు అలుమోలు అరుణ్, గ్రామ జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.


# అహర్నిశలు కష్టపడుతున్నా......

## - గెలిపించే బాధ్యత మీదే- పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల



పాలకొల్లు ప్రభాతవార్త: పాలకొల్లు నియోజకవర్గ ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అహర్నిశలు కష్టపడుతున్నానని,రాబోయే ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత మీదేనని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన పాలకొల్లు క్లాత్ అండ్ యారన్ మర్చంట్ భవనంలో జరిగిన టిడిపి బూత్ కమిటీ కన్వీనర్లు, సేవామిత్ర సభ్యులు, ముఖ్య టిడిపి నాయకులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. గెలుపు నా స్వార్థం కోసం కాదని రాష్ట్ర భవిష్యత్తు, నియోజకవర్గం అభివృద్ధి కోసమేనన్నారు. అధికారలో పోయిన అవకాశాలు ఉన్నంత వరకు ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులతో పాటు ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేసామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు పట్టణ టిడిపి అధ్యక్షులు గండేటి వెంకటేశ్వరరావు రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు , జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కర్నేన గౌర్నాయుడు సమన్వయ కమిటీ సభ్యులు మహమ్మద్ జానీ, జగ్రోతు రాంబాబు మల్లంపల్లి పకీర్ బాబు సిడగం సతీష్ బత్తుల మేరీ నిర్మల కుమారి తదితరులు పాల్గొన్నారు.

# సీటు ఎవరికిచ్చినా పొత్తులో ఉన్న పార్టీ అభ్యర్థిని గెలిపించి తీరాలి



టి.నరసాపురం, మార్చి-12, ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోనూ రాష్ట్రంలోనూ ఎన్నికల పొత్తులో సీటు ఏ పార్టీ అభ్యర్థికి ఇచ్చినా గెలిపించాలని మాజీ జెడ్పిటిసి సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లూరి వెంకట చలపతిరావు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల్లో టిడిపి జనసేన- బిజెపి పార్టీల మధ్య పొత్తు కుదిరిన నేపథ్యంలో అధికారంలోకి వస్తే మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యేది నారా చంద్రబాబునాయుడే కనుక పార్టీ నాయకులు, కార్యకర్తలు సంయమనం పాటించి టిడిపి ం జనసేను బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రధానంగా తెలుగుదేశం పార్టీ పైనే ఉందన్నారు. అందువల్ల ఏలూరు జిల్లాలోని పోలవరం అసెంబ్లీ నియోజకవర్గం సహా రాష్ట్రంలో ఎక్కడ ఏ పార్టీకి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, దగ్గుబాటి పురందేశ్వరి సీటు ఇచ్చినా వారి విజయానికి మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు చిత్తశుద్ధితో ఈ రెండు నెలలు కష్టపడి పనిచేయాలని చలపతిరావు విజ్ఞప్తి చేశారు. ఆ విధంగా కృషి చేస్తేనే మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కాగలుగుతారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీ నాయకులు ఐక్యంగా పనిచేసి, పొత్తు ధర్మాన్ని పాటించి, ఏ పార్టీ అభ్యర్థికి సీటు ఇచ్చినా గెలిపించుకొని, మరోసారి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేయడానికి అహర్నిశలు కృషి చేయాలని చలపతిరావు పిలుపునిచ్చారు. ఎన్నికల పొత్తులను అందరూ ఆహ్వానించి, ఏ పార్టీ అభ్యర్థికి సీటు ఇచ్చినా ఆ అభ్యర్థిని గెలిపించి, గత ఐదేళ్లలో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చక్కదిద్దడానికి నారా చంద్రబాబు నాయుడు రావాలన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి ప్రభుత్వ ఆస్తులను తనకా పెడుతున్నాడని రేపు ప్రజల ఆస్తులను కూడా తనకాపెట్టే పరిస్థితి ఉందని ప్రజలు జాగ్రత్త పడాలని అన్నారు. చంద్రబాబు నాయుడు మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అదేవిధంగా జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మూడు పార్టీల అభ్యర్థులను అత్యధికమెజారిటీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి జేశారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా గమనించి అనుసరించాలి : జెడ్పి సిఇఓ సుబ్బారావు

ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనులుకు ముందస్తు ప్రణాళికతో సిద్దంగా ఉండాలని జెడ్పి సిఇఓ, ఎంసిసి జిల్లా నోడల్ అధికారి కెవిఎస్. సుబ్బారావు చెప్పారు. జిల్లాలోని ఎంపీడీఓలు, మునిసిపల్ కమీషనర్ లు, మండల, మున్సిపాలిటీ స్థాయిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు ప్రణాళిక బద్దంగా చేయాల్సిన కార్యకలాపాల జాబితాను తయారు. చేసుకొవాలన్నారు. ఈ మేరకు మంగళవారం ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు తదితరులకు సర్కులర్ ను జారీచేశారు. క్షేత్ర స్థాయిలో వీటి అమలుకు అవసరమైన సిబ్బందిని నియామకం చేసుకుని వారికి ప్రవర్తనా నియమావళిపై శిక్షణ పూర్తి అవగాహన కల్పించాలన్నారు. అభ్యంతరకరమైన పోస్టర్లు మరియు ప్రకటనల నిషేధ చట్టం, 1947 యొక్క సంబంధిత నిబంధనలను ప్రధానంగా ప్రభుత్వ ఆస్తుల్లో, బహిరంగ స్థలాల్లో ఇప్పటికే ఏర్పాటు చేయబడిన ఫ్లెక్సీలను గుర్తించి వాటి తొలగింపుకు ముందు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి. ముఖ్యమంత్రి, మంత్రుల ఫోటోలను తాత్కాలికంగా తొలగించాలన్నారు. ప్రధానంగా జిల్లాలోని అన్ని సచివాలయాల్లో వివిధ ప్రభుత్వ పథకాల వివరాలు తెలియజేస్తూ ఏర్పాటు చేసిన గోడ పత్రికలపై గల ప్రధాన మంత్రి, ముఖ్య మంత్రి, మంత్రుల ఫోటోలు కనిపించకుండా తగు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. అదే విధంగా సచివాలయాల నుండి జారి అయ్యే ధ్వీకరణ పత్రాలపై కూడా ఈ ఛాయా చిత్రాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ విషయాలన్నింటినీ సచివాలయ సిబ్బందికి సంబంధిత ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు తప్పకుండా తెలియజేయాలన్నారు. ఎన్నికల కమీషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే కమిషన్ సూచించిన ప్రకారం 72 గంటలలో ఈ క్రింద తెలిపిన చర్యలు క్షేత్ర స్థాయిలో చేపట్టాలన్నారు. ప్రభుత్వ కార్యాలయం మరియు కార్యాలయ భవనంలో ఉన్న క్యాంపస్ లోని ప్రభుత్వ ఆస్తులపై వాల్ రైటింగ్, పోస్టర్లు/పేపర్లు లేదా మరేదైనా ఇతర రూపంలో కటౌట్, హోర్డింగ్లు, బ్యానర్లు, జెండాలు మొదలైన వాటిని ఎన్నికల ప్రకటన వెలువడిన 24 గంటల్లోగా తొలగించాలన్నారు. ప్రభుత్వ మరియు బహిరంగ స్థలాన్ని దుర్వినియోగం చేయడం అన్ని అనధికార రాజకీయ ప్రకటనలు, వాల్ రైటింగ్ (పోస్టర్లు పేపర్ల రూపంలో ఏదైనా ఇతర రూపంలో, కటౌట్ హోర్డింగ్లు, బ్యానర్ల జెండాలు మొదలైనవి పబ్లిక్ ఆస్తుల వద్ద మరియు రైల్వే స్టేషన్ వంటి బహిరంగ ప్రదేశంలో, బస్ స్టాండ్లు, విమానాశ్రయాలు, రైల్వే వంతెనలు, ప్రభుత్వం బస్సులు, విద్యుత్ టెలిఫోన్ స్తంభాలు, మునిసిపల్ /స్థానిక సంస్థల భవనాలు మొదలైన వాటిని కమిషన్ ఎన్నికల ప్రకటన నుండి 48 గంటల్లోగా తొలగించాలన్నారు. ప్రైవేట్ ఆస్తి వద్ద ప్రదర్శించబడే అన్ని అనధికారిక రాజకీయ ప్రకటనలు మరియు స్థానిక చట్టం మరియు కోర్టు ఆదేశాలకు లోబడి, ఏదైనా ఉంటే, కమిషన్ ఎన్నికల ప్రకటన నుండి 72 గంటల్లోపు తొలగించాలన్నారు. మండల, మునిసిపల్ స్థాయిలో మండల్ పరిషత్ అభివృద్ధి అధికారులు, మునిసిపల్ కమీషనర్ లు ఎన్నికల ప్రవర్తనా నియమావళి వివరాలను క్షేత్ర స్థాయిలో అధికారులు అందరికి తెలియచేసి ప్రవర్తనా నియమావళి అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులు స్వీకరించు నిమిత్తం ఏర్పాటు చేసిన సి విజిల్ మొబైల్ యాప్ నుండి వచ్చు ఫిర్యాదులను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి మండల మునిసిపల్ స్థాయిలలో అందరు ముఖ్యమైన రాజకీయ నాయకులు మరియు అభ్యర్థులకు తెలియజేయాలన్నారు.

# ఎస్సీలను దగా చేసిన జగన్ - నిమ్మల సూర్యకుమారి

## - పాలకొల్లు పట్టణ 11 వ వార్డులో ఇంటింటి ప్రచారం





పాలకొల్లు ప్రభాతవార్త: : ఎస్సీలకు జగన్ ఇచ్చిన మాటను తప్పి దగా మోసం చేశాడని నిమ్మల సూర్యకుమారి అన్నారు. మన పాలకొల్లు మన రామానాయుడు ఇంటింటి పాదయాత్రలో భాగంగా మంగళవారం పాలకొల్లు పట్టణ 11వ వార్డులో టిడిపి, జనసేన, బిజెపి, ఉమ్మడి అభ్యర్థి, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు గెలిపించాలని కోరుతూ ఆయనసతీమణి సూర్య కుమారి అభ్యర్థించారు.. ఆమె పెద్ద సంఖ్యలో మహిళలతో కలిసి ఇంటింటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి అధికారంలోకి రాబోయే టిడిపి,జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ద్వారా అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలు మనందరికీ అందుతాయని తెలిపారు. ప్రధానంగా మహిళలకు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఏడాదికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు, కుటుంబంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ 1500 చొప్పున, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలు అందుతాయి అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలైన పథకాలు అమలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలోనాయకులు11 వార్డు మాజీ కౌన్సిలర్ బత్తుల మేరీ నిర్మల కుమారి,రాష్ట్ర టిడిపి మహిళా ఉపాధ్యక్షురాలు కర్నేన రోజారమని, కర్నేన గౌరునాయుడు,టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు దబ్బా ఎస్తేరు రాణి,పట్టణ జనరల్ సెక్రటరీ పెండ్యాల భవాని,శంగుల విజయలక్ష్మి, అంబళ్ళ లక్ష్మి జ్యోతి,మురాల విజయ లక్ష్మి, తూము ధన లక్ష్మి జనసేనా వీరమహిళలు జుత్తుక రియా,బెల్లంకొండ విష్ణు కుమారి, మాదాసు లలిత తదితరులు పాల్గొన్నారు.

## వీర పేరంటాల అమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే శివరామరాజు....



ఉండి. మార్చి 12.ప్రభాతవార్త : వె లి వర్రు గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ వీర పేరంటాలమ్మను ఉండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు మంగళవారం దర్శించుకున్నారు. అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కాళ్లకూరి సురేష్ కుమార్ శివరామరాజుకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ అమ్మ ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లి వీర పేరంటాలమ్మని గుర్తు చేశారు. అమ్మ ఆశీస్సులతో నియోజవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, సుఖసంతోషాలతో వెరిజిల్లాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజల సానుభూతి రోజురోజుకు తనకు పెరుగుతుందని పేర్కొన్నారు. ఏ గ్రామంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. శివ స్వచ్ఛంద సంస్థ తరపున ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నూతన చైర్మన్ గాదిరాజు వెంకటరాజు దంపతులు, ఆలయ ఈవో పని కిషోర్ వర్మ, పోత్తూ రి సుబ్రహ్మణ్యం పని వర్మ, బురిడీ రవిబాబు, గాదిరాజ్ శ్రీనివాసరాజు, ముదునూరి రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# డామిట్ కథ అడ్డం తిరగనుందా - నూజివీడు సీటుపై బీజేపీ కన్ను - పావులు కదుపుతున్న రామకోటయ్య



నూజివీడు/చాట్రాయి,మార్చి12, ప్రభాతవార్త : ఇప్పటివరకు భారతీయ జనతా పార్టీ పొత్తుకు వ్యతిరేకించుకుంటూ వచ్చి రెండు రోజుల క్రితమే పొత్తు కుదుర్చుకున్న బిజెపి నూజివీడు సీటు తమ పార్టీకి కేటాయించాలని పట్టుపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఇప్పటికే మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య బిజెపి అధిష్టానంతో మాట్లాడుతున్నట్లు తెలుస్తోంది. నిన్న మొన్నటి వరకు బిజెపిలో కొనసాగిన రామకోటయ్య ఆ పార్టీకి రాజీనామా చేయకుండానే స్వతంత్ర అభ్యర్థిగా రంగంలో దిగేందుకు సిద్ధమవుతున్న తరుణంలో బిజెపి తెలుగుదేశం జనసేనలతో పొత్తుకు సై అనడంతో సీట్లు తారుమారు అయ్యే అవకాశాలు కనబడుతున్నాయి. బిజెపి ఉమ్మడి కృష్ణా జిల్లాలో విజయవాడ సెంట్రల్ సీటును కోరుతుండగా దానిని బోండా ఉమ కు కేటాయించగా అది ఇవ్వని పక్షంలో నూజివీడు ఇవ్వాలని పట్టుబడుతున్నట్టు తెలుస్తోంది. రామకోటయ్యకు భారతీయ జనతా పార్టీలో పై స్థాయి నాయకులతో ఉన్న పరిచయాలతో ఢిల్లీ పెద్దలను సైతం కలిసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. రాష్ట్రస్థాయి నాయకులను రామకోటయ్య కలిసి తనకు నూజివీడు సీటు కేటాయిస్తే విజయం తప్పక సాధిస్తానని వినికిడి. అయితే దీనిపై బిజెపి అధినాయకత్వం మంతనాలు సాగిస్తున్నట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది.గతంలో కూడా అనూహ్యంగా చివరి క్షణంలో తెలుగుదేశం పార్టీ చిన్నం రామకోటయ్యకు టికెట్ ఇవ్వగా విజయం సాధించడంతో దీనిపై ఆలోచనలు ఆ పార్టీ చేస్తున్నట్టు తెలిసింది. ఇప్పటికే స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగుతానని పలువురు మద్దతు కోరిన డాక్టర్ చిన్నం రామకోటయ్య ఆయన ఏ పార్టీలో నుండి పోటీ చేసిన తన ఆయనకే మద్దతు పలుకుతామని హామీ ఇచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. అటు వైసిపి తెలుగుదేశం పార్టీ తరఫున పలువురు ఆయనకి మద్దతు ప్రకటించి అండగా ఉండటం వల్ల గెలుపు సునాయాసమవుతుందని బిజెపి వర్గాలు భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఏది ఏమైనా రాబోయే రెండు రోజుల్లో నూజివీడు నియోజకవర్గంలో అనూహ్యమైన మార్పులు జరిగే అవకాశాలు ఉన్నట్టు సమాచారం.

## ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



అత్తిలి - మార్చి 12( ప్రభాత వార్త ): అత్తిలి లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అత్తిలి పార్టీ కార్యాలయం వద్ద మండల వైసిపి అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. మార్కెట్ వద్దగల వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. 2024 ఎన్నికలలో వైసిపి ఘన విజయం సాధిస్తుందని అన్నారు. తిరిగి జగన్ ముఖ్యమంత్రి కావటం ఖాయమన్నారు. ఏఎంసీ చైర్మన్ భరణిప్రసాద్ , అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు , అత్తిలి సర్పంచ్ గంటా విజేత , నాగరాజు , ఉప సర్పంచ్ మద్దాల శ్రీనివాస్ , మాజీ ఏఎంసీ చైర్మన్ జయరాజు , కంకటాల సతీష్ , పెన్మెత్స రామరాజు ,రంభ సూరిబాబు , నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి , జెడ్పి కోఆప్టెడ్ సభ్యుడు హబిబుద్దీన్ . పట్టణ వైసిపి అధ్యక్షుడు పోలినాటి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# కాళీపట్నం గ్రామంలో జనంలోకి జనసేన బొమ్మిడి సునీత



మొగల్తూరు మార్చి 12 ప్రభాతవార్త : తెలుగుదేశం జనసేన బిజెపి పొత్తులో భాగంగా జనంలోకి జనసేన కార్యక్రమాన్ని మొగల్తూరు మండలం, కాళీపట్నం వెస్ట్ పంచాయితీ, గాంధీ బొమ్మ సెంటర్ నుండి నరసాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ సతీమణి సునీత తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో ఆమె ప్రతి ఇంటికి వెళ్లి జనంలోకి జనసేన కార్యక్రమాన్ని ప్రారంభించారు ముందుగా ఆమెకు మహిళలు నుదుటన కుంకం దిద్ది మెడలో పూలమాలవేసి హారతులు ఇచ్చి స్వాగతం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాళీపట్నం గ్రామంలో త్రాగునీటి సమస్య, డ్రైనేజి సమస్య, అంతర్గత రహదారులు వంటి అనేక సమస్యలు ఉన్నాయని, ప్రస్తుత ప్రభుత్వం వీటిపై ఏమాత్రం దృష్టి సారించక, అభివృద్ధి కి నోచుకోలేదని అన్నారు. వై సి పి ప్రభుత్వం లో బి సి లకు రక్షణ లేకుండా పోయిందని,రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేశారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే ప్రస్తుత వై సి పి ప్రభుత్వాన్ని గద్దె దింపి, జనసేన - టిడిపి పొత్తుకు పట్టం కట్టాలని ఆమె పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్రంలో జనసేన తెలుగుదేశం బిజెపి కూటమిని బలపర్చాలని,ఉమ్మడి అభ్యర్థి భారీ మెజారిటితో గెలిపించాలని కోరుతూ, కరపత్రాలను పంచి, ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కె. పి పాలెం నార్త్ జనసేనపార్టీ నాయకులు రామాని చిన్నారి, అద్దంకి రాధాకృష్ణ, పోతుల తాతాజీ, రావూరి అంజి, రావూరి రాజు,తిరుమల దొరబాబు, గన్నాబత్తుల సాయి, పెచ్చేటి కమల్ కిషోర్, అడపా వంశీ,కౌరు స్వామి, సర్పంచ్ బందెల భారతి రవీంద్ర, కౌన్సిలర్లు కొప్పాడ కృష్ణవేణి, బొమ్మిడి సూర్యకుమారి,మరియు బొమ్మిడి విశాలాక్షి, కొప్పాడ మీనక్షి, పోలిశెట్టి నళిని,యెలుబండి సత్య, మోకా ఏడుకొండలు, బర్రె నాగరాజు, కొప్పాడ శ్రీనివాసరాజు, నర్సింహారాజు దుర్గాప్రసాద్, పెమ్మాడి కిరణ్, నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి నాయకులు జనసైనికులు, వీర మహిళలు కాళీపట్నం వెస్ట్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## హుండీలోనగదు చోరీ.

అత్తిలి - మార్చి 12( ప్రభాత వార్త ): అత్తిలి రామన్న పేటలో ఉన్నఐశ్వర్య దుర్గా దేవి అమ్మవారి ఆలయంలో గల హుండీ ని పగులగొట్టి డబ్బును దొంగిలించుకు పోయారు. దొంగలు ప్రధాన గేటు తాళాన్ని పగులగొట్టి గర్భాలయంలో గల హుండీ ని సైతం పగులగొట్టి నగదును దొంగిలించారు. హుండీలో సుమారు 40 వేల వరకు నగదు ఉండగలదని ఆలయ నిర్వాహకులు తెలిపారు. దీనిపై అత్తిలి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యుడు దాసరి నాగరాజు తెలిపారు.

## ఆసుపత్రి నిర్మాణాన్ని అడ్డుకున్నారంటూ వైసీపీ నేత నిరసన దీక్ష.



అత్తిలి - మార్చి 12( ప్రభాత వార్త ): తణుకు మండలం వేల్పూరు గ్రామంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు నున్న దుర్గ ప్రసాద్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు గ్రామంలోని సుమారు 6 కోట్ల రూపాయల వ్యయంతో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చి శంకుస్థాపన చేసిన పనులకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు అడ్డుపడుతూ కోర్టు ద్వారా స్టేట్ తేవడంతో నిరసనగా ఈ కార్యక్రమం చేపట్టారు. గ్రామ వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు నున్న దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ, మంత్రి కారుమురి వెంకట నాగేశ్వరరావు వేల్పూరు గ్రామ ప్రజలకు మేలు చేస్తుంటే టిడిపి మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి పలు అభివృద్ధి పనులకు తన అనుచరులతో కోర్టు లో కేసు వేయించి స్టేలు తీసుకొస్తున్నారని అన్నారు.గతంలో బీసీ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలు కూడా అడ్డుకున్నారని, అన్నారు.ఇప్పటికైనా టిడిపి శ్రేణులు తమ వైఖరి మార్చుకొని ఆసుపత్రి నిర్మాణానికి సహకరించాలంటూ అన్నారు. దీక్షలో లో పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలూరు లో టీడీపీ లోకి చేరిక



అత్తిలి - మార్చి 12( ప్రభాత వార్త ):వైసిపి పాలనతో విసిగిపోయి అనేకమంది తెలుగుదేశం పార్టీ లో చేరుతున్నారని తణుకు మాజీ ఎమ్మెల్యే, టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ప్రజల్లో మార్పు వచ్చిందనేందుకు సంకేతమే ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున జరుగుతున్న తెలుగుదేశం పార్టీ చేరికలని ఆయన అభివర్ణించారు. అత్తిలి మండలం పాలూరు గ్రామ పార్టీ అధ్యక్షులు అల్లూరి ధనరాజు ఆధ్వర్యంలో పలువురు యువకులు టిడిపి లోచేరారు. . వారికి పార్టీ కండువా కప్పి ఆరిమిల్లి రాధాకృష్ణ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ విధానాలను చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు ఆరిమిల్లి రాధాకృష్ణ సూచించారు.. ఈ కార్యక్రమంలో పాలూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అల్లూరి ధనరాజు ,ఏ.సత్యనారాయణ, కొయ్యల గోవిందరావు, పేట పండు, కాటంరాజు బాబు ,కొండే శ్రీను తదితరులు పాల్గొన్నారు

## గ్రామాలలో ఫ్లాగ్ నిర్వహణ..



ఉండి. మార్చి 12.ప్రభాతవార్త.: 2024 సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న వేళ గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా ఉండేందుకు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు స్థానిక ఎస్సై ఎం లక్ష్మణ్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో ఫ్లాగ్ మంగళవారం నిర్వహించారు. మండల పరిధిలోని పాముల పర్రు, ఆరేడు, కలుగట్ల, పాందువ, కేంద్ర బలగాలు కవ్వాత్తి నిర్వహించాయి. శాంతి భద్రతల పరిరక్షణకు, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు, ముందుచూపులు భాగంగా ఈ కవ్వాత్తి నిర్వహణ జరిగినట్లు స్థానిక ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు.

# ఇంటి నిర్మాణం బాధ్యత ప్రభుత్వానిదే... !



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు కావలసిన ఖర్చు అంతా ప్రభుత్వమే భరిస్తుందని మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. మంగళవారం జంగారెడ్డిగూడెం 10వ సచివాలయం పరిధి ఎన్టీఆర్ నగర్ మల్టీపర్పస్ హాలులో నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి మాట్లాడుతూ సీఎం జగన్ ప్రవేశపెట్టిన అన్ని పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైసీపీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, కౌన్సిలర్ అయినాల వెంకటరమణమూర్తి, నాయకులు బత్తిన చిన్న, కంచర్ల విష్ణు, గెద్దాడ శ్రీనివాస్, నేట్రు గణేష్, కళ్యాణ్ వర్మ, మానుకొండ అశోక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యప్ప రాజు గూడెంలో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తున్న సొంగ రోషన్ కుమార్



లింగపాలెం ప్రభాతవార్త మార్చి 12: చింతలపూడి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి సంఘ రోషన్ కుమార్ బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందని చింతలపూడి టిడిపి,జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి సొంగ రోషన్ కుమార్ అన్నారు. లింగపాలెం మండలం అయ్యప్పరాజు గూడెం గ్రామంలో పర్యటించి తెలుగుదేశం అమలుపరిచే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. చింతలేని చింతలపూడిగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో రాజకీయాలకి ప్రవేశించానని ఆయన అన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గరిమళ్ల చలపతిరావు, మాజీ జెడ్పిటిసి గుత్తా సాయి సత్య వరప్రసాద్ గారపాటి నాగ బుద్ధ వరప్రసాద్ బో ల్లినేని పుల్లారావు, సుసాని సాంబశివరావు, పిల్లల శ్రీనివాస్ యాదవ్, సుబ్బారావు చందు మోరంపూడి ప్రసాద్ చెరువుగట్టు రామ్మోహన్రావు గజ్జ వెంకటేశ్వరరావు కొండ్రు దేవా, బోడ అనీష్ నసైనికులు షేక్ వలి, మాదాసు కృష్ణ రామ్ కుమార్ తూము విజయ్ కుమార్ ముత్యాల రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సమస్య ఆత్మక గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలు కవాతు



లింగపాలెం ప్రభాతవార్త మార్చ్ 12: లింగపాలెం మండలం లో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలు అయిన కలరాయన్నగూడెం, రంగాపురంలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించిన చింతలపూడి సిఐ ఎమ్.సుధాకర్, ధర్మాజీగూడెం ఎస్సై చెన్నారావు..

## ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం



వీరవాసరం, ప్రభాత వార్త, మార్చి 12: వైయస్ ఆర్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక బస్టాండ్ సెంటర్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా నిలబడుతూ, బడుగు బలహీన వర్గాలకు ఆశా జ్యోతి గా వైసిపి పార్టీ నిలిచిందన్నారు. ముందుగా నాయకులు పార్టీ జెండాను ఎగురవేసి అనంతరం కేక్ ని కట్ చేసారు. కార్యక్రమంలో భీమవరం ఏఎంసి చైర్మన్ కోటిపల్లి బాలదుర్గా మల్లేశ్వరరావు, నాయకులు కడలి ధర్మారావు, గూడూరి ఓంకారం, మానుకొండ ప్రదీప్ కుమార్, గొలగాని సత్యనారాయణ, గెడ్డం భాస్కరరావు, ఆయా గ్రామ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలువికాశానికి విద్య ఒక్కటే మార్గం .. ఎమ్మెల్యే సతీమణి సుష్మా

భీమవరం టౌన్ మార్చి 12 ప్రభాతవార్త : మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ముందుకు రావాలంటే విద్య ఒక్కటే మార్గమని, విద్యా లేని మహిళకు భవిష్యత్ శూన్యమని ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు సతీమణి మంతెన సుష్మా అన్నారు. స్థానిక అర్అర్ డిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. సుష్మా మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుంటున్నారని, మహిళ సాధికారిత సాధించవలసి ఉందని అన్నారు. ఇన్నర్ వీల్ క్లబ్ నాయకులు అరెటి రాణి, ఎస్ వి ఎల్ నాగమణి మాట్లాడుతూ పురాణకాలం నుంచి నేటి వరకు మహిళలు సమస్యల వలయంలోనే ఉంటున్నారని, దీనికి ఆత్మ విశ్వాసము ఆత్మ రక్షణ, ప్రతిఘటన శక్తి కావాలని అన్నారు. కళాశాల



ప్రిన్సిపాల్ డాక్టర్ వి ప్రసన్న, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి కాంతం లు మహిళ విశిష్టతలపై మాట్లాడారు. అనంతరం మంతెన సుష్మా, అడ్డాల సుభద్ర, కే విజయలక్ష్మి, అధ్యాపకులను సత్కరించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, పిడి ధనుంజయ అధ్యాపకులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలలో పోలీస్ కవాతు

చాట్రాయి,మార్చి12, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన కోటపాడు పోలవరం గ్రామాలలో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ జరగబోయే



ఎన్నికల్లో గ్రామాలలో ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. ప్రజలుఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు సహకరించాలని ఎవరికి నచ్చిన పార్టీకి వారు ఓటు వేసుకొని ప్రశాంతమైన ఎన్నికల వాతావరణం నెలకొల్పే విధంగా అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఎన్నికల రోజున పూర్తిస్థాయి పోలీస్ బందోబస్తు ఏర్పాటు జరుగుతుందని ప్రజలు పోలీసులకు ఎన్నికల అధికారులకు సహకరించి సక్రమంగా ఎన్నికలు జరిగే విధంగా చూడాలని గ్రామ పెద్దలను అన్ని పార్టీల నాయకులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చాట్రాయి ఎస్సై స్వామి, ఏఎస్ఐ గజపతిరావు,కానిస్టేబుల్, మిలటరీ దళాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కంట్రోల్ రూమ్ విధులు సక్రమంగా నిర్వహించాలి :కలెక్టర్

భీమవరం మార్చి 12 ప్రభాతవార్త :ఎన్నికల కంట్రోల్ రూమ్ విధులను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎన్నికల కంట్రోల్ రూమ్ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కంట్రోల్ రూమ్ లో ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, టోల్ ఫ్రీ, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వార్తల మానిటరింగ్, తదితర సేవలకు సంబంధించి పలు శాఖల నుండి అధికారులను, సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో ఐటీ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) సభ్యుల పాత్ర చాలా కీలకమన్నారు. ఐటీ అప్లికేషన్స్, యాప్స్ వినియోగం తదితర అంశాలపై వివరించారు. ఐటీ టీం సభ్యులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఎక్కడ ఏం జరిగినా డిస్ట్రిక్ట్ కంట్రోల్ రూంకు తెలియపరచాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో జరిగే సంఘటనలను ఆన్లైన్ ప్రక్రియలో నమోదు చేయాలని చెప్పారు. ఎన్నికల నియమావళి దాటి ఎవరు ప్రవర్తించినా, ఉల్లంఘనలకు పాల్పడినా అలాంటి సంఘటనలను సీ.విజిల్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. ఆన్లైన్లో వచ్చిన ఫిర్యాదులు, ఇతర అంశాలపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాల్సి ఉంటుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి రెవిన్యూ డివిజనల్ అధికారి బి.శివనారాయణ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కే.సంగీత్ మాదూర్, వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వరావు, జిల్లా పరిశ్రమల మేనేజర్ యు.మంగపతిరావు, డి.ఎల్.డి.ఓ.ఎ వెంకట అప్పారావు, జిల్లా సర్వే అధికారి కె జాషువా, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మోహన్ రావు, డి.ఆర్.డి.ఎ పొజెక్ట్ డైరెక్టర్ ఎమ్.ఎస్.గోపాల్, ఎన్నికల సూపరింటెండెంట్ సిహెచ్ దుర్గాప్రసాద్, డిటి ఎం సన్యాసిరావు, గ్రామ/వార్డ్ సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## పంటల గిట్టుబాటు ధరలకు చట్టం చేయాలి

వీరవాసరం, ప్రభాత వార్త, మార్చి 12 : దేశంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కోసం చట్టం చేస్తామని వాగ్దానం చేసిన బిజెపి ప్రభుత్వానికి పదేళ్ల కాలం సరిపోలేదా అంటూ ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జుత్తిగ నరసింహా మూర్తి ప్రశ్నించారు. ఈనెల 14న ఢిల్లీలో జరుగుతున్న రైతాంగ పోరాటాన్ని జయప్రదం చేయాలంటూ చేపట్టిన ప్రచార యాత్ర మంగళవారం స్థానిక బస్టాండ్ సెంటర్ కు చేరుకుంది. గత ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాని కంటే భిన్నమైన పాలనను అందిస్తామని ధరలు తగ్గిస్తామని ఉద్యోగాలు కల్పిస్తామని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు వాగ్దానం చేసి పదేళ్ల అయిందని ఈ పదేళ్ల కాలంలో చేసిన వాగ్దానాలను పక్కనపెట్టి కార్పొరేట్ సేవలో మునిగి తేలుతుందని అన్నారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం తప్ప ప్రజలకు ఏ ఒక్క మంచి పని చేయలేదని అన్నారు. గత కాంగ్రెస్ పాలనలో లేని అనేక మోసపూరిత విధానాలు ఈ పదేళ్ల కాలంలో బిజెపి అనుసరించడమే కాదు రైతులు మీద కార్మికుల మీద



ప్రజాతంత్ర వాదుల మీద ప్రశ్నించిన వారి మీద దాడులు కేసులు పెట్టడం స్పష్టంగా కనబడుతుందన్నారు. వికసిత భారత్ అంటూనే నశించిపోయే భారతదేశాన్ని చూపిస్తున్నారని అన్నారు. ఇంత జరుగుతున్నా రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు నరేంద్ర మోడీ చంక నెక్కుతున్నారని అన్నారు. కార్యక్రమంలో జక్కం శెట్టి సత్యనారాయణ, బి వాసుదేవరావు, ఎం ఆంజనేయులు, గొర్ల రామకృష్ణ, ఎం వైకుంఠరావు, ఇంజేటి శ్రీను, శేషపు ఆశ్రయ, బి వరలక్ష్మి, నారాయణమూర్తి, కొటికలపూడి శ్రీను, బొబ్బనపల్లి సూర్యచంద్రరావు, శ్యాము తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న గుడాల!
### - సీఎం ద్వారా ఆర్థిక సాయం

పాలకొల్లు (పోడూరు), మార్చి-12, ప్రభాతవార్త: దురదృష్టవశాత్తు కిందపడి మెదడుకు గాయమైన బాలుడు ఆరోగ్య సమస్యను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెప్పి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సాయం అందించి గుడాల గోపి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకెళితే పాలకొల్లుకు చెందిన బద్దా ఇందిరా ఏడు నెలల వయసులో బాబు క్రింద పడిపోవడంతో మెదడుకు గాయం అయింది. ఆపరేషన్ కు లక్షలు ఖర్చు అవుతుందనే విషయం తెలుసుకున్న పాలకొల్లు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త గుడాల గోపి దృష్టికి వచ్చింది. మానవత్వంతో స్పందించిన గుడాల ఇటీవల ఏలూరులో జరిగిన సిద్ధం మహాసభకు ఇందిరా కుమారుడు సమస్యను వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించి తక్షణ సాయంగా లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించి, మీ బిడ్డ ప్రాణాలకు అండగా నేనుంటానని సీఎం భరోసా ఇచ్చారని కూడా తెలిపారు. అంతేకాకుండా ఇచ్చిన మాట



తప్పకుండా మంగళవారం బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మరో మూడు లక్షల రూపాయలు గుడాల అందించారు. తన కుమారుడు వైద్య ఖర్చులకు అందించిన సాయన్ని మర్చిపోలేనని, సీఎం జగన్మోహన్ రెడ్డికిరెడ్డికి రుణపడి ఉంటానని ఇందిర తెలిపింది. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎడ్ల తాతాజీ, పాలకొల్లు మండల వైకాపా కన్వీనర్ ఇప్పర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం ఆర్టీసీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

భీమవరం టౌన్ మార్చి 12 ప్రభాతవార్త : ప్రభుత్వ రంగ సంస్థలో మహిళా ఉద్యోగులకు కూడా తమ సంస్థ సముచితస్థానం కల్పించిందని, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని జిల్లా ప్రజారవాణా అధికారి ఏ వీరయ్య చౌదరి పేర్కొన్నారు మంగళవారం. భీమవరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పశ్చిమగోదావరి జిల్లా కార్యాలయం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజారవాణా అధికారి ఏ వీరయ్య చౌదరి, భీమవరం మున్సిపల్ కమిషనర్ ఎం. శ్యామల స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ ఎం. చిత్ర బాను జనవిజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా రవాణాశాఖ అధికారి వీరయ్య చౌదరి మాట్లాడుతూ. ప్రభుత్వ రంగ సంస్థలో మహిళా ఉద్యోగులకు కూడా తమ సంస్థ సముచితస్థానం కల్పించిందని, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఆయన అన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని రాబోయే రోజులలో ఈ సంఖ్య మరింత పెరగాలని మహిళా సాధికారతే ధ్యేయంగా మనమంతా పనిచేయాలని మహిళలు పురుషులకు ఏమాత్రం తీసుకపోరని



మన పని విధానమే వారికి సమాధానం చెబుతుందని అన్నారు, ఆర్టీసీలో ఇంతమంది మహిళా ఉద్యోగులు లు ఉండటం చాలా గొప్ప విషయం అని అన్నారు. కార్యక్రమం అనంతరం మహిళా ఉద్యోగులను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్సనల్ ఆఫీసర్ ఎల్ గీతా వాణి, భీమవరం డిపో మేనేజర్ సత్యనారాయణమూర్తి, అకౌంట్స్ ఆఫీసర్ ఎస్ వి రావు అసిస్టెంట్ మేనేజర్లు ఏడిఎల్ సుధారాణి, టి . ధనలక్ష్మి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మద్ది ఆంజనేయస్వామి ఆలయం... భక్తజన సంద్రం

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి ఆలయానికి మంగళవారం భక్తుల తాకిడి కనిపించింది. మంగళవారం స్వామివారికి అత్యంత ప్రీతికరమైన రజోఉ కావడంతో భక్తులు విశేషంగా తరలివచ్చి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. పలువురు భక్తులు 108 ప్రదక్షిణలు చేసి, మొక్కుబడులను తీర్చుకున్నారు. మధ్యాహ్నం 1 గంటల వరకు ఆలయానికి ఒక లక్షా 22వేల 955 రూపాయలు ఆదాయం భక్తులు ద్వారా సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ధర్మకర్తల మండలి చైర్పర్సన్ సరిత విజయభాస్కర్రెడ్డి, సూపర్వైజర్లు పర్యవేక్షించారని కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## బలహీన వర్గాలకు ఒక గుర్తింపు జ్యోతిరావు పూలే-శాసనమండలి చైర్మన్ మోషన్ రాజు

కైకలూరు మార్చి 12 (ప్రభాతవార్త) : బలహీన వర్గాలకు ఒక గుర్తింపు ఒక స్ఫూర్తి మనం ఏర్పాటు చేసుకున్నటువంటి యొక్క విగ్రహం చాలా గొప్పది, అణగారిన వర్గాలకు, బలహీన వర్గలా చైతన్యానికి కృషి చేసిన ఆయన జీవితం ఒక ఆదర్శమని, మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముఖ్యమంత్రి జగన్ విద్యా వ్యవస్థ లో అనేక మార్పులు చేస్తూ ముందుకు వెళుతున్నారని అటువంటి నాయకులు మనమందరం ఆశీర్వదించాలని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కైకలూరు లోని కోరుకొల్లు-కలిదిండి రింగ్ రోడ్లో కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సంఘసంస్కరణకు , బలహీన వర్గాల చైతన్యానికి కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే నూతన విగ్రహ ఆవిష్కరణకు విశిష్ట అతిథులుగా విచ్చేసిన కొయ్యే మోషన్ రాజు , శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, ఏలూరు జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్, రాష్ట్ర వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజయ్ కుమార్ లు కలిసి పూలే విగ్రహావిష్కరణ చేశారు . ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఇంతటి మంచి కార్యమునకు ముందుకు వచ్చిన శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావుని అభినందించారు. ముందుగా ఈ కార్యక్రమానికి పార్టీ కార్యాలయం నుంచి రింగ్ రోడ్డు వరకు ర్యాలీగా బయలుదేరి విగ్రహావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ ఎంపీపీ లు అడవి వెంకట కృష్ణ మోహన్, పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్, రామిశెట్టి సత్యనారాయణ, చందన ఉమామహేశ్వరరావు, జడ్పీటీసీలు కురేళ్ళ బేబీ, ముంగర విజయ నిర్మల, బొర్రా సత్యవతి, మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వరరావు, మొట్రూ ఏసు బాబు, తిరుమాని రమేష్, సర్పంచ్ దానం మేరీ నవరత్న



కుమారి, ఏఎంసి చైర్మన్లు చేబోయిన వీర్రాజు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో వైసిపి అరాచక పాలనకు స్వస్తి చెప్పేందుకు ప్రజలు సిద్ధం : టిడిపి నేత బడేటి విమర్శ

ప్రభాతవార్త-ఏలూరు : ఎన్నికలు ఎప్పుడొచ్చినా అరాచక వైసిపి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి - జనసేన ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి పేర్కొన్నారు. ఎన్నికల వేళ టిడిపిలోకి అధికార పార్టీ నుంచి వలసల పర్వం జోరుగా కొనసాగుతోంది. కూటమికి రోజురోజుకు మద్దతు పెరుగుతుండడంతో అనేక మంది టిడిపిలో చేరేందుకు ముందుకు వస్తున్నారు. తాజాగా 2వ డివిజన్లో జరిగిన కార్యక్రమంలో నాగులపల్లి గంగాధర్తో పాటూ బురిడి చిన్నారావు, పల్లంట్ల శ్రీనివాస్, దొడ్డి నాగమణి, ఆకుల సాయితో పాటూ మరో వందమంది టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. అలాగే 23వ డివిజన్ కట్టా సుబ్బారావు తోటలో జరిగిన కార్యక్రమంలో బందెల లక్ష్మణ్, షేక్ సోనూ, మాగంటి దుర్గాప్రసాద్, షేక్ ఖాదిర్తో పాటూ మరో రెండు వందల మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యకర్తలకు ఎటువంటి కష్టం వచ్చినా ఎల్లవేళలో అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం బడేటి చంటి మాట్లాడుతూ సైకో జగన్ చెప్పిన మాయమాటలు నమ్మి ఓట్లేసి రాష్ట్ర ప్రజలు మోసపోయారని పేర్కొన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల జీవితాలు తలక్రిందులయ్యాయని, ధరల పెరుగుదలతో సామాన్యులు బ్రతకలేని పరిస్థితికి చేరుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి-జనసేన ప్రకటించిన బీసీ డిక్లరేషన్ చారిత్రక మైలురాయి కాబోతోందని పేర్కొన్నారు. బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడే పార్టీ టిడిపి అని ఆయన స్పష్టం చేశారు. ఏలూరులో ఎన్నికల వేళ ఎమ్మెల్యే ఆళ్ళ నాని మోసపూరిత చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు ప్రారంభం కాని వాటికి శంకుస్థాపనలు చేసి ప్రజలకు మభ్యపెడుతున్నారని, అలాగే తన స్వార్థం కోసం ప్రజలను కులాల వారీగా విడదీసి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఏలూరు 2వ డివిజన్ తన అన్న, మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జికి రాజకీయ జీవితం కల్పించిందని అప్పటి నుండి ఈ డివిజన్ టిడిపికి పుట్టినిల్లు వంటిదని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో అధికార వైసిపికి ప్రజలంతా ఓటుతో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు.



## గీతాంజలి మృతి కారుకులను శిక్షించాలి..

ఉండి .మార్చి 12.ప్రభాతవార్త : గీతాంజలి మృతికి కారకులైన టిడిపి జనసేన సోషల్ మీడియా ట్రూలర్స్ను వెంటనే శిక్షించాలని ఉండి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు డిమాండ్ చేశారు. ఉండి పెద వంతెన సెంటర్లో గీతాంజలి మృతికి నిరసనగా మంగళవారం కొవ్వొత్తుల ర్యాలీ , మానవహారం నిర్వహించారు. గీతాంజలి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా గల్లవిల్లి ధనుంజయ, అచ్చారావు, ఇందుకు శ్రీహరి నారాయణరాజు, బాలాజీ మాట్లాడుతూ గీతాంజలి మృతి కారుకులైన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో ట్రోల్ చేసి ఆమె ఆత్మ అభిమానాన్ని దెబ్బతీశారని విమర్శించారు. మహిళల పట్ల టిడిపి జనసేన కార్యకర్తలు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవ చేశారు. గీతాంజలి సంఘటనను ప్రతి ఒక్కరు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## పసుపుమయం తో దద్దరిల్లిన అన్నపనేనివారిగూడెం....



లింగపాలెం ప్రభాతవార్త మార్చి 12....లింగపాలెం మండలం అన్నపనేవరిగుడెం గ్రామంలో పసుపు మయం అయిన వాతావరణం.ఉమ్మడి టిడిపి జనసేన అభ్యర్థి సొంగ రోషన్ కుమార్ కు ఘనస్వాగతం పలికిన నాయకులు కార్యకర్తలు మరియు వీర మహిళలు.గ్రామస్తులు రోషన్ కుమార్ కి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ సైకిల్ గుర్తుకే మన ఓటు వేయాలంటూ వారి అభిమానాన్ని ఏ రూపంలో చటుకునారో మనం చూడవచ్చు లింగపాలెం టిడిపి మండల అధ్యక్షులు గరిమెళ్ళ మొరంపూడి ప్రసాద్ కొత్తూరు నాగమణి చలపతిరావు టిడిపి నాయకులు ఓ బిళ్ళ నేని వెంకన్న బాబు నాయకులు కార్యకర్తలు అభిమానులు సంఖ్యలో పాల్గొన్నారు

## టిడిపి ఎమ్మెల్యే మంతెన రామరాజును గెలిపించండి

కాళ్ల మార్చి 12 (ప్రభాతవార్త): నియోజకవర్గంలో 1500 కిలోమీటర్లు ఎన్నికల ప్రచారం చేశానని మిగతా 300 కిలోమీటర్లు తమ కుటుంబ సభ్యులతో ప్రచారం చేస్తానని ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. మండలంలోని కలవపూడి ఆయన స్వగ్రామంలో మంతెన పెద్ద నరసింహరాజు నివాసం నుండి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనాసుర దుష్ట ప్రభుత్వాన్ని గద్దిదించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. ఇంటింటికి తిరిగి ఆయన ఓట్లను అభ్యర్థించారు. మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. జనసేన పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తిగ నాగరాజు మాట్లాడుతూ అధినాయకుడు పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు జనసేన పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థి మంతెన రామరాజుకు పూర్తి సహాయ సహకారం అందిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గేదెల జాన్, కాళ్ళ మండల పార్టీ అధ్యక్షులు గుండా బత్తుల వెంకట నాగేశ్వరరావు, జనసేన పార్టీ అధ్యక్షులు ఏరుబండి రామాంజనేయులు, మాజీ సర్పంచులు అడ్డాల



శివరామరాజు, మంతెన ఆంజనేయరాజు, గవర లక్ష్మి అనిల్, మంతెన కాశీ విశ్వనాథరాజు, మంతెన పెద నరసింహ రాజు, మంతెన చిన నరసింహారాజు, మంతెన పాండురంగరాజు, మంతెన వేణుగోపాల రాజు, మంతెన చిట్టిబాబు, మంతెన ప్రసాద్ రాజు మంతెన దుర్గా ప్రసాద్ రాజు, నల్లపరాజు నీలాద్రి రాజు, వేగేశ్న శ్రీనివాసరాజు, ముదుండి రాంబాబు, రామకృష్ణంరాజు, మంతెన వెంకట శివాజీ రాజు, శివాజీ రాజు,కాశీరాజు, టిడిపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## విద్యార్థుల్లో ఐయోడిన్ లోపం కనుగొనడానికి సర్వే

కాళ్ల మార్చి 12, (ప్రభాతవార్త) :విద్యార్థుల్లో అయోడిన్ లోపం కనుగొనడానికి జాతీయ అయోడిన్ డిజార్డర్ అండ్ డెఫిషియన్సీ సర్వే పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి గులాబ్ రాజ్ కుమార్ తెలిపారు. మండలంలోని కాళ్ళకూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ 6 నుంచి 12 సంవత్సరాల వయసు గల విద్యార్థులు 90 మంది విద్యార్థులకు 18 మంది విద్యార్థుల ఇండ్ల వద్ద నుండి ఉప్పు, విద్యార్థులు యూరిన్ శాంపిల్స్ సేకరించి రాష్ట్ర ప్రధాన కార్యాలయాన్ని పంపించడం జరుగుతుందన్నారు. అక్కడ నుంచి వచ్చిన నివేదిక ప్రకారం విద్యార్థుల్లో ఎంతమంది ఆయోడిన్ లాభంతో బాధపడుతున్నారు అనేది పరిశీలించి వారికి తగిన మందులు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిహెచ్వో విజయావతి, ఎం పి హెచ్ ఈ ఓ పాల్సన్, పిహెచ్ఎన్ చండీరాణి, హెచ్వి పరంజ్యోతి, ఏఎన్ఎం సుజాత, ఎమ్మెల్యే హెచ్ పి లు ధనశ్రీ, శిరీష, ఆశాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## అంజి జబాబు జనసేన లో చేరారు
### - భీమవరం నుంచి తరలి వెళ్లిన టీడీపీ, జనసైన్యం
### - భీమవరం అసెంబ్లీ బరిలో ఉమ్మడి అభ్యర్థి ఆయనే?

భీమవరం మార్చి 12 ప్రభాతవార్త : భీమవరం మాజీ ఎం ఎల్ ఏ పులపర్తి రామాంజనేయులు మంగళవారం పవన్కళ్యాణ్ సమక్షంలో జనసేనలోచేరారు. ఈ సందర్భంగా భీమవరం నుంచి టీడీపీ, జన సైనికులు పెద్దఎత్తున అమరావతికి తరలివెళ్లారు. టీడీపీ, జనసైనికులు వందలాదిమంది ఉత్సాహగా కారుల్లో, ఇతరవాహనాలలో బయలుదేరి వెళ్లారు. పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు )టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్ధిగా అసెంబ్లీ బరిలో ఉంటారనే ప్రచారం ఎక్కువగా ఉన్న తరుణంలో ఆయనచేరిక చర్చనీయంస మైంది. అంజిబాబు భీమవరం బరిలో బలమైన నేతఅని మూడు పార్టీలు



భావించడంతో, ఆయనే ఖచ్చితంగా వైసీపీ అభ్యర్ధి గ్రంధి శ్రీనివాస్ ను ఢీ కొంటారంటున్నారు.

## పేరుపాలెం బీచ్ రాష్ట్రంలో రెండో స్థానం పొందింది
### రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి



మొగల్తూరు మార్చ్ 12 ప్రభాతవార్త : తీరప్రాంత గ్రామాల్లో కోట్లాది రూపాయలతో నిర్మించిన, రహదారులను ఈ ప్రాంత ప్రజలకు అంకితం చేస్తున్నానని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు మంగళవారం మండలంలోని పాతపాడు, పేరుపాలెం,కెపిపాలెం గ్రామాల్లో పలు రహదారుల అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, పలు ప్రారంబోత్సవాలు నిర్వహించారు. పాతపాడు గ్రామంలో రూ 27.6 లక్షలతో చేపట్టిన మంచినీటి సరఫరా పనులకు, పేరుపాలెంలో రూ28,కోట్లుతో నిర్మిస్తున్న ముత్యాలపల్లిమోళ్ళపర్రు సీసీ రోడుకు, 'పేరుపాలెం బీచ్ లో రూ4.80లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం, అదే గ్రామంలో మెట్రేవు నుండి మోళ్ళపర్రు వరకు రూ 8,కోట్లతో నిర్మించే సీసీ రహదారి పనులకు శంకుస్థాపన చేశారు కెపిపాలెం సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిష్ ఆంధ్రా దుకాణాన్ని ఆయన ప్రారంబించారు

## క్విట్ ఇండియా స్థూపం వద్ద దండి సత్యాగ్రహ దినోత్సవ వేడుకలు

భీమవరం టౌన్ మార్చి 12 ప్రభాతవార్త : దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎన్నో ఉద్యమాలు జరిగాయని, దానికి ఆనాడు ఉద్యమాలకు యువత ముందు ఉండేవారని కేజీఆర్ఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే రాఘవ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో క్విట్ ఇండియా స్థూపం వద్ద దండి సత్యాగ్రహ దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా సర్వోదయ మండలి కార్యదర్శి ఇందుకూరి ప్రసాద్ రాజు, హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ రాష్ట్ర సభ్యులు కొక్కిరి చిట్టిబాబు, క్విట్ ఇండియా స్థూప కమిటీ సభ్యులు అరసవల్లి సుబ్రమణ్యం మాట్లాడుతూ ఆనాటి ఉద్యమాలు సాధించిన స్వాతంత్ర్యం యుగాంతం వరకు భారతీయుల దేశభక్తిని చాటి చెబుతున్నారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ గాంధీ 1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ తీరంలోని దండి వద్ద ఉప్పు తయారు



చేసారని, గాంధీజి తన 79 మంది సత్యాగ్రహ వాలంటీర్లతో సబర్మతి ఆశ్రమంలో ఈ యాత్రను ప్రారంభించారని, రోజురోజుకూ పెరిగే సత్యాగ్రహులతో యాత్ర సాగి 24 రోజుల తరువాత దండి వద్ద ముగిసిందన్నారు. అనంతరం క్విట్ ఇండియా స్థూపం వద్ద నుంచి కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వి రాధకృష్ణంరాజు విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిస్తాం- మాజీ జడ్పిటిసి బాసిన రాజబాబు

జీలుగుమిల్లి, మార్చి-12, ప్రభాతవార్త: తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి పొత్తు లో పోలవరం నియోజకవర్గంలో ఎవరికి సీటు ఇచ్చిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని మాజీ జడ్పిటిసి బాసిన రాజబాబు అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి శ్రేణులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్నది టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రానున్నదని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ రానున్న ఎన్నికలతో వైకాపా ప్రభుత్వం కనుమరుగు కానుందని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల్లో వైకాపాపై తీవ్ర వ్యతిరేకత ఉండని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గూడపాటి అరుణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ చిర్రి వెంకటేశ్వరరావు, వనమా వెంకటేశ్వరరావు గన్న మని సతీష్, కొర్లపాటి సునీల్, గూడపాటి పుల్లయ్య, తమ్మన సాంబ, తమ్మన నాగేశ్వరరావు, దొంగ మురళి వెలగల అజయ్, బుడిపుటీ చిరంజీవి, పద్దం వెంకటకృష్ణ, జి లక్ష్మీనారాయణ, బిక్కిన వెంకటేశ్వరరావు, జుజ్జవరపు నరసింహమూర్తి, పాలగాని రామకృష్ణ, ఉలవల రమణ, ఉండవల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.






# భారత్ జట్టు పాకిస్థాన్ వెళుతుందా?

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** ఇంటర్నేషన్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ జట్టు క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొనేందుకు పాకిస్థాన్ వెళుతుందా లేదా అనే విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ విషయంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) కొత్త ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ తొందరలో ఒక క్లారిటీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. వచ్చే వారం దుబాయ్‌లో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో 2025లో పాకిస్థాన్‌లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఆడుతుందా లేదా అనే విషయం గురించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెక్రటరీ జైషాను పీసీబీ చైర్మన్ అడగనున్నట్లు సమాచారం. ఐసీసీ షెడ్యూల్ ప్రకారం పాకిస్థాన్ వేదికగా 2025 ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉంది.

ఇప్పటికే దీనిపై ఐసీసీ స్పష్టతనిచ్చింది. పాకిసాథన్‌లోనే ఈ టోర్నీని నిర్వహిస్తామని తేల్చిచెప్పింది. అయితే బీసీసీఐ మాత్రం పాక్‌లో పర్యటించేది లేదని తెగేసి చెబుతోంది. ప్రధానంగా సరిహద్దు సమస్యలు ఒక కొలిక్కి వచ్చేంత వరకూ దాయాది పాకిస్థాన్‌కు వెళ్లేది లేదని ఖరాకండీగా చెప్తోంది. దీంతో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ప్రత్యమ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. టీమిండియా జట్టు లేకపోతే టోర్నీ కళ తప్పడమే కాకుండా, లాభాల్లో భారీగా గండి పడే అవకాశం ఉండటంతో ప్రత్యమ్నాయ ఏర్పాట్ల దిశగా దృష్టిసారించింది. 2023 ఆసియా కప్ టోర్నీ సమయంలోనూ భారత్, పాకిస్థాన్ దేశాల క్రికెట్ బోర్డుల మధ్య ఇదే గొడవ జరిగింది. పాక్ వేదికగా ఆసియా కప్ నిర్వహిస్తే భారత్ జట్టు పాల్గొనేది లేదని బీసీసీఐ తేల్చిచెప్పింది. దీంతో హైబ్రిడ్ మోడల్‌లో భారత్ మ్యాచ్‌లన్నీ శ్రీలకం వేదికగా జరిగాయి. అచ్చం 2025లో ఛాంపియన్స్ ట్రోఫీ కూడా అలాగే జరుగుతుందా అనేది ఉత్కంఠత కలిగిస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఆడబోయే మ్యాచ్‌లన్నీ దుబాయ్ వేదికగా జరుగుతాయని సమాచారం. మొత్తం టోర్నీని తరలించడం కంటే భారత్ మ్యాచ్‌లు మాత్రమే దుబాయ్‌లో నిర్వహిస్తే సరిపోతుందని పాకిస్థాన్ క్రికెట్ బోరుడన భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# మరో ఘనత సాధించిన భారత్ యువ ఓపెనర్ జైస్వాల్



**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** భారత యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ మరో ఘనత సాధించాడు. ఇంగ్లండ్ సిరీస్‌లో ఇరగదీసిన ఈ చిచ్చర పిడుగు ఫిబ్రవరి నెలకు గాను ప్లేయర్ ఆఫ్ ది మంత్ ఐసీసీ అవార్డును అందుకున్నాడు. మహిళల విభాగంలో ఆస్ట్రేలియా క్రికెటర్ అనాబెల్ నథర్‌లాండ్ విజేతగా నిలిచింది. దక్షిణాఫ్రికాతో జరిగిన ఏకైక టెస్టులో నథర్‌లాండ్ డబుల్ సెంచరీతో చెలరేగింది. దాంతో ఆమె యూఏఈ క్రికెటర్లను దాటేసి అవార్డును అందుకుంది. ఇక ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లో 22 ఏండ్ల యశస్వీ పరుగుల వరద పారించాడు. రెండు డబుల్ సెంచరీలతో ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ అయ్యాడు. ఓటింగ్‌లో కేన్ విలియమ్సన్, శ్రీలంక ఓపెనర్ పథుమ్ నిస్సంకలను వెనక్కి నెట్టి మరీ యశస్వీ విజేతగా అవతరించాడు. కాగా యశస్వీ ఈ మధ్యే టెస్టుల్లో 1,000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. తద్వారా చిన్న వయస్సులోనే ఈ మైలు రాయికి చేరిన రెండో భారత క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పాడు. ఈ చిచ్చర పిడుగు 16 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించగా, మాజీ ఆటగాడు వినోద్ కాంబ్లీ 14 ఇన్నింగ్స్‌ల్లో వెయ్యి రన్స్ కొట్టాడు. నయా వాల్‌గా పేరొందిన ఛతేశ్వర్ పూజారా 18 ఇన్నింగ్స్‌లో వెయ్యి పరుగులతో మూడో స్థానానికి పడిపోయాడు.

# ఐపిఎల్ నుండి సూర్య ఔట్

## రిషభ్ పంత్ రీ ఎంట్రీ

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ సీజన్ ప్రారంభం కాకుముందు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. మ్యాచ్‌లకు దూరంగా ఉన్న రిషభ్ పంత్ భారత జట్టులోకి రీ ఎంట్రీ ఇస్తుండగా, ఇదే సమయంలో టీ 20ల స్పెషలిస్ట్ సూర్యకుమార్ యాదవ్ వైదొలగుతున్నాడు. టీ 20 నెంబర్ వన్ బ్యాటర్, టీమిండియా సూపర్ స్టార్ సూర్యకుమార్‌యాదవ్ ప్రారంభ ఐపీఎలన మ్యాచ్‌లకు దూరం కానున్నారు. మొదటి రెండు మ్యాచ్‌కు ఈ టీ20 స్పెషలిస్ట్



అందుబాటులో ఉండడని తెలుస్తోంది. దీని ప్రకారం 24న గుజరాత్ టైటాన్స్‌తో తొలి మ్యాచ్, 27న సన్ రైజర్స్ హైదరాబాద్‌తో రెండో మ్యాచ్‌కు బెంచ్‌కు పరిమితం కాక తప్పదు. ఈ రెండు మ్యాచ్‌ల తర్వాత సూర్య అందుబాటులో ఉంటాడా అంటే అదీ చెప్పలేని పరిస్థితి. ఐపీఎల్ తర్వాత జూన్ 1 నుండి టీ 20 వరల్డ్ కప్ జరగనుంది. ఈ మెగా టోర్నీని దృష్టిలో పెట్టుకుని ఈ ముంబై బ్యాటర్‌కు రెస్ట్ ఇచ్చే అవకాశాలు లేకపోలేదని తెలుస్తోంది. అదే జరిగితే ముంబై ఇండియన్స్‌కు గట్టి ఎదురుదెబ్బ తగలడం ఖాయంగా కనిపిస్తోంది. చీలమండ గాయంతో ఇబ్బంది పడిన సూర్య 2024 జనవరిలో సర్జరీ చేయించుకున్నాడు. ప్రస్తుతం ఎన్‌సిఎలో పునరావాసం పొందుతున్నాడు. దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌లో భాగంగా చివరి మ్యాచ్ ఆడుతూ సూర్య గాయపడ్డాడు. ఈ క్రమంలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన టీ20 సరీస్‌కు దూరమయ్యాడు. మరోపక్క భారత స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ రీ ఎంట్రీ విషయంలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) కీలక నిర్ణయం తీసుకోవడంతో బరిలోకి దిగనున్నాడు. ఇప్పటి వరకూ అతని ఫిట్‌నెస్‌పై సందేహాలు వ్యక్తం చేస్తూ కాలయాపన చేస్తూ వచ్చిన బీసీసీఐ ఎట్టకేలకు రీ ఎంట్రీకి అవకాశం కల్పించింది. పంత్ ఫిట్‌నెస్ విషయమై నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సిఎ) వైద్య బృందం ఇచ్చిన నివేదికను పరిగణలోకి తీసుకుంది. ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్‌కు ఇచ్చిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌ను ఆధారంగా చేసుకుని ఇండియన్ ప్రీమియల్ లీగ్‌లో భారత్ జట్టులో స్థానం కల్పించింది. దీంతో పంత్ త్వరలోనే విశాఖపట్నంలో జరిగే ఢిల్లీ శిక్షణా శిబిరంలో టీమిండియా జట్టుతో కలువనున్నాడు.



# ఐపిఎల్ 2025కు మారనున్న జట్ల రూపురేఖలు

## 22 నుండి ఐపిఎల్ 2024 ప్రారంభం

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 సీజన్ 17 ప్రారంభానికి ముందు ఐపీఎల్ 2025కు సంబంధించి కీలక పరిమాణం చోటు చేసుకోబోతోంది. ఈ మ్యాచ్‌ల్లో అన్ని జట్ల రూపు రేఖలు మారనున్నాయి. ఐపీఎల్ 2025లో రిటైన్ చేసేది కేవలం నలుగురినే కావడం విశేషం. ఈ మేరకు దీనికి సంబంధించి ఇండియన్ ప్రీమియర్ లీగ్ అధ్యక్షుడు అరుణ్ ధుమాల్ ధృవీకరించారు. ఐపీఎల్ 2025 కోసం మెగా ప్లేయర్ వేలం ఉంటుందని స్పష్టం చేశారు. అయితే మెగా వేలానికి ముందు ఒక్కో ఫ్రాంచైజీకి ముగ్గురు లేదా నలుగురు ఆటగాళ్లు రిటైన్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అంటే మొత్తం 25 మంది ఆటగాళ్లలో 21 మందిని జట్టు నుండి తప్పించాల్సి ఉంటుంది. ఇక్కడ కూడా రిటైన్ చేసుకోవడానికి కొన్ని నియమాలు వర్తిస్తాయి. గతంలో ఉన్న ఐపీఎలన మెగా వేలం నిబంధనల ప్రకారం ఒక జట్టు నలుగురు ఆటగాళ్లను ఇక్కడ ఉంచుకోవాలంటే 42 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. ముగ్గురుని రిటైన్ చేసుకోవాలంటే 33 కోట్ల రూపాయలు ఖర్చు తప్పనిసరి అవుతుంది. కేవలం ఇద్దరు ప్లేయర్లఉ మాత్రమే రిటైన్ చేసుకుంటే 24 కోట్ల రూపాయలు వ్యయం చేయాలి. ?ఇలా ఒక్కో ఆటగాడిని రిటైన్ చేసుకుంటే 14 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే జాతీయ జట్టులో ఆడని ఆటగాడిని అట్టిపెట్టుకుంటే 4 కోట్ల రూపాయలు తప్పనిసరిగా ఇవ్వానే నిబంధన ఉంది. తదుపరి మెగా వేలానికి కూడా ఇదే నిబంధన వర్తించే అవకాశం ఉంది. ఇక్కడ నలుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకుంటే మొదటి ఆటగాడికి 16 కోట్ల రూపాయలు, రెండో ఆటగాడికి 12 కోట్ల రూపాయలు, 3వ ఆటగాడికి 8 కోట్ల రూపాయలు, నాల్గవ ఆటగాడికి 6 కోట్ల రూపాయలు లభిస్తాయి. దీని ప్రకారం మొత్తం 42 కోట్ల రూపాయలు అవుతుంది. అలాగే ముగ్గురు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే మొదటి ఆటగాడికి 15 కోట్ల రూపాయలు, రెండో ఆటగాడికి 11 కోట్ల రూపాయలు, మూడో ఆటగాడికి 7 కోట్ల రూపాయలు దక్కుతాయి. దీని ప్రకారం మొత్తం 33 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. అదే ఇద్దరు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకుంటే మొదటి ఆటగాడికి 14 కోట్ల రూపాయలు, రెండో ఆటగాడికి 10 కోట్ల రూపాయలు, చొప్పున మొత్తం 24 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అతేకాకుండా జాతీయ జట్టులో ఆడని ఒక్క ఆటగాడిని రిటైన్ చేసుకుంగే 4 కోట్ల రూపాయలు ఇస్తారు. అట్టిపెట్టుకున్న ఆటగాళ్లకు అందచేసిన మొత్తం వేలం నుండి తీసివేస్తుంటారు. అందువల్ల ఈ సారి ఐపీఎల్ ప్రదర్శనను బట్టి వచ్చే ఏడాది జట్టు నుండి ఎవరు ఎలిమినేట్ అవుతారనేది తేలిపోయే అవకాశం ఉంది.

**ఈ నెల 22 నుండి ఐపీఎల్ 2024**

కాగా ఈ నెల 22వ తేదీ నుండి ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్ ఆరంభం కానుండగా, తొలి పోరు చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ఆర్సీబీ, సీఎస్‌కే జట్ల మధ్య జరగనుంది. ఐపీఎల్ 2024 ఈ హై వోల్టేజ్ మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. తదుపరి ఢిల్లీ జట్టు ఈ నెల 23న పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. తదుపరి 28న రాజస్థాన్ రాయల్స్‌తోను, 31న చెన్నై సూపర్ కింగ్స్‌తోను, ఏప్రిల్ 3న కోల్‌కతా నైట్ రైడర్స్‌తోను, 7వ తేదీన ముంబై ఇండియన్స్‌తోను మ్యాచ్‌లు జరగనున్నాయి. ఢిల్లీ జట్టు ఈ నెల 23న పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. తదుపరి 28న రాజస్థాన్ రాయల్స్‌తోను, 31న చెన్నై సూపర్ కింగ్స్‌తోను, ఏప్రిల్ 3న కోల్‌కతా నైట్ రైడర్స్‌తోను, 7వ తేదీన ముంబై ఇండియన్స్‌తోను మ్యాచ్‌లు జరగనున్నాయి.

# పేటీఎం బ్యాంకు సేవలకు కొన్ని రోజులే గడువు

**ముంబై, మార్చి 12:**పేటిఎంపేమెంట్స్ బ్యాంకుపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విధించిన ఆంక్షలు మార్చి 15 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో కొన్ని రకాల సేవలు నిలిచిపోనున్నాయి. ఈ గడువును పొడిగించే ఉద్దేశమేదీ లేదని ఇప్పటికే ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. ఒకవేళ మీరు ఇప్పటికే పేటిఎం పేమెంట్స్ బ్యాంకు సేవలను వినియోగిస్తుంటే, గడువు ముగియనున్న వేళ త్వరపడాల్సిందే. మార్చి 15 తర్వాత పేటిఎం పేమెంట్స్ బ్యాంకు ఖాతాలో గానీ, వాలెట్‌గానీ నగదును జమ/లోడ్ చేయలేరు. క్యాష్‌బ్యాక్‌లు, రిఫండ్లు కాకుండా ఇతరుల నుంచి నగదును కూడా అందుకోలేరు. ఒకవేళఎవరైనా శాలరీ కోసం పేటిఎం పేమెంట్స్ బ్యాంకు ఖాతా ఇచ్చి ఉంటే, మార్చి 15 తర్వాత జమ చేయడం వీలుపడదు. కాబట్టి గడువులోగా మీ యజమానికి కొత్త బ్యాంకు ఖాతా ఇవ్వడం మంచిది. ఎల్‌పిజి సబ్సిడీ లేదా ఇతర ప్రత్యక్ష నగదు బదిలీ పథకాలకు పేటిఎం పేమెంట్స్ ఖాతాను ఇచ్చి ఉంటే వెంటనే మార్చుకోండి మార్చి 15 తర్వాత రాయితీలు, నగదు బదిలీలుఅందుకోవడం వీలు పడదు. పేటిఎం పేమెంట్స్ బ్యాంకులో ఒకవేళ ఏదైనా నగదు ఉంటే మార్చి 15 తర్వాత కూడా విత్‌డ్రా లేదా ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు. డెబిట్ కార్డును కూడా వినియోగించుకోవచ్చు. రిఫండ్లు, క్యాష్‌బ్యాక్‌లు, పార్ట్‌నర్ బ్యాంకుల నుంచి స్వేప్-ఇన్ సేవలు, వడ్డీ మొత్తాలు మార్చి 15 తర్వాత కూడా అనుమతిస్తారు. మీ పేటిఎం పేమెంట్స్ బ్యాంకు ఖాతా ఆటో డెబిట్‌కు లింక్ అయి ఉంటే అందులో ఉన్న బ్యాలెన్స్ పూర్తయ్యే వరకు వినియోగించుకోవచ్చు. మార్చి 15 తర్వాత కొత్తగా డిపాజిట్లు మాత్రం అనుమతించరు. కాబట్టి ప్రత్యామ్నాయం చూసుకోవాల్సిందే. ఒటిటి సబ్‌స్క్రిప్షన్‌కూ ఇదే నియమం వర్తిస్తుంది.




బ్యాలెన్స్ ఉన్నంత వరకు మాత్రమే ఆటో డెబిట్‌కు అనుమతిస్తారు. మార్చి 15 తర్వాత కొత్తగా లోడ్ చేయడం కుదరదు కాబట్టి ఆటో డెబిట్‌లు నిలిచిపోయే ప్రమాదం ఉంది. పేటిఎం పేమెంట్స్ బ్యాంకు వాలెట్‌లో ఒకవేళ నగదు ఉంటే దాన్ని వినియోగించుకోవచ్చు. కావాలనుకుంటే విత్‌డ్రా లేదా వేరే బ్యాంకు అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు. పేటిఎం పేమెంట్స్ బ్యాంకు జారీచేసిన ఫాస్టాగ్‌లను కూడా బ్యాలెన్స్ ఉన్నంతవరకు వినియోగించుకోవచ్చు. ఆ తర్వాత ఫాస్టాగ్ చెల్లుబాటు కాదు. కాబట్టి కొత్త ఫాస్టాగ్ తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ ఫాస్టాగ్‌ను మూసివేయాలని భావిస్తే పేటిఎం పేమెంట్స్ బ్యాంకును అభ్యర్థించొచ్చు. రిఫండ్ కోరవచ్చు.

# ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు మరోసారి గడువు పెంపు

**న్యూఢిల్లీ, మార్చి 12:** ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు మార్చి 14తో ముగియనుండడంతో 'భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ' (ఉడాయ్) కీలక నిర్ణయం తీసుకుంది. ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు మరో మూడు నెలలు గడువు ఇస్తున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఉడాయ్ ఎక్స్‌లో పోస్ట్‌చేసింది. దీంతో జూన్ 14 వరకు ఉచితంగా ఆధార్‌లో మార్పులు చేసుకోవచ్చు. తొలుత 2023 మార్చి 15 వరకు ఉన్న గడువును డిసెంబరు 14 వరకు పొడిగించింది. తర్వాత 2024 మార్చి 14 వరకు అప్‌డేట్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. తాజాగా మరోసారి గడువు తేదీని పొడిగించింది. ఆధార్ అప్‌డేట్ కోసం ప్రజల నుంచి విశేష స్పందన వస్తుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉడాయ్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయిన వారు తమ డెమోగ్రఫిక్ వివరాలు అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ఉడాయ్ వెబ్‌సైట్‌లోకి లాగిన అయ్యి లేటెస్ట్ గుర్తింపు కార్డు, అడ్రస్ వివరాలను సబ్మిట్ చేయాలి. రేషన్ కార్డు, ఓటర్ ఐడి, కిసాన్ ఫోటో పాస్‌బుక్, పాస్‌పోర్ట్ వంటివి గుర్తింపు, చిరునామా రెండింటికీ ధ్రువీకరణ పత్రాలుగా వినియోగించుకోవచ్చు. టిసి, మార్క్ సీట్, పాన్/ఇ-ప్యాన్, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి గుర్తింపు ధ్రువీకరణ పత్రంగా ఉపయోగపడతాయని తెలిపింది. విద్యుత్,నీటి, గ్యాస్, టెలిఫోన్ బిల్లులను చిరునామా ధ్రువీకరణ పత్రంగా వినియోగించుకోవచ్చని ఉడాయ్ పేర్కొంది. ఉచిత సేవలు 'మై ఆధార్' పోర్టల్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపింది.




# బైజూస్ ఉద్యోగుల వర్క్‌ఫ్రమ్ హోం!

**న్యూఢిల్లీ, మార్చి 12:** ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ ఆర్థిక కష్టాలు మరింత తీవ్రమయ్యాయి. ఈ నెల ఉద్యోగుల వేతనాలు కూడా పూర్తిగా చెల్లించలేకపోయింది. అద్దె భారం భరించలేక తాజాగా దేశ వ్యాప్తంగా ఆఫీసులను కూడా ఖాళీ చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. దాదాపు 15వేల మంది ఉద్యోగులను పూర్తిగా ఇంటి నుంచి పనిచేయమని ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి బెంగళూరులోని ప్రధాన కార్యాలయం మాత్రమే పనిచేస్తోందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న కంపెనీ వర్గాలు వెల్లడించాయి. నిధుల కొరతతో సతమతమవుతున్న బైజూస్ గత కొన్నినెలలుగా అదే ఒప్పందాలను పునరుద్ధరించడం లేదని తెలుస్తోంది. క్రమంగా ఆఫీసులన్నింటినీ ఖాళీచేస్తూ వస్తోందని సమాచారం. ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఆరు నుంచి పదో తరగతి విద్యార్థుల కోసం కేటాయించిన ట్యూషన్ సెంటర్లు మాత్రం యథావిధిగా పనిచేస్తాయని వెల్లడించాయి. గత కొన్ని నెలలుగా బైజూస్ నిధుల కొరత ఎదుర్కొంటున్న విషయం విదితమే. దాదాపు 1.2 బిలియన్ డాలర్ల లోన్ విషయంలో రుణ దాతలతో న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటోంది. మరోవైపు కంపెనీ




ఆర్థిక పరిస్థితి రోజురోజుకీ దిగజారుతుండడంతో పలువురు ఇన్వెస్టర్లు తమ వాటాలను ఉపసంహరించుకుంటున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో కంపెనీ బోర్డు డైరెక్టర్లుగా సిఇఒ రవీంద్రన్, ఆయన కుటుంబ సభ్యులను తొలగించేందుకు గత నెల ఇజిఎంలో మెజార్టీ వాటాదార్లు ఓటేశారు. మరోవైపు రవీంద్రన్ దేశం విడిచి వెళ్లకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆంక్షలు విధించింది.

# టాప్‌గేర్‌లో ప్యాసింజర్ వాహనాల సేల్స్

**ముంబై, మార్చి 12:** స్పోర్ట్స్ యుటిలిటీ వాహనాలకు డిమాండ్ అధికంగా ఉండడం వల్ల ఫిబ్రవరి నెలలో దేశీయ ప్యాసింజర్ వాహన అమ్మకాలు సంవత్సరానికి 11 శాతం పెరిగాయని సియామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. గత యేడాది ఇదే నెలతో పోలిస్తే 3.7లక్షల యూనిట్ల అమ్మకాలు జరిగాయని ఇది 10.8శాతం వృద్ధి అని సియామ్ డైరెక్టర్ జనరల్ రాజేష్ మీనన్ అన్నారు. ఫిబ్రవరి నెలలో డీలర్లకు మొత్తం 3,70,786 యూనిట్ల ప్యాసింజర్ వాహనాలను అందించగా, గత యేడాది కాలంలో ఇది 3,34,790 యూనిట్లుగా ఉంది. ద్విచక్ర వాహనాల విషయానికి వస్తే గత నెలలో అమ్మకాలు 35శాతం పెరిగి 15,20,761 యూనిట్లకు చేరుకున్నాయి. ఇది గత యేడాది ఫిబ్రవరి నెలలో 11,29,661 యూనిట్లుగా నమోదైంది. మూడు చక్రాల వాహనాల పంపిణీ గత యేడాది ఫిబ్రవరిలో 50,382 యూనిట్లు కాగా, ఇప్పుడు అది 54,584 యూనిట్లకు పెరిగింది. పెరుగుతున్న ఆదాయ పరిస్థితులకు అనుగుణంగా వాహనాల అమ్మకాల్లో వృద్ధి కనిపిస్తుంది. 2023-24 మూడవ త్రైమాసికంలో దేశం మొత్తం బలమైన జిడిపి వృద్ధి ఆటో రంగానికి సహాయపడింది. ప్యాసింజన్ వాహనాలు, ద్విచక్ర వాహనాలు, మూడు చక్రాల వాహనాల అమ్మకాలు గత యేడాదితో పోలిస్తే ఫిబ్రవరి 2024లో వృద్ధిని నమోదు చేశాయి. అయితే ఇదే సమయంలో వాణిజ్య వాహనాల అమ్మకాలు స్వల్పంగా క్షీణించినట్లు సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ (సియామ్) అధ్యక్షుడు వినోద్ అగర్వాల్ తెలిపారు.

# వాణిజ్యం

# మిశ్రమంగా ముగిసిన స్టాక్ సూచీలు

## భారీగా నష్టపోయిన రియాల్టీ

**ముంబై, మార్చి 12:** బెంచ్‌మార్క్ స్టాక్ సూచీలు మిశ్రమంగా ముగిసాయి. మంగళవారం స్టాక్ ట్రేడింగ్‌లో ఎన్‌ఎస్ఇ నిఫ్టీ 3.095 పాయింట్లు ఎగువన ట్రేడింగ్ ముగిస్తే ఎస్‌అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 165.32 పాయింట్ల ఎగువన స్థిరపడింది. నిఫ్టీ 22,335.70 పాయింట్ల వద్ద ట్రేడింగ్ నిలిపివేస్తే సెన్సెక్స్ 73,667.96 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ముగిచింది. నిఫ్టీ 0.54శాతం పెరిగింది. ఇంట్రాడేలో గరిష్టంగా 22,452.55 పాయింట్లవద్దకు కూడా చేరింది. ఒకదశలో 0.68శాతంపెరిగి 74,004.16 పాయింట్లకుసైతం చేరుకుంది. ఎంపిక చేసిన రంగాల్లోనే స్టాక్ పెరగడం కనిపించింది. ఐటిరంగంలో ఎంపికచేసిన స్టాక్స్‌లో కొనుగోళ్లు ఇంట్రాడేలో కనిపించాయి. ఇంట్రాడేలో టెక్నికల్‌గా బౌన్స్‌బ్యాక్ అయిన నిఫ్టీ, సెన్సెక్స్‌లు ప్రతిఘటనను చవిచూసాయి. 22,450/74000 వద్ద కొంతమేర సవరణ జరిగింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లిమిటెడ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్ వంటివి నిఫ్టీ50 సూచీలో లాభాలు ఆర్జించాయి. ఐటిసి లిమిటెడ్, భారతీయ స్టేట్‌బ్యాంకు, ఎల్‌అండ్‌టి, యాక్సిస్‌బ్యాంకు, అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లు బెంచ్‌మార్క్ సూచీపై ఒత్తిడిని పెంచాయి. ఎన్ఎస్ఇలో 12 సెక్టార్లలో పదివరకూ క్షీణించాయి. నిఫ్టీ ఐటి సూచి మాత్రం పెరిగింది. రియాల్టీ రంగం భారీ నష్టాలను చవిచూసింది. ఇక బెంచ్‌మార్క్ బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచి 1.3శాతం, స్మాల్‌క్యాప్‌సూచి 2.11శాతం క్షీణించాయి. బిఎస్ఇలో 20 సెక్టార్లలో 19 సెక్టార్లుక్షీణించాయి. బిఎస్ఇ రియాల్టీ మూడు శాతం క్షీణించి అత్యధికంగా నష్టపోయిన రంగంగా నిలిచింది. బిఎస్ఇ టెక్ సూచి కొంతమేర లాభాల్లోనే ముగిసింది. మొత్తం 3220 స్టాక్స్ క్షీణించగా 675 కంపెనీల స్టాక్స్ కొంత లాభాల్లో నడిచాయి. 72 స్టాక్స్ మాత్రం యధాతథంగా స్థిరంగా కొనసాగాయి.




# పాపులర్ వెహికల్స్ ఐపిఒ షురూ..

**ముంబై, మార్చి 12:** కొచ్చి కేంద్రంగా పనిచేస్తున్న వాహన డీలర్ల సంస్థ పాపులర్ వెహికల్స్ అండ్ సర్వీసెస్ ఐపిఒ మంగళవారం ప్రారంభమైంది. ఈ నెల 14 వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. ధరల శ్రేణిని కంపెనీ రూ.280-295గా నిర్ణయించింది. గరిష్ఠ ధర వద్ద రూ.602 కోట్లు సమీకరించనుంది. ఇన్వెస్టర్లు కనీసం రూ.14,750తో 50 షేర్లను సబ్‌స్క్రైబ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పబ్లిక్ ఇష్యూ పాపులర్ వెహికల్స్ రూ.250 కోట్లు కొత్త షేర్ల జారీ ద్వారా మరో రూ.352 కోట్లు ఆఫర్ ఫర్ సేల్ కింద సమకూర్చుకోనుంది. కంపెనీ ఎండి నవీన్ ఫిలిప్ నేతృత్వంలోని ప్రమోటర్లు, కుత్తుకరణ్ ఫ్యామిలీ, బన్యన్ ట్రీ గ్రోత్ కేపిటల్ ఒఎఫ్ఎస్‌లో తమ వాటాల్లో కొంతభాగాన్ని విక్రయిస్తున్నారు. ఐపిఒలో అందుబాటులో ఉన్న షేర్లలో 35శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు, 15 శాతం సంస్థాగతేతరఇన్వెస్టర్లకు, అర్హతగల సంస్థాగత కొనుగోలుదారులకు 20శాతం కేటాయించింది. ఉద్యోగులకోసం 37,453షేర్లను రిజర్వ్ చేసింది. వారికి ప్రత్యేకంగా ఒక్కో షేరుపై రూ.28 రాయితీ ఇస్తోంది. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు పాపులర్ వెహికల్స్ వెల్లడించింది. ఈ కంపెనీని 1983లో స్థాపించారు. దేశవ్యాప్తంగా ఆటోమొబైల్ డీలర్‌షిప్‌లను నిర్వహిస్తోంది. వాహన సర్వీసులను అందిస్తోంది.విడిభాగాల విక్రయం,సెకండ్‌హ్యాండ్ వాహనాలఅమ్మకాలు, డ్రైవింగ్ స్కూళ్లు, థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్‌పాలసీల పంపిణీ వంటి వ్యాపారాలను కూడా నిర్వహిస్తోంది. 2023 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 40శాతం పెరిగి రూ.4,892 కోట్లుగా నమోదైంది. పన్నేతర లాభం 90 శాతం పుంజుకొని రూ.64 కోట్లకు చేరింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.